

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సంపుటి 11 | సంచిక 143
బుధవారం | 21 మార్చి 2018 | విజయవాడ
| పేజీలు 12+16+8 | వెల: రూ. 6.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత రుతువు, చైత్ర మాసం, శుక్ల పక్ష తిథి : చవితి మ.3.50, భరణి రా.7.33, శేష వర్జ్యం ఉ.7.07 పునవర్జ్యం లేదు
రాహుకాలం: మ.12.00 నుంచి 1.30 వరకు; దుర్ముహూర్తం: మ.11.36 నుంచి 12.24 వరకు, సూర్యోదయం : ఉ.6.23 గం; సూర్యాస్తమయం: సా. 6.23 గం.

ఐఎస్ఐఎస్ నరమేధం

ఇరాక్‌లో బంధీలుగా ఉన్న 39 మంది భారతీయుల హత్య



- ఉగ్రవాదులు హతమార్చారు
- రాజ్యసభలో ప్రకటించిన సుష్మా స్వరాజ్
- 2014లో కిడ్నాప్ కు గురైన భారతీయులు
- నాలుగేళ్ల కృషి విఫలమైంది
- కుళ్లిపోయిన స్థితిలో మృతదేహాలు
- 70 శాతం డీఎన్ఏ మ్యాచ్ అయింది
- అవశేషాలను తెప్పిస్తున్నామన్న సుష్మా స్వరాజ్
- కనీస మానవత్వమైనా లేదా?
- టీఆర్ఎస్, అన్నాడీఎంకే సభ్యులపై సుమిత్రా మహాజన్ మండిపాటు
- సుష్మా స్వరాజ్‌ను మాట్లాడనివ్వని టీఆర్ఎస్, అన్నాడీఎంకే
- మరణించిన వారికి గౌరవం ఇవ్వరా?
- స్పీకర్ సుమిత్రా మహాజన్ కీలక వ్యాఖ్య



న్యూఢిల్లీ: ఇరాక్‌లో కిడ్నాపైన 39 మంది భారతీయులూ ఇక లేరని, వారిని ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారని కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ రాజ్యసభలో ప్రకటించారు. మంగళవారం ఉదయం తాను ఓ ముఖ్యమైన ప్రకటన చేయాల్సి వుందని చెప్పిన ఆమె, రాజ్యసభలో మాట్లాడుతూ, 2014లో వీరి కిడ్నాప్ జరిగిందని, వారిని గుర్తించేందుకు తామెంతో కృషి చేసి, విఫలమయ్యామని తెలిపారు. మోసూల్ లో వీరిని పూడ్చి మిగతా 6లో



6లో

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతులమీదుగా పద్మ విభూషణ్ అందుకుంటున్న ఇళయరాజా, పద్మశ్రీ అందుకుంటున్న కిడాంబి శ్రీకాంత్

శశికళ భర్త నటరాజన్ కన్నుమూత

- జైలులో కన్నీటి పర్యంతమైన చిన్నమ్మ
- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నటరాజన్
- గతేడాది అక్టోబరులో కిడ్నీ మార్పిడి ఆపరేషన్
- శశికళకు అత్యవసర పెరోల్ మంజూరు
- పెరోల్ మంజూరు చేసిన న్యాయమూర్తి
- నేడు తంజావూరులో అంత్యక్రియలు



బీజేపీ మైడ్ గేమ్



- అవిశ్వాసానికి, స్పీకర్‌కూ మధ్య అడ్డుగా టీఆర్ఎస్, అన్నాడీఎంకే
- ఎంపీల నిరసనల వెనుక బీజేపీ వ్యూహముందంటున్న విపక్షాలు
- ఆర్థిక బిల్లుకు మాత్రం నిరసనలు అడ్డుకాలేదా?
- నేడు కూడా రభస జరిగే అవకాశం
- రిజర్వేషన్లపై టీఆర్ఎస్ ఆందోళన
- కావేరీ బోర్డు కోసం అన్నాడీఎంకే
- సభను వాయిదా వేస్తున్న స్పీకర్
- మారని కేంద్రం వైఖరి
- ప్రారంభమైన నిమిషానికే లోక్ సభ వాయిదా
- ఆపై నేటికి వాయిదా

11లో



యుద్ధానికి సన్నద్ధం



11లో

- మా భూభాగంలో ఒక్క అంగుళాన్ని కూడా వదులుకునేది లేదు
- సార్వభౌమత్వానికి విఘాతం కలిగితే కఠిన చర్యలకు వెనుకాడబోము
- నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ వార్షిక సమావేశాల్లో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్

భయపడుతున్న బీజేపీ



2లో

- అవిశ్వాసంపై చర్చించేందుకు వెనుకంజ
- చర్చకు వస్తే బండారం బట్టబయలు అవుతుందనే భయం
- మోడీ ఒంటెద్దు పోకడలతో సొంత ఎంపీలకే విసుగు
- పార్లమెంట్ ఎదుట టీడీపీ ఎంపీల ధర్నా

ప్రత్యేక హోదా మా హక్కు

- హామీ ఇచ్చి, ఇప్పుడు హోదా ఎందుకివ్వరు
- పోలవరంపై ఇష్టానుసారం మాట్లాడడం తగదు
- మిత్రపక్షం అన్యాయం చేయడం బాధాకరం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- నేడు దేవాన్ష్ పుట్టినరోజు
- తిరుమలలో చంద్రబాబు

విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఇంకా కష్టాల్లోకి నెట్టవద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని అభ్యర్థించారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే కుదుటపడే సమయంలో సహకరిస్తారనుకుంటే నిరాదరణకు గురిచేశారని ఆరోపించారు. రాష్ట్రానికి సహకరిస్తుందనుకున్న మిత్రపక్షం అన్యాయం చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. విభజన సరిగ్గా జరిగి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేదని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే విభజన చట్టం హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహార శైలిపై ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పింది బీజేపీయే కదా, మరి ఇప్పుడెందుకు ఇవ్వరని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. విశాఖలో మూడేళ్లుగా భాగస్వామ్య సదస్సులు నిర్వహించామని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. టెక్స్‌టైల్ పాలసీలో సవరణలు తీసుకొస్తామన్నారు. ప్రత్యేక హోదా పదేళ్లపాటు అడిగింది బీజేపీయే కదా, మరి ఇప్పుడెందుకు వెనుకంజ వేస్తున్నారని చంద్రబాబు ప్రశ్నించారు.



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని పార్లమెంట్‌లో అన్ని పార్టీలు అడుగుతుంటే విభజన హామీల అమలు అంశం చర్చకు రాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. హోదా ఇస్తామని ఎన్నికల్లో మీరూ మేమూ చెప్పాం కదా మరెందుకు వెనక్కి వెళ్తున్నారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు తాను తీసుకోలేదని, తాను అధికారంలోకి రాకముందే పోలవరం కాంట్రాక్టులు ఇచ్చారని చంద్రబాబు గుర్తుచేశారు. ఇప్పుడు పోలవరం విషయంలో కొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఏడు మండలాలు ఇవ్వకపోతే సీఎంగా తాను ప్రమాణస్వీకారం చేయనని పట్టుబడితే తొలి కేబినెట్‌లో దానిపై ఆర్డినెన్స్ చేసిన సంగతిని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తుచేశారు. పోలవరం 5 కోట్లమంది ప్రజల ఆకాంక్ష అన్నారు. పోలవరం విషయంలో చేతులు పెట్టినవారి చేతులే కాలుతాయని హెచ్చరించారు. సున్నితమైన విషయాలపై ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందన్నారు. కలలు కనండి కానీ చెడు కలలు కనొద్దని సూచించారు. ఏ విధంగా ఇక్కడి కొంతమంది కేంద్రానికి మద్దతిస్తారని, రాష్ట్రమంటే మీకు పడదా ? అని ప్రశ్నించారు. రాష్ట్ర హక్కుల కోసం అడిగితే తనపై ఒక్కొక్కరిని ఎగదోసి దాడికి పంపిస్తారా ? అని నిలదీశారు.

ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం...

అనంతపురం జిల్లాను పారిశ్రామిక, ఆటోమొబైల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేయాలనేది తమ ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. ఓర్వకల్లు వద్ద మెగా ఇండస్ట్రీస్ హబ్ ఏర్పాటవుతోందని తెలిపారు. మొదటిప్రాధాన్యం వ్యవసాయానికి ఇచ్చామని, 2014–15లో వ్యవసాయ రంగంలో 3.5శాతం వృద్ధిరేటు ఉందని, దేశంలో వ్యవసాయ మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

డ్రైవర్‌లెస్ కారు తొలి యాక్సిడెంట్

- అమెరికాలో ఘటన
- మహిళ మృతి
- సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను సస్పెండ్ చేసిన ఉబెర్
- పరీక్షల తరువాతే తిరిగి అనుమతి



11లో

బలహీనపడ్డ బీజేపీ



2లో

- ఏపీలో ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి
- ప్రజల అభిప్రాయం మరో రకంగా ఉంది
- బీజేపీని నమ్మే పరిస్థితి ఏ మాత్రమూ లేదు
- జనసేన అధినేత పవన్ కల్యాణ్

అంతా ఇంతే!



ఆయన వెనుక దేవుడుంటే మన వెనుక రాముడున్నాడు సారు!

అవిశ్వాసానికి సహకరించండి



- అన్ని పార్టీలకు వై.ఎస్.జగన్ విజ్ఞప్తి
- తీర్మానంపై చర్చకు వస్తే ఒత్తిడిలోకి బీజేపీ
- మీ సమస్యల పరిష్కారానికి సహకరిస్తాం
- ఎంపీలను ఉద్దేశించి జగన్ ట్వీట్

గుంటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన పోరాటంలో భాగంగా కేంద్ర సర్కారుపై వైసీపీ ఇచ్చిన అవిశ్వాసతీర్మానం చర్చకు వచ్చేలా అన్ని రాజకీయ పక్షాలూ సహకరించాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో ఆయా పార్టీలు చేస్తోన్న ఆందోళలను గౌరవిస్తూనే, వారి సమస్యలను అర్థం చేసుకుంటూనే ఏపీ ప్రజల ఆకాంక్షకు గుర్తించాలని కోరారు. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో ప్రజాసంకల్పయాత్ర చేస్తోన్న ఆయన మంగళవారం ఉదయం ఈ మేరకు వరుస ట్వీట్లు చేశారు. "ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా జీవన్మరణ సమస్య. హోదా ఇవ్వని కారణంగా కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చాం. సభలో ఎలాంటి అవాంతరాలు మిగతా 6లో

అసత్యాఆరోపణలు చేసిన పవన్‌పై


పరువు నష్టం దావా



- అది పార్టీ నిర్ణయిస్తుంది
- ఒక్కరోజులోనే పవన్ మాట ఎందుకు మార్చారు
- చంద్రబాబు పాలనకు మార్కులు వేయడానికి ఆయనెవరు
- పోలవరం టెండర్లలో అవినీతిని నిరూపించాలి
- హైదరాబాద్‌లో ఉండేవారికి కష్టం ఏం తెలుస్తుంది
- ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : నాలుగేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి హైదరాబాద్‌లో కూర్చున్న వారికి ఏం తెలుస్తుందని ఆంధ్రప్రదేశ్ ఐటి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై సీబీఐ విచారణ జరగ నుందని ఎవరో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను తాత ఎన్టీ ఆర్, నాన్న చంద్రబాబుకు చెడ్డపేరు తీసుకురానని స్పష్టం చేశారు. శేఖర్‌రెడ్డికి తనకు సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు చేసిన పవన్ ఒక్కరోజులోనే ఎందుకు మాట మార్చారని ప్రశ్నించారు. ఎనిమిది ఏళ్లుగా తన ఆస్తులు బహిరంగంగా ప్రకటిస్తున్నానని, అంతకు మించి ఎక్కువ ఆస్తులుంటే వారే తీసుకోవచ్చని లోకేశ్ సవాల్ చేశారు. ముఖ్యమంత్రి మిగతా 6లో

ప్రత్యేక హోదా కోసం పోస్టుకార్డు ఉద్యమం



తిరుపతి,సూర్యప్రతినిధి: రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థినులు వినూత్న రీతి లో నిరసన తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఆవశ్యకతను వందలాది పోస్ట్ కార్డులపై రాసి ప్రధాని నరేంద్రమోదీ చిరునామాకు పోస్ట్ చేశారు. చదువు పూర్తయిన తమ భవిష్యత్ అంధకారంగా మిగిలి పోతుందని , రాష్ట్రానికి తక్షణమే హోదా ప్రకటించి తమను ఆదు కోవాలని ఉత్తరాల్లో విద్యార్థినులు ప్రధానిని కోరారు. విద్యార్థులు చేప ట్టిన ఈ ఉద్యమానికి తిరుపతి శాసనసభ్యురాలు సుగుణమ్మ మద్దతు పలి కారు. రాష్ట్రానికి విభ జన హామీలను నెరవేర్చకుండా కేంద్రం మోసం చేసిందని విమర్శించారు. యువతలో కేంద్ర ప్రభుత్వం తీరు పట్ల పెరు గుతున్న అసహనం, వారి భవిష్యత్ పట్ల ఆందోళనే ఇలాంటి ఆలోచ నలకు దారి తీస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రత్యేక హోదా కోరుతూ తెదేపా బైక్ ర్యాలీ

రాష్ట్రానికి ప్రత్యేకహోదా ప్రకటించాలని తిరుపతిలో తెలుగుదేశం బైక్ ర్యాలీ నిర్వహించింది. ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా ఛైర్మన్ నర్సింహ యాదవ్ భారీ సంఖ్యలో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్.టి.ఆర్ కూడలి నుంచి లీలామహల్ కూడలి వరకూ ర్యాలీ సాగింది. ప్రత్యేక హోదా, విభజన హామీల పట్ల కార్యకర్తలకు అవగాహన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

కిషన్‌రెడ్డి X కేటీఆర్
పాతబస్తీ మెట్రోరైలుపై వాడివేడి చర్చ

- మెట్రోపనుల్లో నిర్లక్ష్యం: కిషన్‌రెడ్డి
- రాజకీయలబ్ధికోసమే మాట్లాడుతున్నారు: మంత్రి కేటీఆర్
- మంత్రి సమాధానంతో తృప్తిచెందక బీజేపీ వాకౌట్





హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : పాత బస్తీలో మెట్రో రైల్ పనులపై మంగళవారంనాడు తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. మంత్రి కేటీఆర్, బీజేపీ పక్షనేత కిషన్‌రెడ్డి ఒకరిపై ఒకరు ఎదురుదాడి చేసుకున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో మెట్రో పనుల నిర్లక్ష్యంపై బీజేపీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మెట్రో పనులపై గతంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని, తెలంగాణ వచ్చిన తర్వాత నాలుగేళ్లు అయినా పనులు జరగకుండా ఇప్పుడు నిర్మాణం చేపడుతోందని మంత్రి చెప్పడాన్ని కిషన్ రెడ్డి తప్పు పట్టారు. నాలుగేళ్లుగా ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆయన ప్రశ్నించారు.

మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రాజకీయ లబ్దికోసమే కిషన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను పాత బస్తీ ప్రజలు హర్షించరని అన్నారు. అక్కడ మతపరమైన ప్రార్థన మందిరాలు ఉన్నాయని, వాటికి సంబంధించి కొంత సెన్సిటీవ్‌గా ముందుకు వెళ్లాలని ఆలోచన చేసినట్లు చెప్పారు. నగరంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు లేవని, ఇదే పద్ధతిలో ముందుకు పోవాలనే ఉద్దేశంతో కొంత సమయం తీసుకుని ముందుకు వెళ్లాలని చూస్తున్నామని కేటీఆర్ వివరించారు. కిషన్ రెడ్డి రాజకీయంగా లబ్ది పొందే నిరసన కార్యక్రమం తప్ప మరోకటి కాదని ఆయన అన్నారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని బీజేపీ సభ నుంచి వాకౌట్ చేసింది.

మెట్రోను ఎయిర్‌పోర్టు వరకు విస్తరిస్తాం..

నాగోల్, హైటెక్‌సిటీ, ఫలక్‌నుమా నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రోను విస్తరిస్తామని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా మెట్రో పనులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. జేబీఎస్, ఎంజీబీఎస్ వద్ద మెట్రో పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. మెట్రో మార్గాల్లో రహదారుల విస్తరణ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కొన్ని చోట్ల రోడ్ల వెడల్పు 200 అడుగుల మేర విస్తరిస్తున్నామని తెలిపారు. సుల్తాన్ బజార్ ఏరియాలో 66 అగుడుల వరకు విస్తరిస్తున్నామని స్పష్టం చేశారు. పాత బస్తీలో ప్రాజెక్టు పనులను వందకు వంద శాతం పూర్తి చేస్తామన్నారు. జేబీఎస్ నుంచి ఫలక్‌నూమా వరకు మెట్రో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మెట్రో ప్రాజెక్టు మొత్తం కాస్ట్ రూ.14 వేల 133 కోట్లు, కాగా ఇప్పటి వరకు రూ. 2,296 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు.

పార్కింగ్ స్థలాల గుర్తింపునకు స్మార్ట్ యాప్...

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహనగరంలో పార్కింగ్ స్థలాల గుర్తింపునకు స్మార్ట్ యాప్‌ను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పార్కింగ్ సమస్యపై సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీలో పార్కింగ్ ప్రాంతాలను పెంచడానికి ప్రతిపాదనలు పెట్టామని చెప్పారు. పార్కింగ్ విధానం రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ఉందన్నారు. రాష్ట్రంలో 54 పార్కింగ్ స్థలాల ద్వారా రూ. 96 లక్షల ఆదాయం వస్తుందన్నారు. అయితే ఈ పార్కింగ్ స్థలాలను కూడా ఫ్రీ పార్కింగ్‌గా మార్చేశామని మంత్రి వెల్లడించారు. పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటుకు 22 సైట్లను కేటాయిస్తున్నామని చెప్పారు. సాయంత్రం వేళల్లో ప్రభుత్వ స్థలాలను పార్కింగ్ కోసం వినియోగించుకోవాలనే సూచనను అమలు చేస్తామన్నారు. ట్రక్ పార్కింగ్ అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సులో అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ముగ్గురు ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి అసెంబ్లీకి వచ్చారు. శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, కేపీ వివేకానంద్, మాధవరం క్రిష్ణారావులు బుధవారం ఉదయం బాచుపల్లిలో వివేకానంద్, వివేకానందనగర్‌లో అరికెపూడి గాంధీ, కూకట్‌పల్లి బస్టాప్‌లో మాధవరం క్రిష్టారావులు ఆర్టీసీ బస్సు ఎక్కి అసెంబ్లీకి వచ్చారు. కాగా... బస్సుల్లో ప్రయాణించే వారి ఇబ్బందులు, ట్రాఫిక్ కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకే తాము సాధారణ ప్రయాణికుల మాదిరిగా బస్సుల్లో ప్రయాణిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు తెలిపారు.

రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పోరాటం

మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం,సూర్యబ్యూరో: రాష్ట్రాభివృద్ధికి వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధనలో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వంపై వైసీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం చర్చకు రానునండటంతో ఆ పార్టీ నాయకులు గడియారం కూడలిలో మానవహారం నిర్వహించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నాడు అధికార కాంగ్రెస్‌ను నేడు ప్రత్యేక హోదా కోసం బీజేపీను ఎదురించిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు కూడా జగన్ బాటలో నడవాల్సి వచ్చిందన్నారు. ప్రత్యేక హోదా ఇచ్చే దాకా పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తుందన్నారు.

తుని-కోటనందూరు రోడ్డు విస్తరణకు రూ.17.85 కోట్లు

మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



తుని ,మేజర్‌న్యూస్: తుని-కోటనందూరు రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయడానికి రూ.17.85 కోట్లతో ఏప్రిల్ 2 నుంచి పనులు ప్రారంభించనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు అభివృద్ధికి టెండర్లు ప్రక్రియ పూర్తికాగా, అన్ని అనుమతులు రావడంతో పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం 5.50 మీటర్ల వెడల్పులో రోడ్డు ఉండగా దీన్ని 7 మీటర్లకు విస్తరిస్తామన్నారు. కోటనందూరు గ్రామ పరిధిలోని ఈ రోడ్డును మాత్రం సీసీ రోడ్డుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేయడానికి చర్యలు చేపట్టాలని ఎస్ఈను ఆదేశించారు. పంచధార ధర తక్కువగా ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని చెరకు రైతులకు బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం తరపున సహకరించాలని తాండవ చక్కెర కర్మాగారం ఛైర్మన్ సుర్ల లోవరాజు, ఎండీ సన్యాసినాయుడు మంత్రిని కోరుతూ వినతిపత్రం అందించారు.


పవన్‌కు అసలు విషయం తెలుసా?

- ఎన్ని నిధులు వస్తాయో ఆయనకేం తెలుసు?
- లాలూచీ రాజకీయాలు చేస్తున్న వైసీపీ
- అన్యాయం చేసిందెవరో చిన్నాపిల్లాడు కూడా చెబుతాడు
- సమన్వయ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీని దెబ్బతీసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లాలూచీ రాజకీయాలు చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. సీఎం ఆధ్వర్యంలో జరిగిన టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీని నమ్మలేక మనం అవిశ్వాసం పెట్టి ఎన్డీఏ నుంచి బయటికొచ్చామని, దీంతో వాళ్లకు ఏం చేయాలో పాలుపోవడంలేదని చంద్రబాబు అన్నారు. సభ సజావుగా లేదని అవిశ్వాసంపై చర్చ కుదరదని సాకులు చెబుతున్నారని బాబు పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిన్న ప్రత్యేక హోదా రాకపోయినా నిధులిస్తే చాలన్నారని, అసలు నిధులు ఎన్ని వస్తాయో కూడా పవన్‌కు తెలియదని చంద్రబాబు ఎద్దేవా చేశారు. పవన్, వైసీపీకి టీడీపీ తప్ప మోడీ కనిపించడం లేదన్నారు. రాష్ట్రానికి ఎవరు అన్యాయం చేశారో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతాడని, పవన్ రోజుకో మాట మాట్లాడుతున్నారని చంద్రబాబు విమర్శించారు. మనం అవిశ్వాసం పెట్టగానే అన్ని పార్టీలు అప్రమత్తమయ్యాయని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా హోదాపై పట్టుబడుతోందని చంద్రబాబు అన్నారు. హోదాపై కనీసం కేంద్రం పిలిచి మాట్లాడడం లేదని, వాళ్లు సాయం చేయకపోగా తిరిగి ఎదురు దాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. ఇక బీజేపీతో ఉంటే మనం కూడా పూర్తిగా మునుగుతామని, మంత్రులతో రాజీనామా చేయించి ఎన్డీఏ నుంచి బయటకి వచ్చామని చంద్రబాబు అన్నారు. ఎక్కడా తొందరపడలేదని, ప్రజల్లో స్పందన బాగుందని, కేంద్రం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమన్వయ కమిటీలో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. బీజేపీ మనపై పెట్టే దృష్టి రాష్ట్రంపై పెడితే బాగుండేదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు.

జగన్, పవన్, బీజేపీకి చంద్రబాబు హెచ్చరిక...

జగన్, పవన్, బీజేపీ నేతలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫైర్ అయ్యారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, మనోభావాలు దెబ్బతీస్తే మీరే ఇబ్బంది పడతారని జగన్, పవన్, బీజేపీని బాబు హెచ్చరించారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు 5 కోట్ల ప్రజల ఆకాంక్ష అని చెప్పారు. పోలవరంలో చేతులు పెడితే కాలిపోతాయని హెచ్చరించారు. 2019కి ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. రూ.33 వేల కోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి డబ్బులు రాష్ట్రం భరిస్తుందని కొందరు అంటున్నారని, తాను అలా ఎప్పుడూ చెప్పలేదని సీఎం స్పష్టం చేశారు. కొంతమందికి కలలు వస్తున్నాయని, ఆ కలలు చెడు కలలు కాకూడదని ఆకాంక్షించారు. ఏపీ ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిందని, సహకరిస్తారనుకున్న మిత్రపక్షం కూడా మోసం చేసిందన్నారు. హక్కుల కోసం పోరాడుతుంటే తమపై యుద్ధం చేస్తున్నామంటారా అని విపక్ష నేతలపై సీఎం ఫైర్ అయ్యారు. విభజన చట్టంలో హామీలు అమలు చేయాల్సిందేనని చంద్రబాబు తెగేసి చెప్పారు.



అవినీతికి కేరాఫ్ చంద్రబాబు ప్రభుత్వం

వైసీపీ నేత భూమన



విశాఖపట్నం, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. చోడవరం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో వైసీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో జరుగుతున్న నవరత్నాలు కమిటీ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ విశ్వసనీయతకు, రాజకీయ నిబద్దతకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ప్రత్యేక హోదా కోసం నిజాయితీగా పోరాడుతున్న ఏకైక నాయకుడు జగన్ మాత్రమే అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు, పార్టీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి సత్యారావు, అనకాపల్లి పార్లమెంటరీ సమన్వయకర్త వరదు కల్యాణితో పాటు ఇతర నాయకులు హాజరయ్యారు.

అవిశ్వాసానికి కేంద్రం భయపడుతోంది



- మోడీ ఒంటెత్తు పోకడలతో సొంత ఎంపీలే విసిగిపోయారు
- గాంధీ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఎంపీల ధర్నా


న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిపేందుకు కేంద్రం భయపడుతోందని తెలుగుదేశం పార్టీ ఆరోపించింది. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం తెలుగుదేశం పార్టీ ఎంపీలు మీడియాతో మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం పెడితే ప్రభుత్వం పడిపోతుందన్న భయంతోనే బీజేపీ అడ్డుకుంటోందని ఆరోపించారు. పార్లమెంటు చరిత్రలోనే దీన్ని చీకటి కోణంగా పేర్కొనవచ్చని, అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొనే ధైర్యం బీజేపీకి లేదన్నారు. ఈ అంశంపై రాష్ట్రపతి కలుగజేసుకుని పార్లమెంటు ఉభయసభలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళవారం అవిశ్వాసం జరగనందున బుధవారం కోసం అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు. అవిశ్వాస తీర్మానంలో భాగంగా రహస్య ఓటింగ్ పెడితే సొంత పార్టీలోనే చాలామంది వ్యతిరేకంగా ఓటేస్తామరేమోనన్న భయం బీజేపీలో నెలకొని ఉందని తెలుగుదేశం పార్టీ ఎంపీలు పేర్కొన్నారు. మోడీ ఒంటెద్దు పోకడలకు సొంత పార్టీ ఎంపీలే విసిగిపోయి ఉన్నారన్నారు. ఇరాక్‌లో భారతీయుల హత్యకు సంబంధించి సుష్మాస్వరాజ్ ప్రకటన చేసే సమయంలో ఆందోళన చేయొద్దని బీజేపీ విప్ పలు పార్టీల సభ్యుల వద్దకు వెళ్లి కోరారని, అదే తరహాలో అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీ తోట నరసింహం ప్రశ్నించారు. పార్లమెంట్‌లో జరుగుతున్న అప్రజాస్వామిక విధానాలను రాష్ట్రపతికి నివేదిస్తామని తెలిపారు.

పార్లమెంటు ఆవరణలో టీడీపీ ఎంపీల ధర్నా...

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందంటూ తెలుగుదేశం ఎంపీలు పార్లమెంటు ఆవరణలో ఆందోళన చేపట్టారు. గాంధీ విగ్రహం వద్ద ఎంపీ లందరూ ప్లకార్డులు పట్టుకుని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏపీ సమస్యల పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఆందోళనల మధ్యే బడ్జెట్‌ను ఆమోదింపచేసుకున్న కేంద్రం అవిశ్వాస తీర్మానానికి మాత్రం అడ్డంకులు సృష్టిస్తోందని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అంత చేశాం. ఇంత చేశామని చెబుతున్న కేంద్రం పార్లమెంటులో మాత్రం లెక్కలు చెప్పడంతో తడబడుతోందని మురళీమోహన్ అన్నారు.

చర్చ జరిగే వరకూ నోటీసులు ఇస్తాం

వైసీపీ ఎంపీ వై వీ సుబ్బారెడ్డి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగకుండానే మంగళవారం కూడా లోక్‌సభ వాయిదా పడింది. విపక్ష ఎంపీల నిరసనల మధ్య సభ బుధవారానికి వాయిదా పడింది. వాయిదా అనంతరం బయటికొచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ జనరల్ సెక్రటరీకి నాలుగో సారి నోటీసులు ఇచ్చారు. అనంతరం వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ హోదాపై చర్చ జరిగే వరకు వదిలిపెట్టమని స్పష్టం చేశారు. సభలో చర్చ జరిగి, రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు నోటీసులు ఇస్తూనే ఉంటామని తెలిపారు. ఎంపీ మేకపాటి మాట్లాడుతూ ప్రత్యేక హోదాతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని, ప్రత్యేక హోదా సంజీవిని కాదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్యాకేజీ కావాలన్నారు. ఇప్పుడు మళ్లీ యూటర్న్ తీసుకున్నారు. ఇదంతా వైఎస్ జగన్ పోరాటానికి వస్తున్న ప్రజాదరణను చూసే బాబు యూటర్న్ తీసుకున్నారని తెలిపారు. ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కు, అది సాధించేంత వరకూ పోరాటం చేస్తునే ఉంటాం అని అన్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం చర్చకు రాకపోవాడానికి చంద్రబాబే ప్రధాన కారణం అని, ఆయన అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదని, రెండు, మూడేళ్ల కొకసారి ఆయన భాగస్వామిని మారుస్తారని విమర్శించారు. అధికారం కోసం చంద్రబాబు ఎన్ని అడ్డదారులైన తొక్కుతారని, ఇలాంటి వ్యక్తికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు.

ఏపీలో బీజేపీ బాగా బలహీనపడింది

- ఏపీలో ప్రస్తుత పరిస్థితులు మారిపోయాయి
- ప్రజల అభిప్రాయం మరో రకంగా ఉంది
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



హైదరాబాద్,సూర్యబ్యూరో: ఏపీలో ప్రస్తుత పరిస్థితులు మారిపోవడంతో, ప్రజల అభిప్రాయం మరో రకంగా ఉందని, అందుకే, ఇక్కడ బీజేపీ బలహీనపడిందని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పవన్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అంటే వ్యక్తిగతంగా తనకు ఇష్టమని తన మనసులో మాట బయటపెట్టారు. ప్రజల కోసం, ప్రజా సమస్యలపై తాను పోరాడతానని అన్నారు. మరోపక్క, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై, మంత్రి లోకేశ్ పై పవన్ ఆరోపణల నేపథ్యంలో ఆయనపై టీడీపీ నేతలు మండిపడుతున్న విషయం తెలిసిందే. ఇన్నాళ్లూ నోరుమెదపని పవన్ కల్యాణ్, ఉన్నపళంగా ఆరోపణలు చేయడానికి కారణం బీజేపీతో ఆయన ములాఖత్ అయ్యారని విమర్శలు గుప్పిస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ప్రభుత్వాధికారులను వెంటనే అరెస్టు చేయొద్దు

- డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు
- ముందస్తు బెయిల్‌కూ అవకాశం
- ఆదేశాలు జారీ చేసిన ధర్మాసనం
- సుప్రీంకోర్టు ఉత్తర్వులు



ఢిల్లీ,సూర్యబ్యూరో: ఎస్సీ, ఎస్టీలపై వివక్ష, దాడుల నుంచి రక్షణ కల్పించే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తీవ్రంగా దుర్వినియోగమవుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వాధికారులపై అలాంటి కేసులు దాఖలైన సందర్భాల్లో వారిని వెంటనే అరెస్టు చేయవద్దని మంగళవారం ఆదేశించింది. కేసులు దాఖలైన సమయంలో తొలుత డీఎస్పీ ర్యాంకుకు తగ్గని పోలీసు అధికారితో ప్రాథమిక దర్యాప్తు జరిపించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ ఆదర్శ్ గోయల్, జస్టిస్ యు.యు.లలిత్ లతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా కేసులు నమోదైన సందర్భాల్లో సంబంధిత ప్రభుత్వాధికారులు ముందస్తు బెయిల్ పొందడానికి ఎలాంటి అడ్డంకి ఉండదని వారికి ముందస్తు బెయిల్ మంజూరు చేయవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొంది.



రాష్ట్రంలో వేగవంతంగా కొనసాగుతున్న రోడ్ల నిర్మాణం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 1333 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను గుర్తించామని చెప్పారు. దీని కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందన్నారు. ప్రస్తుతం 300 కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రోడ్లను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుందన్నారు. రోడ్ల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణలో ఎలాంటి జాప్యం జరగడం లేదన్నారు. అలాగే ఎటువంటి అవాంతరాలు ఎదురుకాలేదని స్పష్టం చేశారు. నాలుగు లేన్ల వద్ద భూసేకరణ ఆలస్యమవుతుందన్న ఆయన, ఆలస్యం వల్ల ఏ ఒక్క ప్రాజెక్టు కూడా రద్దు కాలేదని సభ్యులకు తెలిపారు. జాతీయ రహదారుల కోసం రెండు నెలల క్రితం 8 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని మంత్రి తెలిపారు. సభలో సభ్యులు కిషన్‌రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పలు అంశాలను లేవనెత్తారు.

వామపక్షాలతో పవన్ జత?



- ఒంటరి పోరు అన్న వ్యాఖ్యలు దేనికి సంకేతం
- పవన్‌తో భేటీ అయిన వామపక్ష నేతలు
- ఇప్పటికే పవన్‌తో సై అన్న సీపీఐ
- అదేబాటలో సీపీఎం...?
- అయితే స్పష్టతవచ్చాకేనంటున్న సుత్తి, కొడవలి
- హోదా విషయంలో కేంద్ర, రాషాట్రలపై పవన్ ధ్వజం
- కొత్త రాజకీయ వేదిక ఏర్పడుతందన్న ఆలోచనల్లో వామపక్షాలు
- పవన్ నిలకడగా నిలబడేనా...?

(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : మొన్నటి వరకు ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్ర, రాష్ట్ర సర్కార్లపై తీవ్ర విమర్శలుచేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు హీరో పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేస్తామని ప్రకటించడం దేనికి సంకేతం..? మొన్నటి వరకు ఆయన వైసీపీకి జై కొట్టనున్నారా అన్న చర్చ సాగిన తాజాగా పవన్ వ్యాఖ్యలు దేనికి సంకేతం అన్న చర్చ సాగుతోంది. ఇటీవల గుంటూరులో జనసేన పార్టీ నాలుగవ ఆవిర్భావ సభ అనంతరం పవన్ కళ్యాణ్‌ను సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సీపీఐ ఏపీ రాష్ట్ర సమితి కార్యదర్శి రామకృష్ణ భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిస్థితులపై వారు పవన్‌తో చర్చలు జరిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక కోసం పరితపిస్తున్న వామపక్షాలకు జనసేన పార్టీ అధినేత వైఖరి కొంత ఉత్సాహాన్ని కలిగిస్తున్నట్లు సమాచారం. గత కొన్ని రోజులగా నెలకొన్న పరిణామాల నేపథ్యంలో జనసేన పార్టీతో కలసి పనిచేసేందుకు సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి కె.నారాయణ ఇప్పటికే సై అన్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ ఒంటరిగా రంగంలోకి దిగితే ఆ పార్టీతో కలసి పయనించాలని సీపీఐ నాయకత్వం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మరోవైపు సీపీఎం నాయకత్వం కూడా ఇదే బాటలో పయనించేందుకు సిద్దమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే జనసేన పార్టీ అధినేత వైఖరిపై ఇంకా పూర్థిస్తాయి స్పష్టతతోలేని సీపీఎం నాయకత్వం ఆ పార్టీతో కలసి పయనించే విషయంలో ఇంకొంత వేచిచూసే ధోరణీని అవలంభించాలని యోచిస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఏదో ఒక పార్టీతో కలసివెళ్లే యోచనలో ఉన్న వామపక్షాలకు జనసేన ఓ అవకాశ వేదికగా కనిపిస్తున్నట్లు సమాచారం. మరోవైపు వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తామని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటనలో నిలకడ ఉంటే మాత్రం ఏపీలో ఏ పార్టీ ఎవరితో జతకడుతుందన్న రాజకీయ ముఖచిత్రం వెల్లడయ్యే అవకాశాలున్నాయి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో గర్జిస్తున్న పవన్ కళ్యాణ్ మున్ముందు తన దూకుడును అదే రీతిలో కొనసాగిస్తారా లేక రూటు మార్చుతారా అన్నది ఆసక్తిగా మారింది. దీనిపైనే ఏపీలో రాజకీయ చర్చ సాగుతోంది. ఇదిలావుంటే అన్ని పార్టీలపై సందర్భం వచ్చినప్పుడల్లా విమర్శలు గుప్పిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వామపక్ష ఉద్యమాల పట్ల మాత్రం ఆయన సానుకూలతను వ్యక్తంచేస్తున్నారు. దీంతో ఆయన వామపక్షాలతో వచ్చే ఎన్నికల్లో కలసి పయనిస్తారా అన్నది ప్రస్తుతం చర్చాంశనీయంగా మారింది.

ఒంటరి బాట వ్యాఖ్యలు...వామపక్షాలకు చేరువచేస్తాయా...?

జల్లికట్టు తరహాలో ఏపీకి ప్రత్యేకహోదా ఉద్యమం చేపడదామని కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు సీఎంకు రాసిన లేఖతో ఏపీలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారింది. ఈ వాతావరణ మార్పు రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే అవకాశాలున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ విషయాన్ని సైతం అన్ని రాజకీయ పార్టీలూ ధృవీకరిస్తున్నాయి. గత సాధారణ ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గతంలో చేసిన లోపాలను అధిగమించి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూగుతుంది. దీంతో వచ్చే ఎన్నికల్లో వామపక్షాలతో దోస్తీ చేస్తే మేలన్న భావనలో ఆ పార్టీ నాయకత్వమున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే పెండింగ్ కార్పోరేషన్, మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్‌వస్తే మాత్రం వామపక్షాలకు స్నేహాస్తం ఇవ్వాలని యోచిస్తోంది. కానీ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొన్న వామపక్షాలు సైతం ఇతర పార్టీలతో చేసుకొన్న పొత్తుల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకొనే వ్యూహాలను పదునుపెడుతున్నాయి. ఇందుకోసం రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక కోసం వామపక్ష పార్టీలో ఎదురుచూస్తున్నాయి. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్ర, రాష్ట్ర సర్కార్ వైఖరిని ఎండగట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అటు బీజేపీ నేతలు, ఇటు టీడీపీ నేతలు సైతం పవన్ కళ్యాణ్‌పై ఎదురుదాడిని ప్రారంభించిన విషయం కూడా విధితమే. ఈ రాజకీయ విమర్శలు పరస్పరం కొనసాగడంతో జనసేన వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తుందని తాజాగా పవన్ కళ్యాన్ స్పష్టమైన ప్రకటన చేశారు. దీంతో కొత్త రాజకీయ వేదిక జనసేనతో సాధ్యమవుతుందన్న భావనకు వామపక్షాలు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల పవన్ కళ్యాణ్‌తో సీపీఎం, సీపీఐ నేతలు కలసి మాట్లాడారు. దీంతో వచ్చే ఎన్నికల్లో జనసేన ఇక బంటరిబాటేనన్న చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది. ఇదిలావుంటే సీపీఐ రాష్ట్రసమితి నాయకత్వం పవన్‌తో జతకట్టేందుకు సై అని ప్రకటించింది. కానీ సీపీఎం నాయకత్వం మాత్రం అదే బాటలో పయనించాలని ఉన్నా పవన్ వైఖరిపై కొంత అనుమానంతో ఉన్నట్లు తెలుస్తోంది.

జగన్ పోరాటంలో భాగస్వాములవ్వండి

వైసీపీ నేత ఆళ్ల నాని



జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రత్యేక హోదా సాధన కోసం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసే పోరాటంలో భాగస్వాములవ్వాలని వైసీపీ నేత ఆళ్లనాని పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డి గూడెంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక హోదా అంశంపై చంద్రబాబు నాయుడుకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, ఆయన మాటల్ని, చేస్తున్న మోసాలను ప్రజలెవ్వరూ నమ్మడం లేదని అన్నారు. ప్రత్యేక హోదా కోసం ఉద్యమాలు చేస్తున్న వైసీపీ, వామపక్షాల పార్టీలపై చంద్రబాబు ఉక్కుపాదం మోపుతున్నారని అన్నారు. ప్రత్యేక హోదా నినాదం చేసిన వారిని అరెస్టులు చేసిన ఘనత చంద్రబాబుదేనని విమర్శించారు

మిల్లర్ల నుంచి మంత్రి సోమిరెడ్డి ముడుపులు



వైసీపీ ఎమ్మెల్యే కాకాణి

నెల్లూరు, మేజర్‌న్యూస్:మిల్లర్ల నుంచి ముడుపులు తీసుకొని రైతుల పొట్ట కొడుతున్నారంటూ మంత్రి సోమిరెడ్డిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి మంగళవారం నెల్లూరులో మాట్లాడుతూ నాలుగేళ్లుగా టీడీపీ రైతులకు చేసిందేమీ లేదని, అవినీతిలోమాత్రం అభివృద్ధి సాధించారని ఎద్దేవా చేశారు. రైతు రథం పేరుతో భారీగా అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఆ పథకం ద్వారా నిజమైన రైతులు లబ్ది పొందడంలేదని, టీడీపీ శ్రేణులకే అది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ మంత్రి అక్రమంగా కోట్లు సంపాదించారని, ఆయన అవినీతిపై కేంద్ర సంస్థలతో విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కాకాణి డిమాండ్ చేశారు.

రాజకీయాల్లో శాశ్వత శతృత్వం ఉండదు

- తెలంగాణాలో కొనసాగుతున్నది టీఆర్ఎస్ ప్రభుత్వం
- ప్రజల్లోకి టీడీపీని తీసుకెళ్తాం : ఎల్.రమణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాజకీయాల్లో శాశ్వత శతృత్వం అనేది ఉండదని తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షుడు ఎల్. రమణ పేర్కొన్నారు. మంగళవారంనాడు టీడీ ఎల్పీలో మీడియాతో చిట్‌ఛాట్‌లో ఆయన పాల్గొంటూ ప్రస్తుతం తెలంగాణాలో టీఆరేస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నద న్నారు. టీ డీపీనుంచి గెలుపొందిన శాసనసభ్యులు, మంత్రులు కొనసాగుతుండడంతో ఈ విధంగా తాము భావిస్తున్నామన్నారు. తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, నాయకత్వలోపం కనిపిస్తున్నదని, త్వరలోనే ఇది భర్తీ చేస్తామన్నారు. త్వరలోనే తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లబోతున్నామని ఆయన తెలిపారు. 1983 నుంచి తెలుగుదేశం పార్టీ పొత్తులతోనే ఎన్నికల్లోకి వెలుతున్నదన్నారు. ఇటీవలివరకు బీజేపీతో టీడీపీ జతకట్టిందని, ఇప్పుడు బీజేపీ జతనుంచి టీడీపీ బయటి కొచ్చిందన్నారు. రాష్ట్రంలో ఎవరి ప్రణాళికలు వారికున్నాయని, వారి వ్యూహాలు, ప్రణాళికలతో ఎన్నికల్లోకి వెళ్తాయని రమణ తెలిపారు. తెలుగు రాష్ట్రాలను విభజించింది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఎవరితోపొత్తు ఉంటుందన్నది కాలమే నిర్ణయిస్తుందన్నారు. అయితే కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందని తాను ఎప్పుడు చెప్పలేదని రమణ తెలిపారు. బీసీలకు సీట్ల కేటాయింపులో అధిక ప్రాధాన్యత టీడీపీ ఇచ్చిందని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే మంత్రివర్గంలో 9మందికి అవకాశం కల్పిస్తామని రమణ స్పష్టం చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు అండదండలు అందించిందన్నారు. ఈ విషయాన్ని తాము ప్రకటించినప్పటి నుంచి సీఎం కేసీఆర్‌కు బీసీలపై ప్రేమ ఒలకబోస్తున్నారని, వారికి వరాలు కురిపి స్తున్నారని రమణ అన్నారు. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తెస్తానని సీఎం కేసీఆర్ అంటు న్నారని, ఎలాంటి మార్పు తీసుకొస్తారో వేచిచూ డాల్సిందేనన్నారు. దేశంలో మూడోసారి ప్రతి పక్షంలో తెలుగుదేశం పార్టీ కొనసాగుతున్నదని తెలిపారు. మోత్కుపల్లిపై నిర్ణయం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తీసుకుంటారని,ఆయన ఏనిర్ణయం తీసుకున్నా తాము పాటిస్తామని రమణ తెలిపారు.

డిగ్రీ కాలేజీల ఏర్పాటుకు సర్వే

ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కొత్త డిగ్రీ కళాశాలల ఏర్పాటుపై సర్వే జరుగుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా డిగ్రీ కళాశాలల ఏర్పాటుపై మునుగోడు ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ డిగ్రీ కళాశాలల ఏర్పాటుపై రాష్ట్ర వ్యాప్తంగా 78 ప్రతిపాదనలు వచ్చాయన్నారు. ఈ డిమాండ్లను పరిశీలించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు సర్వే చేస్తున్నామని కడియం శ్రీహరి వెల్లడించారు. విద్యార్థుల అవసరాలు, అనుకూలతలను బట్టి వీలైన చోట డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తామన్న ఆయన, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదం మేరకు డిగ్రీ కళాశాలల ఏర్పాటు జరుగుతుందని కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

సంస్థ ఉన్నతికోసం పనిచేయండి
పదోన్నతి పొందిన డ్రైవర్లు, కండక్టర్లకు శిక్షణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః సంస్థ ఉన్నతి కోసం పనిచేయాలని సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి, ఆర్టీసీ అకాడమీ ప్రన్సిపల్ కిరణ్ కోరారు. హైదరాబాద్, సికింద్రాబాద్ రీజియన్‌లోని పలు డిపోలలో పనిచేస్తున్న 60మంది డ్రైవర్లు, కండక్టర్లకు ఏడీసీ, కంట్రోలర్‌గా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అకామిలో శిక్షణకార్యక్రమాన్ని కిరణ్ ప్రారంభించి ప్రసంగించారు. ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎండీ జీవీ రమణారావు ఆదేశాలతో గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులు సంస్థ అభ్యున్నతికి నిరంతరం కృషిచేయాలని కిరణ్ ఉద్బోదించారు. నేటి నుంచి రెండు వారాలపాటు ఇచ్చే శిక్షణలో పాల్గొని సంస్థ వృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పదవికి రాజీనామా
బీజేపీ నేత లక్ష్మీపతి



అమరావతి,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పదవికి బీజేపీ నేత లక్ష్మీపతి రాజీనామా చేశారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి, రాజీనామా లేఖను అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్డీయే నుంచి టీడీపీ వైదొలగిన నేపథ్యంలోనే, తాను ఛైర్మన్ పదవికి రాజీనామా చేసినట్టు ఆయన తెలిపారు. బీజేపీతో టీడీపీ సంబంధాలను తెంచుకున్నప్పుడు పదవిలో తాను కొనసాగడం భావ్యం కాదని చెప్పారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఏమేం చేసిందో ప్రజల్లోకి వెళ్లి వివరిస్తానని తెలిపారు. పవన్ కల్యాణ్, జగన్ వెనుక బీజేపీ ఉందనే ఆరోపణల్లో వాస్తవం లేదని చెప్పారు.

అసెంబ్లీలో జర్నలిస్టుల ఇళ్లపై చర్చ

- ప్రభుత్వం నుంచి సమాధానం నిల్
- ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదంటూ టీడీపీ వాకౌట్
- ఇళ్లస్థలాల హామీపై లక్ష్మన్ నిలదీత



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణాలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై మంగళవారంనాడు రాష్ట్ర శాసనసభలో వేడివేడిగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో, అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని జర్నలిస్టులకు డబుల్, త్రిబుల్ బెడ్‌రూం ఇళ్లను కట్టిస్తామంటూ, మరో పక్క ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ సభ్యుడు సండ్రవెంకటవీరయ్య ప్రభుత్వాన్ని కోరారు. సభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను సండ్రవెంకటవీరయ్య ప్రస్తావించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ధారుణంగా మారిందని, జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు సైతం ప్రధాన పాత్ర పోషించారని, వారి అభివృద్ధితో పాటు ఇళ్ల స్థలాలు, ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తామంటూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కావడంలేదన్నారు. మంత్రి ఈటెల రాజేందర్ సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదని, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అందుకు నిరసనగా వాకౌట్ చే స్తున్నట్లు సండ్ర ప్రకటించి సభనుంచి వెళ్లిపోయారు. బీజేపీ సభ్యుడు లక్ష్మన్ సైతం జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను సభ దృష్టికి తీసుకొచ్చారు. రెండేళ్ల క్రితం రాజేంద్రనగర్ పరిధిలో త్రిబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని సీఎం తెలిపారని, అయితే ఇప్పటి వరకు శంకుస్థాపన చేయలేదన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు సండ్ర వెంకటవీరయ్య, లక్ష్మన్‌కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, జాతీయ కార్యవర్గ సభ్యుడు దుర్గం శ్రీనివాస్ ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న ఇళ్లస్థలాలతో పాటు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

కొత్త మిత్రుల కోసం చంద్రబాబు వెంపర్లాట

అంబటి రాంబాబు

విజయవాడ, మేజర్‌న్యూస్ : దేశ రాజకీయాల్లో చంద్రబాబు నంబర్‌వన్ ద్రోహి అని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు విమర్శించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక హోదాపై చంద్రబాబు పిల్లిమొగ్గలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. ద్రోహులను ఎన్నికలలో ఓడించాలని చంద్రబాబు ప్రకటించడం విడ్డూరంగా వుందని, దొంగే దొంగా దొంగా అని అరిచినట్లుగా ఆయన వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. ఆరు వందల వాగ్దానాలు ఇచ్చి ఒక్కటైనా నిలబెట్టుకున్నారా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు వంటి ద్రోహులకు డిపాజిట్లు కూడా రావన్నారు.

కొత్త మిత్రుల కోసం వెంపర్లాట

చిత్తూరు ఎంపీ శివప్రసాద్ మేకప్ వేసుకుని వేషాలు వేస్తుంటే, ఎటువంటి మేకప్ లేకుండా చంద్రబాబు రోజుకో వేషం వేస్తున్నారని దుయ్యబట్టారు. పాత మిత్రులు దూరం కావడంతో కొత్త మిత్రుల కోసం చంద్రబాబు వెంపర్లాడుతున్నారని ఆరోపించారు. తాజాగా కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తానని చంద్రబాబు చెబుతున్నారని తెలిపారు.

మొదట మా దగ్గరకే వచ్చారు

బీజేపీ నేత రామ్ మాధవ్‌కు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబు వైఖరి ఇప్పుడు అర్థం అయ్యిందన్నారు. బీజేపీతో కుమ్మక్కయ్యారని వైసీపీపై టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఫ్రంట్ కడదామని మొదట వైసీపీ వద్దకే బీజేపీ వచ్చింది. మేం నిరాకరించడం వల్లే టీడీపీతో కలిసిందని అంబటి రాంబాబు వెల్లడించారు.

రియల్ ఎస్టేట్ హాట్‌స్పాట్‌గా గ్రేటర్ హైదరాబాద్



- 34శాతం మేరకు పెరుగుదల
- జె.ఎల్.ఎల్ సంస్థ సర్వేలో వెల్లడి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రియల్ ఎస్టేట్ రంగంలో అత్యంత ప్రధానమైన నూతన భవనాల కొనుగోలు వ్యాపారంలో గత ఐదు ఏళ్లుగా దేశంలోని ప్రధాన ఆరు మెగా సిటీల్లో 41 శాతం తగ్గుదల ఉండగా, విశ్వనగరంగా ఎదుగుతున్న గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రం 34 శాతం పెరుగుదల కనిపించింది. దేశంలోని ప్రధాన నగరాలైన న్యూఢిల్లీ, బొంబాయి, బెంగళూరు, పుణె, హైదరాబాద్, చెన్నై, కోల్‌కత్తా నగరాల్లో నూతన నిర్మాణ భవనాల విక్రయాలపై జె.ఎల్.ఎల్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెలుగు చూసింది.

ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణలో పటిష్టమైన నాయకత్వం, తెలంగాణలో ఆర్థికాభివృద్ధి పురోగతి తదితర కారణాల వల్ల దేశంలో 2014 నుండి 2017 వరకు ప్రతీ సంవత్సరం గృహ నిర్మాణాల కొనుగోలులో వృద్ధి రేటు క్షీణ దశలో ఉన్నప్పటికీ హైదరాబాద్‌లో మాత్రం 34 శాతం అభివృద్ధి నమోదైంది. 2014కు ముందు సుదీర్ఘ కాలంగా జరిగిన ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటం అనంతరం ఏర్పాటు రాజకీయ సుస్థిరత, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సాధించడం ఈ వృద్ధికి ప్రధాన కారణమని విశ్లేషకులు వివరించారు.

ప్రధానంగా హైదరాబాద్ స్ట్రాటెజిక్ రోడ్ డెవలప్మెంట్ ప్రణాళికలు, ఎలివేటెడ్ కారిడార్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్, ఐటీ కారిడార్లు ఉన్న నానక్‌రాంగూడ, గచ్చిబౌలి పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం కూడా స్థిరాస్తి కొనుగోలు వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

2013-14 నుండి 2017 సంవత్సరం వరకు ఇళ్ల విక్రయాలను పరిశీలిస్తే 2014లో న్యూ ఢిల్లీ పరిధిలో 1,16,250 ఉన్న సంఖ్య 2017 నాటికి 37,600కు పడిపోయింది. ఇళ్ల విక్రయాల్లో 68శాతం క్షీణించింది.

ముంబాయిలో 2014లో 72,400 ఉన్న విక్రయాల సంఖ్య 2017 నాటికి 52,600లకు అంటే 27శాతం పడిపోయింది. చెన్నైలో 45శాతం పడిపోగా, పూణెలో 45,300 నుంచి 29,300లు అనగా 29శాతానికి పడిపోయింది. ఐటీ నగరంగా పిలవబడే బెంగళూరులోనూ 2014లో 59,600 ఉన్న ఇళ్ల విక్రయాల సంఖ్య 2017 నాటికి 49,200లకు అంటే 17శాతానికి క్షీణించాయి. కోల్‌కత్తాలోనూ 12శాతం క్షీణత ఉంది. ఆర్థికాభివృద్ధి వ్యాపార దృష్టితో ఎన్.ఆర్.ఐలు అధికంగా ఇళ్లను కొనుగోలు చేసే పూణెలోనూ నూతన ఇళ్ల కొనుగోలు గణనీయంగా తగ్గుముఖం పట్టింది.

జీఎస్టీ తో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో తీవ్ర ప్రభావం చూపి రియల్ ఎస్టేట్ రంగం కుదేలయిపోయినప్పటికీ హైదరాబాద్ నగరంపై మాత్రం స్వల్ప ప్రభావాన్ని మాత్రమే చూపించగలిగింది. ప్రధానంగా హైదరాబాద్ నగరం చుట్టూ కొత్త జిల్లాలైన రంగారెడ్డి, యాద్రాద్రి, భువనగిరి, వికారాబాద్,మెడ్చెల్ జిల్లాల ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు కూడా నూతన గృహాల క్రయావిక్రయాల్లో గణనీయ పురోగతి ఏర్పడడానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. దేశంలోని ప్రధాన ఏడు నగరాలను పరిగణలోకి తీసుకుంటే రానున్న కాలంలోనూ హైదరాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందనుందని పేర్కొన్నారు.

సంపాదకీయం

"ప్రపంచంలోని ఏ దేశ ప్రజలైనా శాంతిని కోరుకుంటారు. శాంతియుత జీవితం ఉంటే అప్పుడు అభివృద్ధి వైపు చూస్తారు. మనుగడే దుర్భరమైన పరిస్థితిని ఎవరూ కోరుకోరు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఇప్పుడు ప్రజలు ఈ విధంగానే ఆలోచిస్తున్నారు. పాకిస్తాన్ ఆధీనంలో ఉన్న కాశ్మీర్‌లోయలో ఏనాడూ శాంతి లేదు. కల్లోల జీవితమే తప్ప కన్నీళ్లు తుడిచే నాథుడే లేదు. మరుభూమిలాంటి ఆ ప్రాంతంలో ఉండేందుకు ఎవరూ ఇష్టపడటం లేదు. జమ్మూ కాశ్మీర్‌ను భారత్ నుంచి విడదీయాలని పాకిస్తాన్ ఒక వైపు తీవ్రాతి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్న దశలో ఆ దేశ పాలనలో ఉన్న ప్రాంతం భారత్ వైపు ఆశగా చూస్తున్నది. భారత్‌లో మరీ ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటిస్తున్న వ్యక్తిగత అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల వారు విశేషంగా ఆకర్షితులవుతున్నట్లు వెల్లడైంది. అందుకే ఒక రకంగా చూస్తే ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనా తీరు ఇప్పుడు పాకిస్తాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన విధానాన్ని చూసి పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంత ప్రజలు ఎంతో ముగ్ధులవుతున్నారని, కాశ్మీర్ సమస్యపై చర్చలు జరిపేందుకు తాము ఎప్పుడు సంప్రదించినా భారత్ నుంచి సరైన స్పందన రావడం లేదని కూడా పాకిస్తాన్ అంటున్నది. ఇప్పటి వరకు నాలుగు సార్లు వేర్పాటువాదుల ర్యాలీల్లో పాక్ జెండాలు కనిపించాయి. తమ పాలనలో ఉన్న ప్రజల మనోభావాలను గమనించలేని పాకిస్తాన్ పొరుగుదేశం భూభాగంపై కల్లోలం రేపేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నది. ఇది ఆ దేశానికే మంచిది కాదు."

భారత్‌వైపు చూస్తున్న పీఓకే ప్రజలు

ప్రపంచంలోని ఏ దేశ ప్రజలైనా శాంతిని కోరుకుంటారు. శాంతియుత జీవితం ఉంటే అప్పుడు అభివృద్ధి వైపు చూస్తారు. మనుగడే దుర్భరమైన పరిస్థితిని ఎవరూ కోరుకోరు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఇప్పుడు ప్రజలు ఈ విధంగానే ఆలోచిస్తున్నారు. పాకిస్తాన్ ఆధీనంలో ఉన్న కాశ్మీర్‌లోయలో ఏనాడూ శాంతి లేదు. కల్లోల జీవితమే తప్ప కన్నీళ్లు తుడిచే నాథుడే లేదు. మరుభూమి లాంటి ఆ ప్రాంతంలో ఉండేందుకు ఎవరూ ఇష్టపడటం లేదు. జమ్మూ కాశ్మీర్‌ను భారత్ నుంచి విడదీయాలని పాకిస్తాన్ ఒక వైపు తీవ్రాతి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్న దశలో ఆ దేశ పాలనలో ఉన్న ప్రాంతం భారత్ వైపు ఆశగా చూస్తున్నది. భారత్‌లో మరీ ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటిస్తున్న వ్యక్తిగత అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల వారు విశేషంగా ఆకర్షితులవుతున్నట్లు వెల్లడైంది. అందుకే ఒక రకంగా చూస్తే ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనా తీరు ఇప్పుడు పాకిస్తాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె)లో నివసిస్తున్న చాలా మంది తాము కూడా భారత్‌లో అంతర్భాగంగా ఉంటే బాగుండేదని ఇప్పుడు బహిరంగంగానే అంటూ ఉండడం దీనికి కారణం. 2015లో వచ్చిన భూకంపం, అంతకుముందు సంవత్సరం వచ్చిన వరదల సందర్భంగా మోడీ ప్రభుత్వం స్పందించిన తీరు చూసి ముగ్ధులైన ఈ ప్రాంత ప్రజల్లో భారత్ అనుకూల సెంటిమెంట్ రోజురోజుకు పెరిగి పోతోందని వార్తలు వెలువడుతున్నాయి. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో నివసిస్తున్న ప్రజలు తాము కూడా భారత్‌లో భాగం కావాలని కోరుకుంటున్నారని ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించి వచ్చిన అంజుమన్ మిన్హాజ్-ఎ-రసూల్ అధ్యక్షుడు మౌలానా సయ్యద్ అథ్హర్ హుస్సేన్ దెహ్లావి చెప్తున్నారు. పాకిస్తాన్‌లో రోజురోజుకు పెరిగిపోతున్న ఉగ్రవాదంతో ఈ ప్రాంత ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ప్రశాంతమైన జీవితం గడపాలని భావిస్తున్నారని ఆయన అంటున్నారు. అవకాశం ఇస్తే తిరిగి భారత్‌లో చేరిపోవడానికి అనుకూలంగా ఓటు వేయడానికి రెఫరెండం (ప్రజాభిప్రాయ సేకరణ)ను జరిపించాలని కోరాలని అక్కడి ప్రజలు అనుకుంటున్నారట. భారత్ పట్ల పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రజల్లో ఎంతో గౌరవం ఉందని, అవకాశం గనుక లభిస్తే వారు తప్పకుండా భారతీయ పౌరులుగా ఉండడానికే ఇష్టపడతారని కూడా ఆయన అంటున్నారు. బలూచిస్థాన్, కరాచీలో నివసించేవారు కూడా భారత్‌తో సుహృద్భావ సంబంధాలు కలిగి ఉండాలని కోరుకుంటున్నారని దెహ్లావి చెప్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన విధానాన్ని చూసి పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంత ప్రజలు ఎంతో ముగ్ధులవుతున్నారని కూడా ఆయన చెప్పారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఇప్పుడు స్వాతంత్ర్య అనుకూల నినాదాలు వినిపిస్తూ ఉండడం పాక్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతోంది. పాకిస్తాన్ మీడియా సైతం ఈ వార్తలకు ఎక్కువ ప్రచారం ఇస్తోంది. ఇక భారత నేతలు కాశ్మీర్ పర్యటనకు వెళ్లి చేసే వ్యాఖ్యలకూ పాక్ మీడియా మంచి ప్రచారాన్నే కల్పిస్తోంది. ముఖ్యంగా పీఓకేలోని స్థానిక పత్రికలు పక్కనే జరుగుతున్న వార్తలను ప్రజలకు అందిస్తున్నాయి. తీవ్రమైన వరద పరిస్థితిని ఎదుర్కోవడంలో కేంద్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరి పట్ల అక్కడి ప్రజల ఆవేదనకు ఈ సంఘటన అద్దం పడుతోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రధాని మోడీ జమ్మూ, కాశ్మీర్‌లోని వరద పీడిత ప్రాంతాల్లో పర్యటించినప్పుడు అక్కడి ప్రజలను కూడా అన్ని విధాల ఆదుకుంటామని ప్రకటించడం తెలిసిందే.

తమ దేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు మూల కారణం కాశ్మీర్ అంశమేనని పాకిస్తాన్ తమ ప్రజలకు చెబుతూ ఉంటుంది. అందుకే ఒకవైపు భారత్‌లోకి చొరబాట్లను ప్రోత్సహిస్తూ మరో వైపు హింసను రెచ్చగొడుతూ పాకిస్తాన్ ఆ నెపాన్ని మాత్రం భారత్‌పై వేస్తూ ఉంటుంది. కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించడంలో భారత్ ఎలాంటి చొరవ తీసుకోవడం లేదని పాకిస్తాన్ ఇటీవలె అమెరికాకు ఫిర్యాదు చేసింది. కాశ్మీర్ సమస్యపై చర్చలు జరిపేందుకు తాము ఎప్పుడు సంప్రదించినా భారత్ నుంచి సరైన స్పందన రావడం లేదని కూడా పాకిస్తాన్ అంటున్నది. ఈ సమస్య పరిష్కారానికి తాము పొరుగుదేశాల సాయం కోరుతున్నామని అలాంటి చర్యల్ని కూడా భారత్ అంగీకరించడం లేదని పాకిస్తాన్ చెబుతున్నది.

వాస్తవ పరిస్థితి మరోరకంగా ఉన్నట్లు ప్రపంచం మొత్తానికి తెలుసు. జమ్మూ కాశ్మీర్ వేర్పాటువాదులతో చర్చలు జరిపేందుకు పాకిస్తాన్ బహిరంగంగానే ప్రయత్నించడం, ఇరు దేశాల చర్చలు రద్దు కావడం ఇప్పటికి రెండు సార్లు జరిగింది. వేర్పాటువాదులతో చర్చలు తమకు ఎంత మాత్రం సమ్మతం కాదని భారత్ స్పష్టం చేసినా పాకిస్తాన్ మాత్రం అదే బాటన సాగిపోతున్నది.

జమ్మూ కాశ్మీర్‌లో వేర్పాటువాదుల దుశ్చర్యలు ఎంతగా పెరిగిపోయాయంటే అక్కడ ఇప్పటికే చాలా సార్లు పాకిస్తాన్ జెండాలు ఎగురవేశారు. దక్షిణ కాశ్మీర్‌లో వేర్పాటువాద నాయకుడు షబ్బీర్ షా ఏర్పాటు చేసిన ర్యాలీలో పాకిస్తాన్ జెండాలు ప్రత్యక్షం కావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పాకిస్తాన్ జెండాలు ఎగురవేసిన వెంటనే ఆయనతో పాటు ఆయన సన్నిహిత అనుచరులు మరో ఇద్దరిని కస్టడీలోకి తీసుకున్నారు. అనంత్‌నాగ్ పట్టణంలో షబ్బీర్ షా ర్యాలీలో పాల్గొన్న పలువురు పాకిస్తానీ జెండాలను ఊపడం కనిపించింది. షా జనాన్ని ఉద్దేశించి ప్రసంగించిన స్థలంలో ఓ వాహనంపై కూడా ఆకుపచ్చ రంగులోని పాక్ జాతీయ జెండాలు రెపరెపలాడుతూ కనిపించాయి. ర్యాలీ సందర్భంగా జనంలో కొంతమంది బిజెపి జెండాలను కూడా తగులబెట్టారు.

ఏప్రిల్ 15న న్యూఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వచ్చిన హురియత్ కాన్ఫరెన్స్ (అతివాద వర్గం) నాయకుడు సయ్యద్ షా అలీ జిలానీ పర్యటనలో తొలిసారి కాశ్మీర్‌లోయలో పాకిస్తాన్ జెండాలను ఎగురవేశారు. ఈ సంఘటనకు సంబంధించి కరుడుగట్టిన వేర్పాటువాది మసరత్ ఆలమ్ భట్‌ను పోలీసులు అరెస్టు చేసారు. అప్పటినుంచి ఇప్పటి వరకు నాలుగు సార్లు వేర్పాటువాదుల ర్యాలీల్లో పాక్ జెండాలు కనిపించాయి. తమ పాలనలో ఉన్న ప్రజల మనోభావాలను గమనించలేని పాకిస్తాన్ పొరుగుదేశం భూభాగంపై కల్లోలం రేపేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నది. ఇది ఆ దేశానికే మంచిది కాదు.

ఆంధ్రాలో అందరిదీ అవకాశవాద రాజకీయమే!



ముహమ్మద్ ముజాహిద్– 9640622076

- మళ్లీ హోదాకు జై కొట్టిన సిఎం చంద్రబాబునాయుడు
- దేశం వ్యూహం రాజకీయంగా కలసి వచ్చేనా?
- హోదా_ దేశంపై విమర్శలు జగన్ కీ మైలేజ్ ఇస్తాయా?
- అవిశ్వాసంతో దేశం, వైసీపీలకు జనంలో జైజేలు
- ఎవరెన్ని చేసినా దిగిరాబోమంటున్న కమలనాథులు



రాజకీయాల్లో శాశ్వత శత్రువులూ ఉండరు, శాశ్వత మిత్రులూ ఉండరు. గంటల వ్యవధిలోనే రాజకీయ పార్టీల మైత్రీ స్నేహాలు తారుమారవుతున్నాయి. ఇది మనకు తెలసిన విషయమే. అయితే రాష్ట్రవిభజన అనంతరం 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగిన సాధారణ ఎన్నికల్లో రాజకీయ అనుభవం, పాలన సామర్థ్యం అన్న అంశం ఆధారంగానే ఏపీ ఓటర్లు ఓటువేశారు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఎందుకంటే రాష్ట్ర రాజకీయాలలో ప్రభంజనంలా వచ్చిన వైసీపీ ఆ తరువాత 2014 ఎన్నికల్లో మాత్రం విజయం సాధించలేకపోయింది. కేవలం ఐదు లక్షలకుపై చిలుకు ఓట్లతో అధికారానికి దూరం కావాల్సి వచ్చింది. ఇకపోతే మళ్లీ 2019లో ఏపీ, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నాయి. ఒకప్పుడు పాలన అనుభవం, పాలనదక్షత ఆధారంగా సాగిన ఎన్నికలు ఇప్పుడే ఏపీలో వ్యూహ, ప్రతి వ్యూహాల ఆధారంగా సాగే అవకాశముంది. ఎందుకంటే ఏపీకి ప్రత్యేక హోదా అంశం ఇప్పుడు అన్ని పార్టీలకు ఎన్నికల అస్త్రంగా మారింది. స్వార్థ రాజకీయాలే ఇప్పుడు రాజకీయ నాయకులకు ఊపిరిగా మారింది. ఈ నటన రాజకీయాలలో మన చంద్రబాబుగారు అందరికంటే ఒక అడుగు ముందే ఉండే ప్రయత్నం చేసిన కలిసొచ్చిన కాలం మాత్రం వైసీపీకి వరంగా మారుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేశంలోనే వ్యూహకర్త సీఎంగా పేరు న్న ఆయనకు ఇటీవల సంపన్న ముఖ్యమంత్రి అన్న తకీదు కూడా వచ్చింది. కాకపోతే వ్యూహాల సీఎంగా పేరున్న చంద్రబాబుకు ఈ సారి కలిసొస్తుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై మోదీ ప్రభుత్వం తనను మోసం చేసిందని ఇక మోదీతో వేగలేమనే సాకుతో ఎన్డీయే సర్కార్‌లో మంత్రులుగా ఉన్న తమ ఎంపీలతో రాజీనామా చేయించి కూట మితో తెగదెంపులు చేసుకొన్నారు. ఒకప్పుడు ఏపీకి ప్రత్యేక హోదాకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ అయినా పర్వాలేదు అన్న ఆయన ఎన్నికలకు మరో ఏడాది ఉం డటం, కేంద్రం ఈ చివరి బడ్జెట్‌లో ఏపీకి తీరని అన్యాయం చేయడంతో మళ్లీ బాబు హోదా అంశాన్ని అనివార్యంగా ఎత్తుకోవాల్సి వచ్చింది. కానీ వ్యూహా లు తెలసిన చంద్రబాబు 2014లో అధికారంలో వచ్చిన నాటి నుంచి సరైన వ్యూ హాలు మాత్రం రూపొందించలేకపోయారు. దానివల్లే ఆయన ఇప్పుడు ఏపీకి ప్రత్యేక హోదాపై ఎంత గళం ఎత్తినా ప్రజలు ఏ మేర ఆదరిస్తారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

అప్పుడప్పుడు చంద్రబాబు వ్యూహాలు కూడా సరిగా వేయరు అన్న దానికి కొన్ని ఉదాహరణలు కూడా ఉన్నాయి. గతంలోనూ బీజేపీతో కలిసేది లేదని చెప్పి చేసిన వాగ్దానాన్ని భగ్నం చేస్తూ 2014లో నిసిగ్గుగా ఎన్డీఏ కూటమితో చేతులు కలిపారు. బీజేపీ విభజన హామీలు తీర్చదన్న విషయం కొత్తదేమీ కాదు. ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని బేజీపీ పెద్దలు ఏనాడో తెగేసి చెప్పారు. ఆ విషయం బాబుగారికీ తెలిసినప్పటికీ ఇన్నేళ్లు కలిసి ఎందుకు ప్రయాణం చేశారు. ఇప్పుడే బాబుగారికి జ్ఞానోదయం ఎందుకైంది. 2019 ఎన్నికలు రాబోతున్నాయి. తమ ఎంపీలను మంత్రిపదవుల నుంచి రాజీనామా చేయించి ఒక్క దెబ్బకు ఓట్లు రాల్చొచ్చన్నది ఆయన వ్యూహం. విభజన బిల్లులోని హామీలన్నీ బుట్టదాఖలయ్యాయి. ప్రత్యేక హోదా కానీ, ప్యాకేజీకి కూడా దిక్కుమొక్కు లేకుండా పోయింది. విభజన హామీలన్నీ ఎన్డీఏ కూటమి నీరుగార్చింది. అక్కడ సీన్ కట్ చేస్తే ఆంధ్రాలో ప్రత్యేక హోదా రానున్న ఎన్నికల్లో ప్రధాన అజెండగా మారనుంది. దీన్ని సొమ్ముచేసుకునేందుకు బాబుగారు వేసిన ఎత్తుగడే ఈ రాజీనామాలడ్రామా. ప్రభుత్వంలో కొనసాగితే ప్రజా వ్యతిరేకత మూటగట్టు కోవాలనే అప్రతిష్టను దూరం చేసుకునేందుకు చాలా తెలివిగా తీసుకున్న నిర్ణయం. ప్రజా వ్యతిరేకతను తప్పించుకునేందుకు మంత్రి పదువులు వదులుకొని పెద్ద త్యాగాలు చేశారనే సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ విషయంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ కూడా రాజీనామాలకు డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో బాబుగారు రాజకీయ అనుభవంతో చాకచక్యంగా వ్యవహరించారు. ఒక్కదెబ్బకు ఎన్నో పిట్టలన్నట్లు వైసీపీని బీజేపీకి దగ్గరయ్యే దారులన్నీ మూసి వేసింది. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వని నరేంద్రమోడీ సర్కార్ కచ్చితంగా ఈ రాష్ట్ర ప్రజలకు విలనే. అయితే ఆంధ్రాలో బీజేపీని విలన్ గా నిలబెట్టడంలో సఫలీకృతమైన టీడీపీ వచ్చే ఎన్నికల్లో ప్రజల హృదయాల్లో హీరోగా నిలుస్తుందా అన్నదే ఇప్పుడు ఉత్పన్నమవుతున్న ప్రశ్న. ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పి వంచనకు పాల్పడిన పార్టీగా బీజేపీని బూచిగా చూపడంలో బాబుగారు సఫలమయ్యారు. బాబుగారు దూరమవ్వడంతో ఎన్.డి.ఎ.కు పోయేదేమిలేదు కాని భవిష్యత్తులో బీజేపీకి కష్టాలు రావచ్చు. 2019లో బీజేపీ ఎన్నికల ప్రయాణం నల్లేరు మీద నడకేమీ కాదు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ముచ్చెమటలు పటనున్నాయి. ఎందుకంటే గత నాలుగేళ్లుగా వచ్చిన వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు చెప్పకనే చెబుతున్నాయి.

గత 2014 ఏపీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టీడీపీ ప్రధానంగా వై.ఎస్.జగన్ రాజకీయ అనుభవంపై, పాలనదక్షత ఏదీ అన్న రీతిలో ప్రచారం చేసి నెగ్గుకొచ్చారు. కానీ ఈ నాలుగేళ్లలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పూర్తిస్థాయిలో నెగ్గుకొచ్చే పరిస్థితికి వచ్చారు అనేకంటే ఆయన కొన్ని జాగ్రత్తలు తీసుకోవడంవల్ల ఈ రోజు పరిణామాలు కొంత ఆయనకు కలిసొస్తున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదాపై వాస్తవానికి ఈ రాష్ట్రంలో పోరాడిందంటే అది కాంగ్రెస్ పార్టీ, వామపక్ష నేతలు. ఈ నేతల పోరు వల్ల ఎప్పుడు ఏపీకి ప్రత్యేక హోదా అంశం తెరపైకి వస్తుందో, ప్రధాన ప్రతిపక్షంగా ఊరుకోకుండా దానికి జై, హోదా ఇవ్వాల్సిందేనని వైసీపీ రోడ్డుపైకి వచ్చేది. అప్పుడప్పుడు హోదా అంశంపై యువ భేరీలు నిర్వహించి ఆ అంశంలో తాము ముందున్నామని చెప్పుకొంటూ వైసీపీ ముందుకు సాగింది. ఈ క్రమంలో వైసీపీ నాయకత్వం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వని బీజేపీపై కంటే ఎక్కువగా టీడీపీపై విమర్శలు ఎక్కుపెట్టింది. బీజేపీపై వై.ఎస్.జగన్ విమర్శలు ఎక్కిపెట్టివుంటే ఇంకా ఈ సమయంలో ఆయనకు మైలేజీ మరింతా వచ్చేది.

కానీ ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో పరిస్థితులన్నీ మారి ప్రతిపక్షాలన్నీ ఏకమయ్యే పరిస్థితుల్లో, ఈ అంశం సెంటిమెంటుగా మారుతున్న సమయంలో వైసీపీ నాయకత్వం మంచి ఆలోచనాత్మక నిర్ణయం తీసుకొంది. కేంద్రంపై అవిశ్వాసం పెట్టి హోదాపై తన పట్టును సాధించుకొనే ప్రయత్నం వైసీపీ వ్యూహాత్మకంగా అమలుచేయ గలిగింది. ఇలా ఏపీలో ప్రస్తుతం అన్ని పార్టీల నాయకత్వాలు పరిణితితో వ్యవహరిస్తున్నా ఏపీ ప్రజల మనోభావాల కంటే ఎక్కువగా తమ రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నాయి. హోదా అంశాన్ని అనివార్యంగానే ఈ పార్టీలు ఎత్తుకొన్నాయో తప్పా ఎప్పుడూ ప్రజల మనోభావాలను గుర్తించి ఎత్తుకొన్నాయి అనుకొంటే పొరపాటే. తమ స్వార్థ రాజకీయాల వ్యూహంలో భాగంగానైనా సరే చిత్తశుద్ధితో ఏపీలోని పార్టీలన్నీ ఏకమై ఏపీకి ప్రత్యేక హోదా సాధిస్తే బాగుంటుంది.

చరిత్రలో ఈరోజు

మార్చి 21

జననాలు
1768: జోసెఫ్ ఫోరియర్, ఫ్రాన్సుకు చెందిన గణిత, భౌతిక శాస్త్రవేత్త.
1915: మేకా రంగయ్య అప్పారావు, నూజివీడు జమిందారీ కుటుంబానికి చెందిన వారు ప్రముఖ విద్యావేత్త, మాజీ మంత్రి
1916: ప్రముఖ సెహనాయి విద్వాంసుడు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్
1925: మునిపల్లె రాజు భారత ప్రభుత్వ రక్షణ శాఖలోని ఇంజనీరింగు సర్వీసులో ఉద్యోగం చేసాడు, తెలుగు కథను సుసంపన్నం చేసారు
మరణాలు
1990: తుమ్మల సీతారామమూర్తి, తెలుగు కవి
2013: చినువ అచెబె, ఆధునిక ఆఫ్రికన్ సాహిత్య పితామహుడు.

ఫోరియర్


జీన్ బాప్టిస్టే జోసెఫ్ ఫోరియర్ మార్చి 21, 1768న జన్మించి, మే 16 1830న మరణించాడు. ఫ్రాన్స్‌కు చెందిన ఒక భౌతిక మరియు గణిత శాస్త్రవేత్త. వాతావరణంలో వాయువులవల్ల భూమి ఉపరితల ఉష్ణోగ్రత పెరగొచ్చన్న విషయాన్ని కనుక్కున్న ఘనత 1824లో ఫోరియర్‌కి దక్కిందని చెప్పుకుంటారు. ఈ ప్రక్రియకే తదనంతరం హరిత గృహ ప్రక్రియగా పేరొచ్చింది. 1824లో ఈ ప్రక్రియని వివరంగా వర్ణించాడు. తరువాత 1827లో అలాంటి మరో పత్రంలోనే గ్రహాల చుట్టూ ఉన్న వాతావరణంవల్ల వాటి ఉపరితలంలోని వాతావరణం వేడెక్కొచ్చని పేర్కొ న్నాడు. ఆ విధంగా గ్రహాల యొక్క శక్తి సమతూనిక అన్న భావనకి, గ్రహాల ఉష్ణోగ్రతని పెంచే మూలాలు అనేకం ఉంటాయన్న భావనకి ప్రాణం పోశాడు. పరారుణ వికిరణాలవల్ల కూడా గ్రహాలు శక్తిని పోగొట్టుకుంటాయని కూడా అన్నాడు.

తుమ్మల సీతారామమూర్తి



తుమ్మల సీతారామమూర్తి డిసెంబరు 25, 1901న జన్మించి, మార్చి 21, 1990న మరణించారు. తెలుగులెంకగా సుప్రసిద్ధుడైన ఆధునిక పద్య కవుల్లో అగ్రగణ్యుడు. అభినవ తిక్కన బిరుదాంకితుడు. తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రి, దువ్వూరి వెంకటరమణశాస్త్రి వంటి ప్రముఖుల వద్ద విద్యనభ్యసించిన తుమ్మల, కవిగా, పండితుడిగా, తనకు తానే తీర్చిదిద్దుకొన్నాడు. తుమ్మల అచ్చమైన గాంధేయవాది. తెలుగుదనం మూర్తీభవించిన జాతీయోద్యమ కవి. మహాత్ముని ఆస్థానకవి అని కట్టమంచి రామలింగారెడ్డితో పలికించుకున్న తుమ్మల, ఆత్మకథ, మహాత్మకథ వంటి ఆదర్శ ప్రౌఢకావ్యాలు, రాష్ట్ర గానము, శబల, సమదర్శి, నా కథలు వంటి సామాజిక కవిత్వాన్ని అందించారు. అచ్చ తెలుగు మాటలతో అందమైన పద్యాలు అల్లగలిగిన ఆధునిక కవుల్లో తుమ్మలను మించిన వారు లేరంటె అతిశయోక్తి కాదు.

ఉస్తాద్ బిస్మిల్లాఖాన్



ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ 1916 మార్చి 21న జన్మించి, 2006 ఆగస్టు 21న మరణించాడు. భారత దేశానికి చెందిన, ప్రఖ్యాత షెహనాయ్ విద్వాంసుడు. 2001లో భారత ప్రభుత్వం ఆయనను భారత రత్నతో సన్మానించింది. ఈ సన్మానమును పొందిన సాంప్రదాయక సంగీత విద్వాంసులలో బిస్మిల్లాఖాన్ మూడవ వ్యక్తి. 1937 లో కోల్‌కతా భారతీయ సంగీత సమ్మేళనంలో షెహనాయికి మంచి ప్రాచుర్యాన్ని తీసుకొని వచ్చాడు. ప్రపంచంలోని దాదావు అన్ని దేశాలలో ఆయన తన కచేరీల నిచ్చాడు. భారత స్వాతంత్ర్యం సందర్భంగా, 1947లో ఆయన ఢిల్లీలోని ఎర్రకోటలో వాద్య కచేరీ నిచ్చాడు. జనవరి 26, 1950 భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా, ఆయన ఎర్రకోటలో కాఫి రాగాన్ని తన షెహనాయిపై ఆలపించాడు. డా. రాజ్‌కుమార్ నటించిన సనాది అప్పన్న సినిమాలో బిస్మిల్లాఖాన్ షెహనాయి వాయించాడు. గూంజ్ ఉఠీ షెహనాయ్ అనే సినిమాలో షెహనాయి ధ్వనిని అందించాడు. గౌతమ్ ఘోష్ బిస్మిల్లాఖాన్ జీవితంపై ఒక డాక్యుమెంటరీని నిర్మించాడు. దాని పేరు సంగె మీల్ సె ములాఖత్.

ప్రజాసమస్యల్ని చర్చించని వేదిక పార్లమెంటు



-డా. డి.వి.జి.శంకరరావు,
మాజీ పార్లమెంటు సభ్యుడు,
పార్వతీపురం, విజయనగరం జిల్లా

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఏ చర్చా లేకుండా ప్రతీరోజూ తుడిచిపెట్టుకు పోతూండడం బాధాకరం.2009 నుండీ జరుగుతున్న సెషన్స్ లో అత్యల్ప పనితీరు ప్రదర్శించిన సమావేశాలుగా ఈ సారి సమావేశాలు రికార్డు సృష్టించడం అధికార,ప్రతిపక్షాలు ఉమ్మడి నిర్వాకం.పార్లమెంటులో వివిధ పక్షాల్ని సమన్వయం చేసి చర్చలు జరగడానికి బాటలు పర్చాల్సిన అధికార పక్షానికి ఈ పాపంలో పెద్ద వాటా దక్కుతుంది సహజం గానే.



బడ్జెట్ సమావేశాల్లో కేటాయించిన ప్రతీ పైసా పై పూర్తి స్థాయి చర్చలు జరిగితే ప్రజలకు మేలు జరుగుతుంది.ప్రభుత్వం తప్పొప్పుల్ని ప్రతిపక్షాలు నిలదీస్తే,వారికీ లాభం,ప్రజలకీ లాభం.ఆ దిశగా ఆలోచించాల్సిన ప్రతిపక్షం ఇతోధికంగా సమావేశాలు వాయిదా పడే అవకాశాల్ని మెరుగుపరుస్తూ ప్రభుత్వం నెత్తిన పాలు పోస్తోంది.ఈ సారి తెరాస తీరు ప్రత్యేకం. తెరాస అధినేత ప్రత్యేక విమానంలో కోల్ కతా వెళ్లి మమతా బెనర్జీని కలిసి బీజేపీ,కాంగ్రెస్ వ్యతిరేక కూటమి ఏర్పాటుపై చర్చలు జరిపారు. వారి ఎంపీలు అదే బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పార్లమెంటులో రావాల్సిన అవిశ్వాస తీర్మానం రాకుండా పోయేందుకు పరోక్షంగా దోహద పడ్డారు..వెల్ లో గందరగోళం వల్ల స్పీకర్ వాయిదా వేస్తా రని తెలిసీ. నిజంగానే బీజేపీని నిలదియ్యడమే తెరాస లక్ష్యమైతే అవిశ్వాస తీర్మానం పై చర్చ కన్నా మంచి అవకాశం ఎక్కడ దొరుకుతుంది? ఆ తీర్మానం కోసం పట్టుపట్టిన ఆంధ్రప్రదేశ్ పార్టీలు గానీ,ఆ తీర్మానం వస్తే తగిన జవాబుకి సిద్ధమంటున్న అధికార పార్టీ గానీ తమల్ని సంప్రదించినా,సంప్రదించకపోయినా వారు ఆ దిశగా ప్రయత్నించాల్సింది.అప్పుడు తెరాస అధినేత ప్రయత్నాలకు విశ్వసనీయత దక్కేది.ఎవరి ప్రయోజనాలు నెరవేరడం ఎలా ఉన్నా ప్రజాప్రయోజనాలు మాత్రం దారుణంగా వంచింపబడుతున్నాయి పార్లమెంటు వాయిదాలతో.

వాడిపోతున్న 'కమలం'

- త్రిపుర వ్యూహాలు దేశంలో అమలు చేసే యత్నం
- వరుస ఉప ఎన్నికలలో ఓటమి చవిచూస్తున్న కమలనాథులు
- సొంతరాష్ట్రాలలో పరాజయం పెద్ద చెంపబెట్టే
- అయినా అరచేతి వైకుంఠం చూపేందుకు నేతలు సిద్ధం
- ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు దిశగా విపక్షాల యత్నాలు



రాజశేఖర్ ఎల్, ఒంగోలు

త్రిపురలోజరిగిన ఒక బహిరంగ మీటింగులో బిజెపి రాజకీయ కురువృద్ధుడు, 1942లోనే అంటే ప్రధాని మోడి పుట్టటానికన్నా ముందే ఆర్.యస్.యస్‌లో చేరిన అద్వాని లేచి నుంచొని ప్రధానికి నమస్కారం చేసిన సందర్భంలో ప్రధాని మోడి ప్రతిస్పందన తీరు సామాజికమాధ్యమాలలోనెటిజన్ల చేత తీవ్ర విమర్శలు ఎదుర్కొంటొంది.త్రిపురలో బిజెపి విజయం సాధించినా, గుజరాత్ మొదలు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్ బై ఎలక్షన్‌ల వరకు ఇలా వరుస పరి ణామాలను పరిశీలిస్తే బిజెపి ప్రతిష్ట దేశవ్యాప్తంగా మసక బారుతుందన్న వాదన బలపడుతోంది.2014లో బిజెపి అఖండ విజయంలో ముఖ్య పాత్ర పోషించిన ఉత్తరప్రదేశ్ లో సాక్ష్యాత్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గోరఖ్‌పూర్ లోక్‌సభ స్థానం, ఉప ముఖ్య మంత్రికేశవ్ ప్రసాద్ మౌర్య కు చెందిన ఫుల్పూర్ లోక్ సభ స్థానంరెండూ కోల్పోవటం బిజెపికి ఖచ్చితంగా పెద్ద దెబ్బ, అలానేప్రజలలో బిజెపి మీద ఉన్న వ్యతిరేకతనుకూడా ఇది తేటతెల్లం చేస్తోంది. రాజస్థాన్ పరాజయం రానున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు,2019 ఎలక్ష న్‌లకు వర్తించదనిఆనాడు బిజెపి సమర్ధించుకున్నా, 2014లో విజయానికి కారణమైన ఉత్తరప్రదేశ్, బీహార్ లలో నేడు పరాజయం పాలవటం మాత్రం మింగుడు పడని,ఏమాత్రం సమర్ధించుకోలేని అంశం.దేశ వ్యాప్తంగా ఓటరు నాడి మారుతోంది అని, బిజెపి వ్యతిరేకత పెరుగుతుందని అర్థమవుతుంది.

లక్ష కోట్ల నల్లధనం వెలికి తీస్తామన్న బిజెపి మీద గంపెడు ఆశలు పెట్టుకొని, అలానే డీమోనిటైజేషన్ సందర్భంలో తనకు ఎదురైన పెద్ద పెద్ద ఇబ్బందులను, ప్రాణ నష్టాన్ని కూడా సానుకూల దృక్పదంతో తీసుకొని మోడి ప్రభుత్వం మన కు తప్పకుండా ఏదో చేస్తుందన ఆశతోఉన్న భారతీయ ఓటరు తన మనసు మార్చుకుంటున్నాడనటానికి జరుగుతున్న పరిణామాలే నిదర్శ నం.2014లో బిజెపికి బ్రహ్మరథం పట్టిన ఉత్తరపదేశ్ ఓటరుబిజెపి తమకు చూపింది స్వర్గ మో, వైకుంఠమో కాదని, త్రిశంఖు స్వర్గం, అరచేతిలో వైకుంఠం మాత్రమేనని భావించాడో ఏమో ఏకంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి నియోజక వర్గా లలోనే బిజెపి ఖంగుతిని, ఉలిక్కిపడేలా చేశాడు. సాధారణంగా రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆశించె నిధు లు త్వరితగతిన వచ్చే అవకాశం ఉండటం వలన ఆ రాష్ట్ర అభివృద్ధికి సంబం ధించిన పనులు వేగంగా పూర్తి చేసే అవకాశం ఉంటుంది.తద్వారాప్రజలకు మేలుతో పాటు, ప్రభుత్వానికి కూడా మరింతగా ప్రజాభిమానాన్ని చూరగొనే ఆస్కారం ఉంటుంది.బిజెపి పాలిత రాష్ట్రాలకు, ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకూ ఖచ్చితంగా ఈ తేడా ఉంటుంది.కాని ఉత్తరప్రదేశ్ లో ప్రభుత్వం అందులో విఫలమైనట్లు ఓటరు భావించాడో ఏమో, ఫలితాలు దిమ్మ దిరిగేలా ఇచ్చాడు.మోడి-అమిత్ షాల ద్వయం పార్టీలో సీనియర్లకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవటమే కాకుండా, మిత్ర పక్షాలతో నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తున్నారన్న విమర్శలూ లేకపోలేదు.

ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు దిశగా తొలి అడుగు, తెలంగాణా సి.యం. కెసిఆర్-బెంగాల్దీదీ,సి.యం. మమత బెనర్జీల భేటీతో ప్రారంభమైంది.మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీ రానున్న ఎలక్షన్లలో బిజెపి ఓటమి లక్ష్యంగా 20 ప్రతిపక్ష పార్టీలతో రెండోసారి భేటీ అయి,యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు దిశగా వడి వడిగా అడుగులు వేస్తోంది.ఇంకో ప్రక్క ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నా యుడు ఒకప్పుడు కేంద్రంలో కీలక పాత్ర పోషించి తన సత్తా నిరూపించుకున్న నేపద్యంలో, బిజెపి నుంచి బయటకు వచ్చిన తరువాతజాతీయ రాజకీయాలలో టిడిపి కార్యాచరణ ఎలాఉండబోతోందో అన్న ఉత్కంఠత కొనసాగుతోం ది.వీటికి తోడు బిజెపితో విసుగు చెందిన ఇతర పార్టీలు కూడా దేశ వ్యాప్తంగా ఇప్పుడిప్పుడే ఒకటొకటిగా బయటకు వస్తున్నాయి. అయితే రానున్న 2019 ఎన్నికలలో బిజెపి ని ఓడించటం అసాధ్యం కాకపోవచ్చు కానీ, అంత సులభం మాత్రం కాదు.

ఇందుకు ఒక ప్రధాన కారణం ఉంది.ఒక విధ్యార్థి సంవత్సరం పొడవునా ఎంత బాగా చదివినా, సంవత్సరం ఆఖర్లో వచ్చే పరీక్షలలో అతను ఎంత బాగా వ్రాయగలడో, దాని మీదే అతనికి వచ్చే మార్కులు, తద్వారా అతని భవిత ఆధారపడి ఉంటాయి. పూర్తిగా చదవని విధ్యార్థి కూడా పరీక్షలలో మెళుకువలు పాటించి, బాగా చదివిన విధ్యార్థి కన్నా మంచి మార్కులు సాధించే అవకాశమూ లేకపోలేదు.సరిగ్గా ఇదే తేడా బిజెపికి, బిజెపి యేతర పార్టీలకూ వర్తిస్తుంది.ఓటరు మహాశేయుడు పెట్టే ఎలక్షన్ అనే పరీక్షలో నెగ్గాలంటే ఎంచేయాలో, పరీక్షలు ఎలా వ్రాయాలో మిగతా వారికన్నా బిజెపి కి బాగా తెలుసు.అయితే, స్వతంత్ర భారత చరిత్రలో అఖండ విజయంతో గెలిచిన ఎన్నో పార్టీలు, పిదప ప్రజల అభిమానాని చూరగొనని పక్షంలో తదుపరి ఎన్నికలలో ఘోర పరాజయం చవిచూసిన సంధర్భాలు ఎన్నో ఉన్నాయి.

ఏది ఏమైనా దేశ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులు, రాజకీయ సమీకరణాలను బట్టి2019లో బిజెపియేతర ప్రభుత్వం రావాలని కోరుకొనే వారి సంఖ్య దేశ వ్యాప్తంగా పెరుగుతోందనే విషయం, అలానేబిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని ప్రస్ఫుటమవుతోంది.



అమెరికా కొత్త చట్టంతో భారతీయ ఉద్యోగులకు ఎసరు


న్యూఢిల్లీ: అమెరికా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న కొత్త చట్టం లక్షలాది మంది భారతీయుల ఉద్యోగాలను ప్రశ్నార్థకం చేయనుంది. కాల్ సెంటర్ ఉద్యోగాలను ఔట్ సోర్సింగ్ కింద విదేశాలకు తరలిస్తున్న అమెరికన్ కంపెనీల జాబితా తయారు చేయాలని.. ఉద్యోగాలను ఔట్ సోర్సింగ్ చేయని కంపెనీలకు అమెరికా ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ఆ దేశ ప్రతినిధుల సభలో చట్టాన్ని ప్రతిపాదించారు. అంతేకాదు కాల్ సెంటర్ కంపెనీలు తాము సేవలు అందిస్తున్న ప్రదేశాన్ని వినియోగదారులకు తెలియజేయాలని.. అమెరికా బయట ఇతర దేశాల నుంచి అందిస్తున్న సేవలను స్వదేశంలోని సర్వీస్ ఏజెంట్ కు బదిలీ చేయాల్సిందిగా కోరే హక్కును కల్పించాలని అందులో స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదిత చట్టం ఆమోదం పొంది అమల్లోకి వస్తే.. అమెరికా నుంచి ఔట్ సోర్సింగ్ చేసే కాల్ సెంటర్ ఉద్యోగాలపై భారీగా ప్రభావం పడుతుంది. అమెరికాలోని ఓహియో సెనేటర్ షెరాడ్ బ్రౌన్ ఈ కొత్త చట్టాన్ని ప్రతిపాదించారు. అమెరికాలో పన్నుల నుంచి తప్పించుకునేందుకు చాలా కంపెనీలు కాల్ సెంటర్ ఉద్యోగాలను భారత్, మెక్సికో వంటి విదేశాలకు ఔట్ సోర్సింగ్ చేస్తున్నాయని ఆయన ప్రతినిధుల సభలో పేర్కొన్నారు. ఏ కంపెనీ అయినా వారి కస్టమర్ సర్వీస్ సిబ్బంది తోడ్పాటు లేకుండా తగిన విధంగా పనిచేయలేదని.. అలా కంపెనీల అభివృద్ధికి తోడ్పడిన అమెరికన్ల ఉద్యోగాలు విదేశాలకు తరలి వెళ్లకుండా చూడాలని వ్యాఖ్యానించారు.



20-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	33,818.22	ఆరంభం	10,051.55
గరిష్ఠం	34,067.24	గరిష్ఠం	10,153.30
కనిష్ఠం	33,731.63	కనిష్ఠం	10,049.05
ముగింపు	**32,996.76**	ముగింపు	**10,124.35**
మార్పు (పా)	73.64	మార్పు (పా)	30.10
మార్పు (శా)	0.28	మార్పు (శా)	0.30

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,583.97	+23.00	+0.22
S&P BSE SENSEX Next 50	32,788.98	+212.76	+0.65
S&P BSE 100	10,495.58	+29.92	+0.29
S&P BSE Bharat 22 Index	3,455.51	-7.48	-0.22

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RELINFRA	453.35	+29.05	+6.85
JINDALSTEL	233.60	+12.70	+5.75
MARICO	318.45	+16.55	+5.48
BALRAMCHIN	85.95	+4.45	+5.46
VAKRANGEE	272.90	+12.45	+4.78

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
GSPL	177.45	-9.20	-4.93
CENTRALBK	74.20	-3.05	-3.95
CANBK	254.15	-10.15	-3.84
SINTEX	19.70	-0.75	-3.67
MMTC	63.95	-2.20	-3.33

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
ICICIBANK	291.75	97.99	3346354
TATASTEEL	593.30	81.41	1376082
INFY	1162.10	80.20	692539
EDELWEISS	251.85	57.26	2238022
KOTAKBANK	1045.60	56.74	545392

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	65.0375	యూరో	79.7750
యన్	61.5000	పౌండ్	90.5582

జుకర్ బర్గ్ సంపదలో రూ. 31,800 కోట్లు ఆవిరి

- 5 కోట్ల మంది ఫేస్ బుక్ యూజర్ల సమాచారం చోరీ
- కేంబ్రిడ్జ్ అనలైటిక అనే ప్రకటనల కంపెనీ నిర్వాకం
- దీంతో పడిపోయిన ఫేస్ బుక్ షేరు

న్యూఢిల్లీ: 4.9 బిలియన్ డాలర్ల (మన కరెన్సీలో ఏకంగా రూ.31,800 కోట్లకు సమానం) మేర ఫేస్ బుక్ అధినేత మార్క్ జుకర్ బెర్గ్ సంపద హరించుకుపోయింది. ప్రకటనలకు సంబంధించిన డేటా సంస్థ కేంబ్రిడ్జ్ అనలైటిక్ కోట్లాది మంది ఫేస్ బుక్ యూజర్ల సమాచారాన్ని ఓ యాప్ సాయంతో అనుమతి లేకుండా చోరీ చేసిందని స్వయంగా ఫేస్ బుక్ ప్రకటించింది. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయానికి సహకారం అందించినది ఈ ప్రకటనల సంస్థే. ఏకంగా 5 కోట్ల మంది యూజర్ల సమాచారం కొట్టేసింది. దీంతో ఫేస్ బుక్ షేరు 7 శాతం పతనమై 172.56 డాలర్లకు పడిపోయింది. ఫలితంగా జుకర్ బెర్గ్ సంపద 70.4 బిలియన్ డాలర్లకు తగ్గింది.

సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ షేర్లు సోమవారం భారీగా నష్టపోయాయి. నాలుగేళ్లలో ఒకే రోజులో షేర్ విలువ అత్యధికంగా పడిపోయింది నిన్ననే. రాజకీయ ప్రయోజనాల కోసం ఫేస్‌బుక్ నుంచి దాదాపు 50మిలియన్ల మంది వినియోగదారుల సమాచారం లీకైందని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సంస్థ భారీగా నష్టాన్ని చవిచూసింది. వాల్‌స్ట్రీట్‌లో మార్చి 19న ఫేస్‌బుక్ షేరు విలువ 7శాతం పడిపోయింది. 2016లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచారం సమయంలో సుమారు



5కోట్ల మంది ఫేస్‌బుక్ వినియోగదారుల సమాచారాన్ని కేంబ్రిడ్జ్ అనలిటికా డేటా అనలిస్ట్ కంపెనీ అక్రమంగా ఉపయోగించుకుందని అమెరికా, బ్రిటన్ మీడియాల్లో వార్తలు రావడంతో ఫేస్‌బుక్ షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. ట్రంప్ ఎన్నికల ప్రచారం కోసం పనిచేసిన కన్సల్టెన్సీకి ఫేస్‌బుక్ వినియోగదారుల వివరాలు ఎలా లభించాయని ఫేస్‌బుక్ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్‌ను అమెరికా, యూరోపియన్ అధికారులు ప్రశ్నించనున్నారని వార్తలు రావడంతో కంపెనీ షేర్లు భారీగా నష్టపోయాయి. 2014 మార్చి తర్వాత ఒక్క రోజులో ఇంతగా నష్టోవడం ఇప్పుడే. 2014మార్చిలో ఒక్క రోజులో షేరు విలువ 10.8శాతం పడిపోయింది. డేటా అనలిస్ట్ కంపెనీ కేంబ్రిడ్జ్ అనలిటికా కొన్నేళ్ల క్రితం ఫేస్‌బుక్ యాప్ నుంచి సమాచారాన్ని తీసుకుంది. గత వారంలో ఫేస్‌బుక్ స్ట్రాటజిక్ కమ్యూనికేషన్ లాబరేటరీస్(ఎస్‌సీఎల్), ఫేస్‌బుక్‌కు చెందిన రాజకీయ సమాచార అనలిటిక్స్ సంస్థ కేంబ్రిడ్జ్ అనలిటిక్స్‌ను రద్దు చేసినట్లు ప్రకటించింది. రెండు కంపెనీలు 2015లో సేకరించిన వినియోగదారుల సమాచారాన్ని తొలగించడంలో విఫలమయ్యాయని, ఇది ఫేస్‌బుక్ నిబంధనలకు విరుద్ధమని సంస్థ వెల్లడించింది.

షేరిట్, విచాట్, యూసీ న్యూస్ సహా
40 యాప్స్ ప్రమాదకరం

- వినియోగించొద్దంటూ బలగాలకు ఆర్మీ హెచ్చరిక
- డేటా, జాతి భద్రతకు రిస్క్ ఉందని సందేహం
- ఇవన్నీ స్పైవేర్ లేదా హానికరమైనవని సూచన
- ఫోన్‌లో గేమ్స్ డౌన్‌లోడ్ చేసుకోకుండానే ఆడే అవకాశం
- గూగుల్ ప్లే ఇన్‌స్టంట్‌తో కొత్త సదుపాయం



న్యూఢిల్లీ: భారత ఆర్మీ తన జవాన్లను చైనా యాప్స్ వాడొద్దంటూ తాజాగా మరో హెచ్చరిక జారీ చేసింది. అడిషనల్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ పబ్లిక్ ఇంటర్ ఫేస్ ఏకంగా వాట్సాప్ అన్నది చైనా ఆర్మీ హ్యాకింగ్ టూల్ గా మారిందంటూ హెచ్చరించింది. విశ్వసనీయ సమాచారం మేరకు చైనా అభివృద్ధి చేసినవి లేదా చైనాతో అనుబంధం ఉన్నవి చాలా ఆండ్రాయిడ్/ఐవోఎస్ యాప్స్ స్పైవేర్ లేదా ఇతర హానికారకాలతో కూడినవి. వీటిని మా దళాలు వినియోగించడం డేటా సెక్యూరిటీ, జాతి భద్రత దృష్ట్యా ప్రమాదకరం అని ఆదేశాల్లో ఆర్మీ పేర్కొంది.

యాప్స్

వీబో, విచాట్, షేరిట్, యూసీ న్యూస్, యూసీ బ్రౌజర్, బ్యూటీ ప్లస్, న్యూస్ డాగ్, వివావీడియో క్యూయూ వీడియో ఐఎన్సీ, పార్లల్ స్పేస్, ఏపీయూఎస్ బ్రౌజర్, పర్ఫెక్ట్ కార్ప్, వైరస్ క్లీనర్, సీఎం బ్రౌజర్, ఎంఐ కమ్యూనిటీ, డీయూ రికార్డర్, వాల్ట్ హైడ్, యూకామ్ మేకప్, ఎంఐ స్టోర్, క్యాచే క్లీనర్ డీయూ యాప్స్ స్టూడియో, డీయూ బ్యాటరీ సేవర్, డీయూ క్లీనర్, డీయూ ప్రైవసీ, 360 సెక్యూరిటీ, డీయూ బ్రౌజర్, క్లీన్ మాస్టర్ చీతా మొబైల్, బైదు ట్రాన్సలేట్, బైదు మ్యాప్, వండర్ కెమెరా, ఈఎస్ ఫైల్ ఎక్స్ ప్లోరర్, ఫోటో వండర్, క్యూక్యూ ఇంటర్నేషనల్, క్యూక్యూ మ్యూజిక్, క్యూక్యూ ప్లేయర్, క్యూక్యూ మెయిల్, క్యూక్యూ న్యూస్ ఫీడ్, విసింక, క్యూక్యూ సెక్యూరిటీ సెంటర్, సెల్ఫీ సిటీ, మెయిల్ మాస్టర్, ఎంఐ వీడియో కాల్, క్యూక్యూ లాంచర్.

కాగా, మన స్మార్ట్ ఫోన్ లో గేమ్స్ ఆడుతూ ఉంటాం. అప్పుడప్పుడూ కొత్త గేమ్స్ డౌన్లోడ్ చేసుకుని, ఇన్ స్టాల్ చేసుకుని ఆడుకుంటుంటాం. అవి నచ్చకపోతే మళ్లీ అన్ ఇన్ స్టాల్ చేయాలి. ఇదంతా పెద్ద పని. దీనికితోడు తెలియని గేమ్స్ డౌన్లోడ్ చేసుకున్నప్పుడు ఫోన్ లో పర్మిషన్లు ఇవ్వడం వల్లన సెక్యూరిటీ సమస్య కూడా. ఈ సమస్యలకు చెక్ పెట్టేలా.. ఏదైనా గేమ్ ను ఇన్ స్టాల్ చేసుకోకుండానే, అసలు డౌన్లోడ్ చేసుకోకుండానే ఆడి చూసే అవకాశం అందుబాటులో రాబోతోంది. గూగుల్ ప్లే ఇన్ స్టంట్ పేరిట ఈ కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు గూగుల్ సంస్థ తెలిపింది. ఈ మేరకు అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో జరుగుతున్న గేమ్ డెవలపర్ కాన్ఫరెన్స్ లో వివరాలు వెల్లడించింది. గూగుల్ ప్లేలో రోజురోజుకూ పదుల సంఖ్యలో కొత్త కొత్త గేమ్స్ వచ్చి చేరుతున్నాయి. అయితే ఏ గేమ్ ఎలా ఉంటుందో తెలియదు. వాటికి సంబంధించిన వీడియోలను అందుబాటులో ఉంచినా.. మనం నేరుగా ఆడి చూసిన అనుభూతి ఉండదు. దాంతో డౌన్లోడ్ చేసి ఇన్ స్టాల్ చేసుకోక తప్పని పరిస్థితి. ఇలాంటి సమయంలో గూగుల్ ప్లే ఇన్ స్టంట్ ను ప్రవేశపెడుతోంది. ఇందులో ప్రతి గేమ్ కింద బటన్ ఉంటుందని.. దాని ద్వారా ఆ గేమ్ లో కొన్ని ప్రారంభ లెవల్స్ వరకు గేమ్ ఆడి చూడవచ్చని గూగుల్ సంస్థ తెలిపింది. ట్రయల్ బటన్ తో పాటు సదరు గేమ్ కు సంబంధించిన యూట్యూబ్ వీడియోలను, ఇతర సమాచారాన్ని తెలుసుకునేందుకు కొత్తగా ఆప్షన్ ను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నట్టు గూగుల్ సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం ఇది బీటా వెర్షన్ గా కొందరు డెవలపర్ల పరిశీలనలో ఉందని.. త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపింది.

ఎన్‌టీపీసి నుంచి రూ. 309 కోట్ల కాంట్రాక్ట్ దక్కించుకున్న జీఈ పవర్

న్యూఢిల్లీ: ప్రముఖ విద్యుత్ పరికరాల ఉత్పాదక సంస్థ జీఈ తాజాగా రూ. 309 కోట్ల విలువైన ఎన్‌టీపీసీ కాంట్రాక్టును దక్కించుకున్నట్లు వెల్లడించింది. దీనిలో భాగంగా జీఈ సంస్థ ఎన్‌టీపీసీకి సంబంధించిన ఫ్యూయల్ గ్యాస్ డెస్లుఫురిజేషన్(ఎఫ్‌జీడీ) సిస్టమ్‌ను ఏర్పాటుచేయనుంది. ఇది ఎన్‌టీపీసీ తెలంగాణలో చేపడుతున్న సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(ఎస్‌టీపీపీ). ఈ సందర్భంగా జీఈ పవర్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్రూ హెచ్ డెలియోన్ మాట్లాడుతూ మేము ఎన్‌టీపీసీ నుంచి భారీ ఆర్డర్ పొందినందుకు చాలా ఆనందంగా ఉన్నాం. దీనిలో భాగంగా లైమ్ స్టోన్ ఆధారిత ఓపెన్ స్ప్రే టవర్ టైప్ డిజైన్, అబ్సార్బర్ సిస్టం, స్లరీ ప్రిపరేషన్, డీవాటరింగ్ సిస్టం మొదలైనవి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అద్భుత అవకాశాలు కలిగిన డిజైనింగ్ కెరీర్



న్యూఢిల్లీ: విద్యార్థిదశలో కెరీర్ ఎంపిక చేసుకోవడం ఎంతో ముఖ్యమైన అంశం. అయితే డిజైనింగ్ ఫీల్డ్ ప్రస్తుతకాలంలో యువతకు అనేక అవకాశాలను అందిస్తోంది. ఈ నేపథ్యంలో వరల్డ్ యూనివర్శిటీ ఆఫ్ డిజైన్(డబ్ల్యుయూడి) అడ్మిషన్లకు ఆహ్వానం పలుకుతోంది. పోస్టు గ్రాడ్యుయేట్, డిప్లమో కోర్సులను అందిస్తున్నట్లు వెల్లడించింది. ఈ కోర్సుల్లో ప్రవేశం కోసం డిజైన్ అప్టిట్యూడ్ టెస్ట్(డీఎటీ) నిర్వహిస్తున్నట్లు వర్శిటీ తెలిపింది. తరువాత పర్సనల్ ఇంటర్వ్యూ కూడా ఉంటుందని తెలిపింది. పూర్తి వివరాల కోసం సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శించాలని వర్శిటీ అధికారులు తెలిపారు.

మార్కెట్లో నికా సరికొత్త ఉత్పత్తులు



న్యూఢిల్లీ: ప్రముఖ సౌందర్య ఉత్పత్తుల సంస్థ నికా తాజాగా హ్యాండీ క్రాఫ్టెడ్ స్నానం సబ్బులను ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ నూతన సబ్బుల శ్రేణిని సీజనల్స్‌కు అనుగుణంగా వినియోగించేలా రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఈ సోపుల శ్రేణి చర్మాన్ని మరింత కాంతివంతంగా చేస్తుందని నికా తెలిపింది. సహజ ఉత్పత్తులను వినియోగించి ఈ సబ్బులను రూపొందించినట్లు సంస్థ పేర్కొంది. చర్మానికి హానికారకం కాని రసాయనాలు ఈ సబ్బుల ఉత్పత్తిలో వినియోగించినట్లు తెలిపింది.

రోజర్ డుబిస్‌తో వెల్వెట్ కేవియర్ డీల్



హైదరాబాద్: ప్రముఖ ఫ్యాషన్ ఉత్పత్తుల సంస్థ వెల్వెట్ కేవియర్ తాజాగా మరో ప్రముఖ వాచీల ఉత్పత్తుల సంస్థ రోగర్ డుబిస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో ఇరు సంస్థల ఉత్పత్తులు మరింత ఆధునికతను సంతరించుకోనున్నాయి. కాగా రోగర్ డుబిస్ ఉత్పత్తు రూపకల్పనలో అత్యుత్తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తుంటుంది. అలాగే వినియోగదారుల అభిరుచులకు, నాణ్యతతో కూడిన ఉత్పత్తులకు ప్రాధాన్యతనిస్తుంటుంది. దీనికితోడు సంస్థకు దశాబ్దాల అనుభవం కూడా ఉంది. అలాగే వెల్వెట్ కేవియర్ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఫ్యాషన్ ఉత్పత్తులను రూపొందిస్తుంది. ఈ తాజా భాగస్వామ్యంతో ఇరు సంస్థలకు ఒకే వేదిక ఏర్పడటంతో వినియోగదారులకు మరింత అత్యుత్తమ సేవలు అందనున్నాయని ఇరు సంస్థలు ప్రకటించాయి.

ఇంజినీరింగ్ విద్యార్థులకు వెర్‌టెక్స్ ప్రతిభా పరీక్ష

హైదరాబాద్: వెర్‌టెక్స్ అనేది ఒక అంతర్ కళాశాలల జాతీయస్థాయి సాంకేతిక పరీక్ష. దీనిలో రోబోటిక్స్, ఎలక్ట్రిక్ కార్ట్ ఛాలెంజ్, పాకెట్ బైక్ రేసింగ్, అండ్రాయిడ్ యాప్స్, పజిల్ చాంప్ లాంటి 20కి పైగా సాంకేతికపరమైన పోటీలు ఉంటాయి. విద్యార్థులకు బహుమతిగా అందించే నగదు లక్షల్లో ఉంటుంది. గతంలో నిర్వహించిన వెర్‌టెక్స్ ఈవెంట్‌లో 2500 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 200 కళాశాలలు పాలుపంచుకున్నాయి. ఏరోనాటికల్ ఇంజినీరింగ్, ఆటో మొబైల్, సివిల్ ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రనిక్స్ కమ్యూనికేషన్ విభాగాల్లో సరికొత్త ప్రమాణాలు సృష్టించేందుకే ఈ పోటీలను ఎంవిజె కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో నిర్వహిస్తున్నారు. వెర్‌టెక్స్ 8.0లో పాల్గొన్న వారి సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసేందుకు పలు రౌండ్లలో పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

భారత్‌కు వచ్చే పరిస్థితుల్లో లేను

- చట్టాలను ఎదుర్కోలేను
- నీరవ్ మోదీ సమాధానం
- ప్రాథమిక హక్కును వినియోగించుకోలేను
- నా కార్యాలయ సర్వర్లను స్వాధీనం చేసుకున్నారు
- దర్యాప్తునకు అవసరమైన సమాచారం ఇచ్చి సమర్థించుకోలేని పరిస్థితి
- సీబీఐ సమన్లకు స్పందించిన వజ్రాల వ్యాపారి



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకుకు ఏకంగా రూ.13,000 కోట్లకు పైగా టోపీ పెట్టి విదేశాలకు పరారైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ స్వదేశానికి వచ్చి విచారణను ఎదుర్కోలేనంటూ సీబీఐ పంపిన డిజిటల్ సమన్లకు సమాధానం ఇచ్చారు. సీబీఐ, ఈడీ తన ఆస్తులను, పత్రాలను స్వాధీనం చేసుకోవడం ద్వారా దర్యాప్తునకు అవసరమైన సమాచారం అందించలేని అచేతనుడిగా తనను మార్చేశాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. నా కార్యాలయంలోని సర్వర్లను సీబీఐ స్వాధీనం చేసుకున్న విషయం మీకు తెలుసు. దీంతో చట్టప్రకారం నన్ను నేను సమర్థించుకునేందుకు వీలుగా నా ప్రాథమిక హక్కును సరిగ్గా వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఏ సమాచారం అందించలేని వికలుడిగా మారిపోయాను అని తన సమాధానంలో మోదీ పేర్కొన్నారు.

భారత్ కు తిరిగి రావడానికి తిరస్కరిస్తూ తన భద్రత, పారదర్శక దర్యాప్తు నిర్వహించే విషయంలో తాను లేవనెత్తిన ప్రశ్నలకు సీబీఐ ఇంత వరకు సమాధానమే ఇవ్వని విషయాన్ని గుర్తు చేశారు.

జీ తెలుగులో మరోమారు సరిగమప


హైదరాబాద్: ఏపీ, తెలంగాణల్లో అగ్రగామి వినోదాత్మక చానల్‌గా పేరొందిన జీ తెలుగు మరోమారా సంగీత ప్రియులకు అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ చానల్‌లో గతంలో ప్రసారమై అమిత ఆదరణపొందిన సారెగమపాను తదుపరి సీజన్‌ను ప్రారంభించనున్నట్లు జీ తెలుగు తెలిపింది. ఇందు కోసం మార్చి 14 నుంచి ఎంపిక ప్రక్రియ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సంగీతంపై అవగాహ ఉండి, పాడటం వచ్చినవారెవరైనా 15 నుంచ 60 సంవత్సరాల మధ్యవయసు కలిగినవారు ఈ ఎంపికలకు హాజరుకావచ్చని చానల్ తెలిపింది. 16 మంది జ్యూరీ సభ్యులు ప్రతిభావంతులను వెలికితీస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉబర్ ఈట్స్ కొత్త రుచులు

ముంబై: ప్రముఖ చెఫ్ జోజెఫ్ యూసెఫ్ భాగస్వామ్యంతో ఉబర్ ఈట్స్ వినియోగదారులకు నూతన రుచులను పరిచయం చేస్తోంది. వీటిలో క్రీమీ పాస్తా, జింజిర్ చాయ్, చాక్లెట్ స్వాదిష్ మొదలైనవి ఉన్నాయి. ఇంటర్నేషనల్ డే ఆఫ్ హ్యాపీనెస్ సందర్భంగా ఉబర్ 10 రకాల ప్రత్యేక ఆహారాలను వినియోగదారులకు అందిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హైదరాబాదీయులక అత్యంత ఇష్టమైన చాక్లెట్ ఐస్‌క్రీం, ఫిష్ జోల్‌థాలీ, బటర్‌మిల్క్, చికెన్ పాప్ కార్న్, చీజ్ నగెట్స్ అందించనున్నట్లు వెల్లడించింది. గ్రీన్ ఫుడ్స్, న్యూట్రిషియస్ ఫుడ్స్, చికెన్, రెడ్ మీట్, చాక్లెట్, పీనట్స్‌తో కూడినా ఆహారాలను అందించేందుకు ఉబర్ ఈట్ సకల సన్నాహాలు చేసింది.


కొత్త ఇళ్లు కొనేవారేరి?

- దేశ వ్యాప్తంగా యజమానుల కోసం ఎదురుచూస్తున్న 4.4 లక్షల ఇళ్లు
- హైదరాబాద్ లో ఖాళీగా 28 వేల యూనిట్లు
- ముంబైలో 86 వేల యూనిట్లు ఖాళీ
- ఢిల్లీలో అత్యధికంగా 1.50 లక్షల నూతన గృహాలు ఖాళీ



న్యూఢిల్లీ: దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో గత సంవత్సరం ఆఖరి వరకూ 4.4 లక్షల గృహాలు అమ్ముడుపోకుండా ఉండిపోయాయి. జీఎస్టీ, నోట్ల రద్దు ప్రభావం వల్లనే నిర్మాణరంగం కుదేలైందని ప్రాపర్టీ కన్సల్టెంట్ సంస్థలు అంచనా వేశాయి. ఒక్క దేశరాజధానిలోని ఎన్సీఆర్ ప్రాంతంలోనే 1.50 లక్షలకు పైగా ఫ్లాట్లు విక్రయానికి సిద్ధంగా ఉన్నా, వాటిని కొనుగోలు చేసే వారు లేరని నిర్మాణ రంగంలో సేవలను అందిస్తున్న జేఎల్ఎల్ ఇండియా వెల్లడించింది. అధిక సంఖ్యలో ఫ్లాట్లు కొనుగోలు దారులు లేక ఖాళీగా పడి ఉండటంతో ధరలు స్థిరంగా ఉన్నాయని జేఎల్ఎల్ తెలిపింది. సంస్థ నిర్వహించిన సర్వే ఫలితాలను వెల్లడిస్తూ, ఢిల్లీ, చెన్నై, పుణె, బెంగళూరు, కోల్ కతా, హైదరాబాద్ నగరాల్లో ఖాళీ నివాస గృహాల సంఖ్య పెరుగుతోందని తెలిపింది. చెన్నైలో పరిస్థితి మరింత దారుణంగా ఉందని, నిర్మాణం పూర్తి చేసుకున్న ఫ్లాట్లను సైతం సొంతం చేసుకునేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి నెలకొందని తెలిపింది. కోల్ కతాలో 26 వేల యూనిట్లు మిగిలిపోగా, హైదరాబాద్ లో 28 వేల యూనిట్లు, పుణెలో 36 వేల యూనిట్లు ముంబైలో 86 వేల యూనిట్లు, బెంగళూరులో 70 వేల యూనిట్లు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపింది. ఈ సంవత్సరం రెండో అర్ధ భాగం నుంచి వీటి కొనుగోలుకు ప్రజలు ప్రయత్నించవచ్చని, అప్పుడు ధరలు క్రమంగా పుంజుకునే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నట్టు తెలిపింది.

ఇక పెట్రోల్, డీజిల్ డోర్ డెలివరీ: ఐఓసీ



న్యూడిల్లీ: ప్రభుత్వ రంగ చమురు దిగ్గజం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మరో వినూత్న సేవను ప్రారంభించింది. ఇంటి వద్దే ఇంధనాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తన అధికారిక ట్విట్టర్ లో వెల్లడించింది. ఇకపై పెట్రోలు, డీజిల్ ను ఇంటి వద్దే అందిస్తామని పేర్కొంది. పెట్రోలు బంకులకు దూరంగా ఉండే ప్రాంతాలతో పాటు గ్రామాలకు ఈ నూతన సేవలు ఉపయుక్తకరంగా ఉంటాయని తెలిపింది. కాగా, ఇంటివద్దే అందించే పెట్రో ఉత్పత్తులపై మరిన్ని వివరాలు, విధివిధానాలు తెలియాల్సి వుంది. సాధారణ ధరకే పెట్రోల్ ఇస్తారా? సేవా చార్జీలు వసూలు చేస్తారా? డెలివరీ చార్జ్ ఎంతుంటుంది? ఎప్పటి నుంచి ఈ సర్వీస్ మొదలవుతుంది? తదితర విషయాలపై ఐఓసీ స్పష్టత ఇవ్వాల్సి వుంది.

విక్రేతలను నష్టపరుస్తున్న ఫ్లిప్‌కార్ట్ కొత్త పాలసీ?

- డిస్కౌంట్ల భారం నెత్తినేసుకోవాలంటూ సెల్లర్లను కోరుతున్న సంస్థ
- డిస్కౌంట్ల భారం వదిలించుకునే యత్నం
- 60 శాతం భరించాలని సెల్లర్లను కోరిన సంస్థ
- 40 శాతం తాను భరిస్తానని ప్రతిపాదన



న్యూడిల్లీ: తరచూ భారీ సేల్స్ మేళాలు నిర్వహిస్తూ కస్టమర్లకు గాలం వేసేందుకు ఈ కామర్స్ సంస్థలు ఫ్లిప్ కార్ట్, అమేజాన్, పేటీఎం మాల్ ప్రయత్నిస్తున్న విషయం కళ్లకు కడుతోంది. ఆన్ లైన్ షాపింగ్ లో తగ్గింపు ధరలపై వస్తేనే కస్టమర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. లేదంటే ఆఫ్ లైన్ షాపింగ్ వైపే మొగ్గు చూపే పరిస్థితి ఉంది. అయితే, ఇన్నాళ్లు భారీ డిస్కౌంట్ల భారాన్ని ఫ్లిప్ కార్ట్ స్వయంగా భరించి తన మార్కెట్ ప్లేస్ లో వస్తువులను అమ్మకానికి పెట్టిన వారికి వారు చెప్పిన ధర చెల్లించేది. కానీ, ఇప్పుడు ఆ తగ్గింపు భారాన్ని పంచుకోవాలని ఫ్లిప్ కార్ట్ కోరడంతో సెల్లర్లకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఈ మేరకు ఇటీవల సెల్లర్లకు ఫ్లిప్ కార్ట్ నుంచి సమాచారం అందింది. నిజానికి ఇంత కాలం ఫ్లిప్ కార్ట్, అమేజాన్ ఎప్పటికప్పుడు తాజా నిధులను సమీకరించడం ద్వారా ప్రచారం, డిస్కౌంట్ల పేరిట మంచినీళ్లలా వాటిని ఖర్చు చేశాయి.

దీని ద్వారా అవి అగ్ర స్థాయి కంపెనీలుగా అవతరించాయి. అయినప్పటికీ భారీ తగ్గింపులు లేకుండా విక్రయాలు సాగించలేని పరిస్థితి నెలకొనడంతో ఆ భారాన్ని తగ్గించుకోవడమెలాగన్న దానిపై దృష్టి పెట్టాయి. ఈ నేపథ్యంలో తగ్గింపు మొత్తంలో 60 శాతాన్ని మీరు భరించండి. మిగిలిన 40 శాతాన్ని మేం భరిస్తాం అంటూ ఫ్లిప్ కార్ట్ సెల్లర్లను కోరడం గమనార్హం.


అర్హత కలిగిన కుటుంబాలకు ఆహారభద్రతకార్డు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అర్హత కలిగిన కుటుంబాలకు ఆహార భద్రత కార్డులను అందించాలని తెలంగాణ ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. చౌకధరలకు ధరలకు లభించే నిత్యావసర సరకులకు కావల్సిన ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు)ల కోసం దారిద్ర్యరేఖకు దిగువనున్న అనేక కుటుంబాల నిరీక్షణకు ఇక తెరపడనుంది .ఈ మేరకు పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి మీ సేవ కేంద్రాల్లో నిర్దేశిత ధృవపత్రాలు, ఇతర్రతా వివరాలతో కూడిన దరఖాస్తును రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. సాంకేతిక, ఇతరాత్ర కారణాలతో కొంత కాలంగా ఆహార భద్రత కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోయిన విషయం తెలిసిందేనని వెల్లడించింది. వివిధ కారణాల వల్ల గతంలో ఆహార భద్రత కార్డులు పొందని కుటుంబాలు, అదే విధంగా కొత్తగా పెళ్లయిన దంపతులు ఆహార భద్రత కార్డుల ను పొందవచ్చునని తెలిపింది. ఆహారభద్రత కార్డుల కోసం ప్రస్తుత చిరునామా వివరాలు, దరఖాస్తుదారుని గుర్తింపు కార్డు ఓటరు / డ్రైవింగ్ లైసెన్స్ / ఆధార్ కార్డులలో ఏదో ఒకటి అందజేయాలని సూచించింది. కుటుంబ యజమాని పాస్‌పోర్టు సైజ్ పోటో తప్పని సరిగా పేర్కొన్న పౌరసరఫరాలశాఖ అధికారులు, కుటుంబ యజమాని వయస్సు ధ్రువీకరణపత్రం లేదా పాఠశాలలో చదివినప్పటి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం జతపర్చాలని పేర్కొంది. కుటుంబ యజమాని సంవత్సర ఆదాయం, వృత్తి వివరాలను దరఖాస్తులో పొందుపర్చాలని స్పష్టం చేసింది.

గ్రామీణ ప్రాంతం వారి ఆదాయం రూ. ఒక లక్ష 60వేలు, పట్టణ ప్రాంత ప్రజల ఆదాయం రూ.2లక్షలకు మించరాదని తెలిపింది. సమీపంలోని మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తుతో పాటు పైన పేర్కొన్న ధృవపత్రాలను, ఇతరాలను సమర్పించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న వెల్లడించింది. దరఖాస్తుల కుటుంబ సభ్యుల వివరాలను పొందుపర్చాలని, నిర్ణీత గడువు లోగా వచ్చిన దరఖాస్తులను స్థానిక రెవెన్యూ అధికారులు పరిశీలించి నిబంధనలకు లోబడి అర్హత కలిగిన కుటుంబాలకు కొత్తగా ఆహార భద్రత కార్డులను జారీ చేస్తారని వివరించింది.

దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పంటపెట్టుబడి పథకం అమలు

- ఎకరాకు నాలుగువేలు - రెండు పంటలకు సహాయం
- బడ్జెట్‌లో 12 వేల కోట్లు కేటాయింపు
- 12 లక్షలతో రైతు వేదిక భవనాలు నిర్మిస్తాం
- వ్యవసాయశాఖమంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పంట పెట్టుబడి పథకం కింద రైతులందరికీ ఎకరానికి రూ. 4 వేల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని చెప్పారు. తెలంగాణ రైతులకు ఇది గొప్ప వరమని ఆయన పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా పంట పెట్టుబడి పథకంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పోచారం సమాధానం చెప్పారు. వానకాలం పంటకు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి, యాసంగి పంటకు నవంబర్ నుంచి పంట పెట్టుబడి సాయం చేస్తామని మంత్రి ప్రకటించారు. ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా రైతులకు చెక్కుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ పథకం కోసం బడ్జెట్‌లో రూ. 12 వేల కోట్లు ప్రతిపాదించడం జరిగిందన్నారు. వానకాలం పంట నుంచి ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 72 లక్షల 13 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుందని పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలోనే కాదు ప్రపంచంలో కూడా ఎక్కడా కూడా ఈ పథకం అమలులో లేదన్నారు. రైతు వద్ద శిస్తు వసూలు చేయకుండా పంట పెట్టుబడి పథకం అమలు చేస్తున్నామన్నారు. ఇది తెలంగాణ రైతాంగానికి గొప్ప వరమన్న ఆయన, ఆత్మగౌరవంతో రైతులు బతకాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు. పార్ట్ ఏ కింద ఒక కోటి 12 లక్షల ఎకరాల భూమిని గుర్తించామని తెలిపారు. ఆరు బ్యాంకుల ద్వారా పంటసహాయం చెక్కులను పంపిణీ చేస్తామన్నారు. శనగ, చెరుకు పంటకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. రెండో పంటలకు కూడా పంట పెట్టుబడి కింద సాయం చేస్తామని మంత్రి తెలిపారు. కౌలు రైతులకు ఈ పథకం వర్తించదు అని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ ప్రశంసించారని సభలోని సభ్యులను మంత్రి పోచారం కోరారు. రాష్ట్రంలో రైతులకు అన్ని విధాలా అండగా ఉండటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ క్రమంలోనే రైతుల కోసం రైతు వేదికల భవనాలను నిర్మిస్తున్నామని శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతీ క్లస్టర్‌లో రైతు వేదికలు నిర్మిస్తామన్నారు. రైతు వేదికల భవనాల కోసం రూ. 300 కోట్లు కేటాయించామని తెలిపారు. 2,638 రైతు వేదికల భవనాలను నిర్మిస్తున్నామన్న ఆయన, . ఒక్కో రైతు వేదిక భవనం నిర్మాణానికి రూ. 12 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. 200 నుంచి 300 మంది రైతులు కూర్చోనేలా భవనాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఈ భవనాల్లోనే ఏఈవోల ఆఫీసులు ఉండే విధంగా నిర్మాణం చేపడుతామన్నారు. గ్రామంలోనే కాకుండా గ్రామం బయట కూడా ఈ భవనాలను నిర్మించుకోవచ్చు అని సూచించారు. ఇప్పటి వరకు 711 స్థలాలు గుర్తించడం జరిగిందన్నారు. స్థలాల ఎంపిక కొనసాగుతోందన్న ఆయన, ఈ భవనాలను ఎంత తొందర పూర్తి చేసుకుంటే అంత త్వరగా రైతులకు లాభం కలుగుతుందని మంత్రి పోచారం అన్నారు.

పద్మవిభూషణ్ అందుకున్న ఇళయరాజా

న్యూఢిల్లీ: రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంగీత సామ్రాట్ ఇళయ రాజా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మవిభూషణ్ అవార్డు అందుకున్నారు. తెలుగుతేజం టెన్నిస్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ పద్మశ్రీ అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది ముగ్గురికి పద్మవిభూషణ్, తొమ్మిది మందికి పద్మభూషణ్, 72 మందికి పద్మశ్రీ అవార్డులు ఇవ్వనున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవాళ 41 మందికి పద్మ పురస్కారాలను ప్రదానం చేశారు. మిగిలిన వారికి ఏప్రిల్ 2న జరిగే కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, ప్రజాసేవ, వాణిజ్యం, పరిశ్రమలు తదితర రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ పురస్కారాలను అందిస్తారు. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, భాజపా అగ్రనేత ఎల్‌కే అద్వాణీ, శరద్ పవార్, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు.

శశికళ భర్త నటరాజన్ కన్నుమూత

చెన్నై: గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వీకే శశికళ భర్త ఎం.నటరాజన్ (73) సోమవారం అర్ధరాత్రి దాటాక కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న ఆయన గత అక్టోబరులో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకున్నారు. మార్చి 16న అనారోగ్యంతో చెన్నైలోని గ్లోబల్ ఆసుపత్రిలో చేరిన ఆయన పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన ప్రాణాలను కాపాడేందుకు చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయని గ్లోబల్ హెల్త్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ షణ్ముగ ప్రియన్ తెలిపారు. శశికళను వివాహం చేసుకోవడానికి ముందు నటరాజన్ పీఆర్వోగా పనిచేశారు. విద్యార్థిగా ఉన్నప్పుడు హిందీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు. జయలలితకు రాజకీయ సలహాదారుగానూ పనిచేశారు. భర్త నటరాజన్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలియడంతో శశికళ సోమవారం పెరోల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అంతలోనే ఆయన మరణవార్తతో కన్నీటి పర్యంతమయ్యారు. కాగా, ప్రస్తుతం పరప్పన అగ్రహార జైల్లో ఆదాయానికి మించిన ఆస్తులు కలిగున్నారన్న కేసులో జైలు శిక్షను అనుభవిస్తున్న వీకే శశికళకు పెరోల్ మంజూరైంది. శశికళ భర్త నటరాజన్ గత రాత్ర చెన్నై అపోలో ఆసుపత్రిలో కన్నుమూయగా, తనకు పెరోల్ ఇవ్వాలని శశికళ దాఖలు చేసిన పిటిషన్ ను మానవతాదృాఎక్పథంతో పరిశీలించిన న్యాయమూర్తి పెరోల్ మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. నేటి సాయంత్రం 4 గంటలకు ఆమె జైలు నుంచి బయటకు వస్తుందని, ఆపై నేరుగా చెన్నై చేరుకుంటారని, రేపు తంజావూరులో జరిగే భర్త నటరాజన్ అంత్యక్రియల్లో పాల్గొంటారని తెలుస్తోంది. కాగా, ఆమెకు ఎన్ని రోజుల పెరోల్ మంజూరయిందన్న విషయంపై స్పష్టత రాలేదు. న్యాయమూర్తి ఆదేశాలను కాగితాల రూపంలో కోర్టు నుంచి తీసుకెళ్లి జైలు అధికారులకు అందించి, లాంఛనాలు పూర్తి చేసేందుకు మధ్యాహ్నం వరకూ సమయం పట్టవచ్చని శశికళ తరఫు న్యాయవాదులు వెల్లడించారు.

టీఆర్ఎస్ భవన్‌లో మాక్ పోలింగ్

హైదరాబాద్ : రాజ్యసభ ఎన్నికలపై తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ శాసనసభ్యులకుమాక్ పోలింగ్ నిర్వహించారు. మాక్ పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్యేలను మూడు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూపుకు ఇద్దరు మంత్రులను ఇంచార్జులుగా నియమించారు. ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓటును మాత్రమే వినియోగించుకోవాలని ఎమ్మెల్యేలకు సూచించారు. సభలో టీఆర్ఎస్‌కు 90 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఏడుగురు సభ్యులున్న ఎంఐఎం పార్టీ టీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తుంది. టీఆర్ఎస్ అభ్యర్థులుగా జోగినపల్లి సంతోష్ కుమార్, బండా ప్రకాశ్ ముదిరాజ్, బడుగుల లింగయ్య యాదవ్ పోటీ చేస్తున్న విషయం విదితమే. ఈ నెల 23న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, తెలంగాణ భవన్‌నుంచే సభ్యులంతా కలిసి వెళ్లాలని నిర్ణయించారు. రాజ్యసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు ఎలాంటి పొరపాట్లు చేయకుండా అధికార పార్టీ కసరత్తు చేస్తోంది. తమకు ఉన్న మెజారిటీ ప్రకారం మూడు స్థానాలు తమకే దక్కే అవకాశం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పోటీకి నిలపడంతో ఎన్నిక అనివార్యమైంది.

సింగరేణి కారుణ్య నియామకాలకు లైన్‌క్లియర్

హర్షాతిరేకాన్ని వ్యక్తం చేస్తున్న సింగరేణి కార్మికలోకం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సింగరేణి కార్మికులు ఎంతో అతృతగా ఎదురుచూస్తున్న కారుణ్య నియామకాలకు ఇక మోక్షం లభించింది. కార్మికుల పిల్లలకు వారసత్వ ఉద్యోగంగా కారుణ్య నియామకాలు చేపడుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ త్వరలోనే కార్యరూపం దాల్చనుంది. ఇటీవలే కారుణ్య నియామకాలపై ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం, తాజాగా మెడికల్ బోర్డులో ఉన్న జబ్బు లకు మరో 10 చేర్చుతున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. నం. సీఆర్‌పీ/ పీఈఆర్/ఐఆర్/సీ/081/305 జారీ చేసింది. ఇక త్వరలోనే కారుణ్య నియామకాలకు దరఖాస్తుల ప్రక్రియ మొదలు కానుండగా, కార్మికవర్గం నుంచి హర్షం వ్యక్తమవుతున్నది. దీంతో చాలామంది కార్మికుల పిల్లలకు లబ్ధి కలిగే అవకాశమున్నట్లు సింగరేణి కార్మికవర్గాలు తెలిపాయి. . ఇటీవల సింగరేణి యాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, శ్రీరాంపూర్ వేదికగా కార్మికుల పిల్లలందరికీ కారుణ్యం ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నేపథ్యంలో, సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడంతో కార్మిక వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వారసత్వ ఉద్యోగాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి గతంలో ప్రకటించగా, గోదావరిఖనికి చెందిన సతీశ్ అనే వ్యక్తి కోర్టులో కేసు వేయడంతో నిలిచిపోయినప్పటి నుంచి సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఈ నియామకాలు ఎలా చేపడుతారా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ నాయకులు పదేపదే సీఎం దృష్టికి తీసుకెళ్లి ఏలాగైనా సింగరేణిలో ఉద్యోగాలు పునరుద్ధరించాలని కోరడంతో కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఎట్టకేలకు వారసత్వం స్థానంలో కారుణ్యం ద్వారా నియామకాలు చేపట్టడంతో ఏ న్యాయపరమైన చిక్కులు రావని నిర్ధారణకు రావడంతో ఆ దిశగానే నియామకాలు చేపడుతామని ముఖ్యమంత్రి మాటిచ్చారు. కారుణ్య నియామకాలు కూడా ఎలా అమలు చేస్తారని కార్మికులంతా ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుండగా, సీఎం సూచనల మేరకు ఇటీవలనే సింగరేణి సీఎండీ శ్రీధర్ నియామకాలకు సంబంధించి ఉత్తర్వులను కూడా జారీ చేశారు. అయినా విధి విధానాలపై కొంతవరకు స్పష్టత లేకపోవడంతో కార్మికుల్లో సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో మెడికల్ బోర్డులో ప్రస్తుతం ఉన్న జబ్బులకు తోడుగా మరో 16 చేర్చి వెంటనే కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దీంతో ఆ మేరకే యాజమాన్యం కసరత్తు చేసి మెడికల్ బోర్డులో అదనంగా జబ్బులను చేర్చుతూ సర్క్యులర్‌ను విడుదల చేసింది. చాలా మంది కార్మికులు మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవడం, అన్‌ఫిట్ ద్వారా పిల్లలకు ఉద్యోగాలు రావడం ఇక త్వరలోనే జరగబోతుంది.

అదనంగా చేర్చిన జబ్బులివే..

సింగరేణి మెడికల్ బోర్డులో ఇప్పటి దాకా ఉన్న జబ్బులకు అదనంగా కొత్తగా మరో 16 వ్యాధులను చేర్చింది. ఇందులో పక్షవాతం, మూత్రపిండ వ్యాధులు,



కాలేయ వ్యాధులు, క్యాన్సర్, మెదడుకు సంబంధించి వ్యాధులు, పార్కిన్సన్, అవయవాలు కోల్పోవడం, గుండె వ్యాధి, టీబీ, హెచ్ఐవీ, కుష్టు వ్యాధి, కీళ్ల నొప్పులు, కంటిచూపు లోపం, మానసిక వ్యాధులు, ఊపిరితిత్తులు బలహీన పరిచే దీర్ఘకాలిక వ్యాధులు, ప్రమాదాలతో గాయపడి ఉద్యోగం చేయలేని స్థితిలో ఉన్న వారు మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది .

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం

ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతున్నదని మహబూబ్‌నగర్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. ఏ సభలో అయితే అవమానానికి గుర య్యారో, ఆ సభలో అదే వ్యక్తినే ఐదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం ఉంద న్నారు.తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలందరూ గమనిస్తు న్నారన్నారు. దేశంలో ఉన్న వారందరికీ తెలంగాణ అభివృద్ధి కనిపి స్తుంటే, కొంతమందికి కనబడకపోవడం దారుణమని విమర్శించారు. సీఎం కేసీఆర్ పాలనలో పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నా యన్నాయన్న ఆయన, మూడు సంవత్సరాల పది నెలల కాలంలోనే సీఎం కేసీఆర్ ఎంతో ప్రగతిని సాధించారన్నారు. దేశ జీడీపీ కంటే రాష్ట్ర జీడీపీనే అధికంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉందనడానికి జీడీపీనే నిదర్శనమని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి పెద్దపీట వేశారన్న ఆయన, ప్రతిపక్షంలో ఉన్నవారికి అభివృద్ధి కనబడకపోవడం దురదృష్టకరమన్నారు. సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది అన్నట్లు ఇక్కడి కేటాయింపులను గతంలో ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లారని విమర్శించారు. తెలంగాణకు అడుగడుగునా తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలు దగ్గరవుతుంటే విపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులకు వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

హైకోర్టు తీర్పు స్వాగతిస్తున్నాం

టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: అసెంబ్లీలో జరిగిన ఘటనపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తు న్నామని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ స్పీకర్ ఎమ్మెల్యేల రద్దు అంశాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అవినీతి బయటపడుతుందనే అసెంబ్లీ, శాసనమండలి నుంచి కాంగ్రెస్ సభ్యులను బయటకు పంపించా రన్నారు. కాంగ్రెస్ సభ్యుడు కోమటి రెడ్డి వెంకటరెడ్డి హెడ్ ఫోన్ విసిరితే మండలి ఛైర్మన్ స్వామిగౌడ్‌కు గాయమైనట్లు చిత్రీకరించి వేటు వేయడం ఈ ప్రభుత్వ దమననీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ హైకోర్టులో ఆ వాదనే విన్పించలేదని గుర్తు చేశారు. న్యాయస్థానంపై తమకు పూర్తి నమ్మకం ఉందన్న ఆయన, కోమటిరెడ్డి, సంపత్ రాజ్యసభ ఎన్నికల్లో ఓటేస్తారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గవర్నర్ నరసింహన్ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి విమర్శించారు.

దేశంలో, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు, ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ, యుపిఎ ఛైర్ పర్సన్ సోనియగాంధీలు చేసిన ప్రసంగాలు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయని టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఎఐసిసి ప్లీనరీ సమావేశాలు ముగించుకొని డిల్లీ నుంచి నాయకులంతా తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, చట్ట వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా ప్రజలు తీవ్రమైన నిరాశ, నిస్పృహలో ఉన్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తిరిగి కేంద్రంలోను, తెలంగాణలోను కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

రాహుల్ గాంధీ చేసిన ప్రసంగంలో దేశంలో ధర్మయుద్ధంగా జరుగుతుందని పాండవులు, కౌరువులలో పాండవులు తక్కువ మంది ఉన్నా, వారి పక్షాన ధర్మం ఉందని అందుకే వారు విజయం సాధించారని గుర్తు చేశారన్నారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉందని రాబోయే రోజులలలో జరిగే ధర్మ యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఏకకాలంలో రుణ మాఫీ, వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి బయటపడేయడం, రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలలో రాహుల్ ఇచ్చిన హామీలు ప్రజల్లోకి తీసుకువెళ్తామని చెప్పారు.


మొదటి పేజీ తరువాయి

అవిశ్వాసానికి సహకరించండి



లేకుండా అవిశ్వాసంపై చర్చజరగాల్సిన అవసరంఉంది. ఇందుకు సహకరించాల్సిందిగా అన్ని పార్టీలకూ విజ్ఞప్తి చేస్తున్నాను." అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.విప్ జారీ చేసిన వైసీపీ : ప్రత్యేక హోదా హామీని అమలు చేయని కారణంగా కేంద్ర సర్కారుపై వైసీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసుపై నేడు సభ ముందుకు రానుంది. అయితే హౌస్ ఆర్డర్‌లో ఉన్నప్పుడు మాత్రమే చర్చకు అవకాశం ఉంటుంది. ఇంతకుముందు రెండు సార్లు ఇచ్చిన నోటీసులపై సభలో చర్చ జరగని దరమిలా సోమవారం మూడోసారి వైసీపీ ఎంపీలు అవిశ్వాసం నోటీసులు అందజేసిన సంగతి తెలిసిందే. అవిశ్వాసానికి మద్దతు తెలపాలంటూ పార్టీ ఎంపీలకు వైసీపీ విప్ జారీచేసింది.

అభివృద్ధి కోసమే అప్పులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో అభివృద్ధి పథకాల కోసమే ప్రభుత్వం అప్పులు తీసుకువచ్చిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చెప్పారు. మంగళవారం బడ్జెట్ చర్చలో భాగంగా బీజేపీ సభ్యుడు లక్ష్మన్ చేసిన ఆరోపణపై తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రం కంటే కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పులే ఎక్కువని అన్నారు. చాలా దేశాల్లో జీడీపీ కంటే అప్పులే ఎక్కువ ఉన్నాయని కేసీఆర్ పేర్కొన్నారు. విపక్షాలకు రాష్ట్ర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కనబడటం లేదా అని సీఎం ప్రశ్నించారు.రూ.వెయ్యి పెన్షన్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇస్తున్నారా? అంటూ కేసీఆర్ వ్యాఖ్యానించారు. 22 శాతం వృద్ధిరేటుతో దేశంలో తెలంగాణ నంబర్‌వన్ రాష్ట్రంగా ఉందని, చిన్న చిన్న పొరపాట్లు జరిగితే రైతు రుణమాఫీ జరగలేదంటారా? అంటూ ముఖ్యమంత్రి విపక్షాలపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ఉద్యోగులకే జీతాలు ఎక్కువగా ఉన్నాయని కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అప్పులు చేయడం తప్పు కాదని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. బడ్జెట్‌పై చర్చకు ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ సరిగ్గా సమాధానం ఇస్తున్నారు. ఇటువంటి సమయంలో బీజేపీ సభ్యులు అనవసర ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 21 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ.. అప్పులు చేయడం లేదా? అప్పులు చేయకుండానే ఆ రాష్ట్రాలు పరిపాలనను కొనసాగిస్తున్నాయా? మా పరిమితికి లోబడి అప్పులు చేస్తున్నామని సీఎం తెలిపారు. అప్పులు తీసుకోవడం బడ్జెట్‌లో భాగమన్నారు.దేశ జీడీపీ రూ.167 లక్షల కోట్లు ఉందన్నారు. దేశం అప్పులు రూ. 82 లక్షల కోట్లు అని సీఎం తెలిపారు. అంటే 49.5 శాతం మేర కేంద్ర ప్రభుత్వం అప్పులు చేసిందని సీఎం తెలిపారు. ఈ ఏడాది కేంద్రం చెల్లిస్తున్న అప్పులు రూ. 8.76 లక్షల కోట్లు అని వెల్లడించారు. గత మూడు సంవత్సరాలలో బీజేపీ ప్రభుత్వం చేసిన అప్పులు.. 2016-2017 ఆర్థిక సంవత్సరంలో రూ. 5,35,618 కోట్లు, 2017-18లో రూ. 5,94,849 కోట్లు, 2018-19లో రూ. 6,24,276 కోట్లు అప్పులు తీసుకుంది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఆర్థికమంత్రి జైట్లీ చెప్పిన ఫిగర్స్ ఇవి. కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో చేసిన అప్పులకు వడ్డీగా 8.76లక్షలకోట్లు చెల్లించిందని సీఎం వివరించారు. అభివృద్ధి చెందుతున్న అమెరికా, జపాన్ దేశాలు కూడా అప్పులు చేసున్నాయని తెలిపారు. అమెరికా 14వేలకోట్ల డాలర్లు అప్పులు చేసిందన్నారు. అలాగే జపాన్ 250శాతం జీడీపీకన్నా అధికంగా అప్పులు చేసినట్లు చెప్పారు. పదేళ్లలో 1.19లక్షల కోట్లు క్యాపిటల్‌గా ఖర్చు చేసినట్లు చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక హోదా మా హక్కు

రంగంలో 0.2 శాతం వృద్ధిరేటు ఉందని తెలిపారు. వ్యవసాయ రంగంలో సుస్థిరతపై దృష్టిసారించినట్టు చెప్పారు. కాంగ్రెస్ పాలన అవినీతికి మారుపేరని, ఫోక్స్‌వ్యాగన్ వచ్చి ఉంటే రాష్ట్రం ఆటోమొబైల్ హబ్‌గా మారి ఉండేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో 533 పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, ఈ పరిశ్రమల్లో 2,64,792 మందికి ఉపాధి అవకాశాలు లభించినట్టు వివరించారు. ఎంఎస్ఎంఈ రంగంలోనూ విస్తృతంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో 14లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. అనంతపురం జిల్లా ఎడారిగా మారుతుందని ప్రచారం చేశారని, ఆ జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామన్నారు. హోదాపై చంద్రబాబు ప్రసంగం అనంతరం సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్టు సభాపతి కోడెల శివప్రసాద్ ప్రకటించారు.

అసత్యాఆరోపణలు చేసిన పవన్‌పై పరువు నష్టం దావా

చంద్రబాబు నాలుగేళ్లుగా అమరావతిలో ఉండి రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడుతుంటే విమర్శలు చేస్తారా? అని మండిపడ్డారు. చంద్రబాబుకు రెండున్నర మార్కులు వేయడానికి పవన్‌కల్యాణ్ ఎవరని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఉండేవారికి ఆయన పడుతున్న కష్టం ఎలా తెలుస్తుందని నిలదీశారు. రాజధాని లేని రాష్ట్రానికి ఒక రూపు తీసుకొస్తోంది ఎవరు? 8 శాతం ఉన్న వృద్ధిరేటును 12శాతానికి తీసుకువచ్చింది ఎవరని ప్రశ్నించారు. రాష్ట్రంలో 16వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం వారికి కనబడటం లేదా? పోలవరం టెండర్లలో అవినీతి ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు. చంద్రబాబు పడే కష్టాన్ని విమర్శిస్తుంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఎంతో బాధపడ్డానని లోకేష్ తెలిపారు. బహిరంగ సభలో ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే వాటికి విలువేం ఉంటుందన్నారు. పవన్ ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆది పార్టీ నిర్ణయమని లోకేశ్ పేర్కొన్నారు.

ఐఎస్ఐఎస్ నరమేధం

పెట్టిన చోటును రాడార్ల సాయంతో కనుగొన్నామని, మృతదేహాలను బయటకు తీయగా, పూర్తిగా కుళ్లిపోయి ఉన్నాయని, మృతదేహాలను బాగ్దాద్ కు తీసుకెళ్లి డీఎన్ఏ శాంపిల్స్ ను పరీక్షించగా, 70 శాతం మ్యాచ్ అయ్యాయని అన్నారు. ఆ అవశేషాలను ఇండియాకు తెచ్చేందుకు జనరల్ వీకే సింగ్ ఇరాక్ వెళ్తున్నారని, ప్రత్యేక విమానంలో అవశేషాలను తీసుకు వస్తామని అన్నారు. ఆపై అవశేషాలను అమృత్ సర్, పట్నా, కోల్ కతా ప్రాంతాల్లోని వారి కుటుంబీకులకు అందిస్తామని తెలిపారు. కాగా, వీరంతా ఎక్కడో ఒకచోట బతికే ఉంటారని ఆశగా ఉన్న వారి కుటుంబాలను సుష్మా స్వరాజ్ ప్రకటన ఒక్కసారిగా విషాదంలో ముంచేసింది. ఆపై రాజ్యసభలో మృాఎతుల ఆత్మలకు శాంతి చేకూర్చాలని సభ మౌనం పాటించింది. కాగా, ఇరాక్ లో 39 మంది భారతీయులను ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులు చంపేశారన్న విషయాన్ని లోక్ సభకు తెలియజేయాలని సుష్మా స్వరాజ్ మాట్లాడుతున్న వేళ, వెల్‌ను ఖాళీ చేయకుండా, తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ప్లకార్డులు పట్టుకున్న టీఆర్ఎస్ ఎంపీలపై స్పీకర్ సుమిత్రా మహాజన్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రిజర్వేషన్లను సవరించుకునే అధికారం రాష్ట్రాలకు ఇవ్వాలని టీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోపక్క, కావేరీ నదీ బోర్డును తక్షణం ఏర్పాటు చేయాలని అన్నాడీఎంకే సభ్యులు సైతం వెల్ లో నినాదాలు చేశారు. వీరిని ఎంతగా సముదాయించి సీట్లలోకి పంపాలని చూసినా వినేలేదు. దీంతో ఒకింత సహనాన్ని కోల్పోయిన ఆమె, ఈ తరహా తీరు సరికాదని, కనీసం మానవత్వం చూపించాలని, మరణించిన వారికి కూడా గౌరవం ఇవ్వరా? అని ప్రశ్నించారు. సభ్యులు నిరసనలు ఆపితే విదేశాంగ మంత్రి కీలక ప్రకటన చేస్తారని చెప్పారు. అయినా ఎవరూ వినకపోగా, నినాదాల మధ్యే సుష్మా స్వరాజ్ తాను చెప్పాలనుకున్న అంశాన్ని చెప్పారు.



దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా టీటీడీకి రూ. 25లక్షల విరాళం

అమరావతి, సూర్య ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన మనుమడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి నిత్యన్నదాన పథకానికి రూ. 25 లక్షల విరాళం అందించనున్నారు. బుధవారం దేవాన్ష్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు.

అనంతరం అక్కడి పద్మావతి అతిథి గృహంలో బసచేస్తారు. బుధవారం ఉదయం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించు కుంటారు. అనంతరం టీటీడీ నిత్యన్నదాన పథకానికి రూ. 25లక్షలు విరాళాన్ని అందించనున్నారు.

శ్రీవారికి గరుడ వాహనసేవ

తిరుమల, మేజర్‌న్యూస్ : నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ ముఖ్యమైనది. గరుత్మంతుడే శ్రీమహా విష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనం గా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్య సూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండ రామస్వామిని వహించి కదిలే తీరు సందర్శ నీయ మైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడ సేవ విశిష్టమైనది. తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామి వారికి మంగళవారం రాత్రి గరుడసేవలో అలంక రించేందుకు శ్రీరామచంద్రమూర్తి పాదాలను ఉదయం వాహన సేవ అనంతరం ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగించారు. కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్స వాల సందర్భంగా మంగళవారం ఆలయంలో ఉదయం 6 నుండి 7 గంటల వరకు ఎస్.వి. సంగీత, నృత్య కళాశాల వారిచే మంగళధ్వని, ఉదయం 7 నుండి 8 గంటల వరకు ధర్మగిరి వేద పాఠశాల ఆధ్వర్యంలో వేదపారాయణం నిర్వహించారు.

బాలబాలికలకు మెరుగైన భవితనిద్దాం

- బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఎంతో ముఖ్యం
- రాష్ట్ర శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు

వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బాలబాలికలకు మెరుగైన భవితనిచ్చే బాధ్యత అందరిపైనా ఉందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. తరచుగా చట్ట సభల్లోనూ, క్షేత్రస్థాయిలోనూ చర్చించడం ద్వారా బాలల సమస్యలకు పరిష్కారం లభ్యమవుతుందన్నారు. యూనిసెఫ్ ఆధ్వర్యం లో అసెంబ్లీలోని కమిటీ హాల్ లో బాలబాలికల సుస్థిరమైన అభివృద్ధికి 17 లక్ష్యాలు అనే అంశంపై మంగళవారం జరిగిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లా డారు. బాలబాలికల సమస్యల పరిష్కారానికి యూనిసెఫ్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బాలికా విద్య అభివృద్ధికి ప్రభుత్వం ఒక్కటే కృషి చేస్తే సరిపోదని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకారమందించాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలల్లో స్నేహపూర్వక విద్యనందిస్తూ, లైంగిక వేధింపుల జరగ్గకుండా చూడాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం అన్ని పాఠశాలల్లోనూ కల్పించడం ద్వారా బాలికలను చదువుకు దూరంకాకుండా చూడొచ్చునని స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. బాలబాలికలకు ఆరో గ్యం, పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే కాకుండా సమా జంలో ఉన్న అందరిపైనా ఉందన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఎంతో ముఖ్యమన్నారు. విద్యతోనే అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుందన్నారు. చిన్నారుల సమస్యలపై అన్ని వేదికలపైనా చర్చించడం ద్వారా వాటికి పరిష్కారం లభిస్తుందని స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. మాతా శిశువులకు, బాల బాలికలకు మెరుగైన స్థితిగతులు అందించ డానికి ఒకరోజు శాసనసభలో చర్చిద్దామన్నారు. యూనిసెఫ్ ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్యంపై హర్యానా, హిమాచల్ ప్రదేశ్ లో వచ్చే నెల 9వ తేదీ నుంచి 12 తేదీ వరకూ నాలుగు రోజుల పాటు ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నారని స్పీకర్ తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కిమిడి మృణాళి ని మాట్లాడుతూ, ప్రజా భాగస్వామ్యంతోనే బాల బాలికల సమస్యల పరిష్కారం వీలవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల కార్మిక వ్యవస్థ ఎక్కువగా ఉందని మరో ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు తెలి పారు. విశాఖప్నటంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు వెల్లడిం చారు. విశాఖపట్నంలో సర్వీసు సెక్టార్‌తోపాటు గిరిజన ప్రాంతం అధికంగా ఉండడం వల్లే ఆ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ ఎక్కువగా ఉందని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అభిప్రాయ పడ్డారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తు న్నామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సునీత తెలిపారు. గిరిజన చిన్నారులకు గిరిగోరు ముద్దల పేరుతో ప్రత్యేక పౌష్టి కాహారం అందజేస్తున్నామన్నారు. అంతకు ముందు ప్రపంచ వ్యాప్తంగా బాల బాలికలకు మెరుగైన జీవితం అందించడానికి యూనిసెఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన సుస్థిరమైన అభివృద్ధికి 17 ప్రపంచ లక్ష్యాలపై ఆ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఏపీలో అత్యధిక ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతుండడంపై యూనిసెఫ్ ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో ప్రసవాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలిస్తున్నాయని ప్రశంసించారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో బాల కార్మిక వ్యవస్థ ఇంకా ఉందన్నారు. ప్రాథమిక విద్యలో కంటే అప్పర్ ప్రైమరీ, సెకండరీ విద్యలో డ్రాపౌట్లు అధికంగా ఉన్నాయన్నారు. బాల్య వివాహాల్లో జాతీయ స్థాయిలో ఏపీ 32.7 శాతంతో అయిదో స్థానంలో ఉందన్నారు. బాలికల్లో రక్తహీనత పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో శాసన మండలి ఉప సభాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటా సునీత, ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.



అదనపు ట్యాంకర్లతో నీటి సరఫరా

ఏపీ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకూ జలవాణి కాల్ సెంటర్ కు 2545 ఫిర్యాదులు వచ్చాయని, ఇప్పటి వరకూ 1,177 ఫిర్యాదులు పరిష్కారమయ్యాయన్నారు. 542 ఫిర్యాదులకు సంబంధించి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. 498 ఫిర్యాదులకు సంబంధించి ప్రపోజల్స్ సిద్ధంగా ఉన్నాయని, పనులు ఇంకా ప్రారంభం కావాల్సి ఉందని, జలవాణి కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో నీటి ఎద్దడి ఉన్న చోట ట్యాంకర్లతో క్రమం తప్పకుండా సరఫరా చేయాలని, ఎన్టీఆర్ సుజల కార్యక్రమంలో భాగంగా ఉద్దానంలో 7 మదర్ ప్లాంట్స్‌కు గాను 6 పూర్తి అయినట్లు వెల్లడించారు. మిగిలిన ఒక్కటి మార్చ్ నెలాఖరుకు కి పూర్తి కానుందని, వీటి ద్వారా 121 నివాస ప్రాంతాలకు తాగునీరు అందిస్తామన్నారు. కనిగిరిలో 3 మదర్ ప్లాంట్స్ కుగాను 2 పూర్తి అయ్యాయని, మిగిలిన ఒక్కటి జూన్ 2018నాటికి పూర్తవుతుందన్నారు. వీటి ద్వారా 86 నివాస ప్రాంతాలకు తాగునీరు అందిస్తామని, కుప్పంలో 15 క్లస్టర్లుగాను 13 పూర్తయ్యాయన్నారు. మిగిలిన 2 మార్చ్ నెలాఖరుకు పూర్తి చేస్తామన్నారు. వీటి ద్వారా 533 నివాస ప్రాంతాలకు తాగునీరు అందిస్తామన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలో 402 కోట్లతో,7787 నివాస ప్రాంతాల్లో 103 ఎన్టీఆర్ సుజల క్లస్టర్ల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రకాశం జిల్లాలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందిని నియమిం చామని, సిబ్బంది ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో ఉంటూ గ్రామాల్లో పర్యటించాలి.



అవసరమైన చోట అదనపు ట్యాంకర్ల తో నీటి సరఫరా చేయా లన్నారు. ప్రతి రోజూ పరిస్థితిని అంచనా వేయడం, గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం, అధునా తన టెక్నాలజీతో రూపొందించిన యాప్ ద్వారా ట్యాంకర్ల పర్యవేక్షణ జరగా లన్నారు. జలవాణి కాల్ సెంటర్, వివిధ పత్రికలు, ఛానల్స్‌లో వచ్చే సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. ఇతర జిల్లాలో తాగునీటి సమస్య ఎక్కువ ఉన్న ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి రోజూ సమస్యల వారీగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ తాగునీటి సమస్య ఉన్నా ప్రజలు జలవాణి కాల్ సెంటర్ 1800 425 1899కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య దృష్ట్యా సాధికార మిత్రలకు జలవాణి కాల్ సెంటర్ గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి 35 కుటుంబాలకు ఉన్న సాధికార మిత్రల ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని, సమస్య పరిష్కారమైన తరువాత ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని అధికారు లకు ఆదేశించారు. పశువులకు తాగునీటి సమస్య లేకుండా నీటిని అందు బాటులో ఉంచాలని మంత్రి నారా లోకేష్ సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ జవహర్ రెడ్డి,సెక్రటరీ రామాంజనేయులు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు పాల్గొన్నారు.

రాజకీయాల్ని అపహాస్యం చేస్తున్నారు..

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి కళావెంకట్రావు

విజయవాడ, సూర్యబ్యూరో : జనసేవ నేత పవన్ కళ్యాణ్ రోజుకోమాట మాట్లా డుతూ పూటకో పాట పాడుతూ రాజకీయాల్ని అపహాస్యం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి కళావెంకట్రావు, ఉపముఖ్యమంత్రి నిమ్మ కాయల చినరాజప్ప, మంత్రి పీ. నారాయణ, మాజీ హౌసింగ్ బోర్డు చైర్మన్ వర్ల రామయ్యలు తెలిపారు. మంగళవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాస ప్రాంగణంలోని గ్రీవెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రుల ధ్యయం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సంద ర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కళా వెంకట్రావు మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకుడు మాట్లాడే మాటలు నిలకడలేకుండా మాట్లాడుతూ సినిమా జీవితాన్ని తలపిస్తున్నారని చెప్పారు. పార్టీ పెట్టి నాల్గు సంవత్సరాలు అయిన సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభలో పార్టీ గురించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయకుండా ఇష్టం వచ్చినట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తనయుడు లోకేష్‌లపై విమర్శలు చేయటం మంచి పరిణామం కాద న్నారు. నాలుగు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రి చేసిన మంచి పనులను కొనియాడిన పవన్‌కళ్యాణ్‌కి ఒక్క రోజులోనే చెడుతనం కన్పించిందా అని ప్రశ్నించారు. ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ వేసి రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ.70 వేల కోట్లు రావాలని చెప్పిన వ్యక్తి కేంద్రంపై మాట్లాడటం మాని రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శిస్తున్నారన్నారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లా డుతూ స్పెషల్ స్టేటస్ కోసం పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానం పెడితే ఢిల్లీ వెళ్లి పార్లమెంట్ సభ్యుల మద్దతును కూడగడతానన్న వ్యక్తి గత నాలుగు రోజులుగా విజయవాడలో తిష్ట వేశారన్నారు. మీరు మాట్లాడే విధానం చూసి కార్యకర్తలు, అభిమానులు కూడా అవాక్కవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ రాజధాని నిర్మాణం చేసి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని చూస్తూంటే ముఖ్యమంత్రిని విమర్శించడం ఆయన రాజకీయ అవివేకమన్నారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవంతో ముఖ్యమంత్రి మచ్చ లేకుండా పరిపాలన చేస్తూంటే పవన్‌కళ్యాణ్ రోజుకో విధంగా ఎవరో రాసిచ్చిన సినిమా డైలాగులు చెవుతున్నారన్నారు. ముఖ్య మంత్రి, తనయుడు లోకేష్ మీద పవన్‌కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలతో ప్రజలు విసుగుచెందారని, ఈ పరిణామంతో ముఖ్యమంత్రి ప్రతిష్ట రాష్ట్రంలో 10 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో 70 శాతం ప్రజలు ఆయన పరిపాలన పట్ల సంతృప్తి గా ఉన్నారన్నారు. ఎవరి డైరెక్షన్‌లో పవన్‌కళ్యాణ్ మాట్లాడుతున్నారో ప్రజలందరు గమనిస్తున్నారని తగిన సమయంలో సరైన నిర్ణయం చెవుతా రన్నారు. మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలను గమనిస్తే జనసేన నేత పవన్‌కళ్యాణ్ మాటలు రోజుకో మాట, పూటకో వ్యాఖ్యలు లాగా ఉందని తెలిపారు. పూర్తిగా గందరగోళంగా ఉందని అవసరమైతే ఢిల్లీ వెళ్లి అవిశ్వాసానికి మద్దతు కూడగడతానన్న వ్యక్తి యూటర్న్ తీసుకుని ఆ విషయం మాట్లాడటం లేదన్నారు. పార్లమెంట్‌లో తెలుగుదేశం పార్టీ ఎంపీలు పోరాడుతుంటే కనీసం మద్దతు ఇవ్వకుండా రోజు కో మాట మాట్లాడుతూ ప్రజలను తపదోవ పట్టిస్తూ ముఖ్యమంత్రి మీద ఆయన తనయుడి మీద విమర్శలు చేయడం సరికాదన్నారు. నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రిని పొగిడిన వ్యక్తి, వారం క్రితం ఆనంపురంలో రాష్ట్రానికి చంద్ర బాబు ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల ఆదృష్టమన్న వ్యక్తి తండ్రీ, తన



యులు అవినీతి పరులుగా కనబడుతున్నారన్న వ్యాఖ్యలు ఆయన నైజాన్ని బయటపెట్టిందన్నారు. ఎవరో అనుకున్నారు నేను చెవుతున్నాననే గాలి కబుర్లు చెప్పటం రాజకీయ నాయకుడికి తగదని, నిస్వార్ధంగా రాజకీయాలు చేయా లన్నారు. 4 బిజెపి మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రత్యేక దా కూడా పవన్‌కళ్యాణ్‌కు కనిపించడం లేదన్నారు. హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ మిస్టర్ పవన్‌కళ్యాణ్ అంటే అభిమానులకు అర్థం కాక అవేశపడ తారని, మిస్టర్ అంటే గౌరవపదమని తెలిపారు.

రాజకీయ నాయకుడు గాలి పోగుచేసి మాట్లాడరాదని, గాలి కబుర్లు చేసి మాట్లాడటం మీ అవివేక తనానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి అనుభవం ముందు మీ అనుభవం ఏపాటిదో సరిచూసుకుని మాట్లాడాలని, మిమల్ని ఏ శక్తి నడిపిస్తుందో ధైర్యంగా ముందు కు వచ్చి ప్రజలకు చెప్పాలన్నారు. ఒక వేళ మీరు చెప్పిన దాంట్లో పొరపాటు ఉంటే ఒపకుని తప అయిపోయిందని ఒపకుని ప్రజలకు వాస్తవాలు వివరించా లన్నారు. నిబద్ధత గల రాజకీయ నాయకుడిగా వాస్తవాలు ఒపకుని రాజకీ యాలు చేస్తే ప్రజల మెప పొందవచ్చు గాని, ఇలా రోజుకో మాట మాట్లాడటం తగదన్నారు.

కోదాడ ప్రాంతాన్ని అభివృద్ధిచేయాలి

మంత్రి కెటిఆర్, జగదీష్‌రెడ్డి, స్పీకర్‌లను కలిసి వినతి



కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి, స్పీకర్ మధుసూధనాచారి లను కోదాడ మునిసిపల్ ఛైర్మన్ అనిత, ఎంబిసి జిల్లా అధ్యక్షులు నాగరాజులు మంగళవారం కలిసారు. స్పీకర్ పిలుపు మేరకు కోదాడ నుండి ఎంబిసి , మునిసిపల్ కౌన్సిలర్లు సుమారు 100 కి పైగా హైద్రాబాద్ తరలి వెళ్ళారు. ఈ సంధర్భంగా కోదాడ నియోజకవర్గం లో ఎంబిసి పక్షాన వంటిపులి నాగరాజు చేస్తున్న సామాజిక చైతన్య కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం తదితర అంశాల ను వారికి మంత్రులకు వివరించారు. కోదాడ మునిసిపాలిటీ అభివృద్ధి, మహిళ చైతన్య, సామాజిక అంశాలపై ఛైర్‌పర్సన్ మంత్రులతో మాట్లాడారు. కోదాడ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని వారు కోరారు. ఈ స్పందగా మంత్రులు స్పదించి తప్పక గుర్తిస్తామని పార్టీ కోసం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేసే వారిని, ప్రజా సమస్యల పై పోరాడే వారికి తప్పక గుర్తిస్తామని చెప్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ నయీం, ఖాజ గౌడ్, కాంపాటి శ్రీను, వేలాద్రి, ఎంబిసి నాయ కులు తిరుమలగిరి రాధాకృష్ణ, సంచార జాతుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల ఉపేందర్, తాడేపల్లి గోవిందరావు, వీరభద్రచారి, శ్రీను,లు పాల్గొన్నారు.

అడుగంటుతున్న పంపా భూగర్భజలాలు

అన్నవరం, మేజర్‌న్యూస్ : సుమారు పన్నెండు వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే పంపా రిజర్వాయర్ ప్రస్తుతం నీరు లేక పంపా భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. పంపా పరివాహక ప్రాంతంలోని బావులు,బోర్ల ద్వారా వేల మందికి తాగునీరు అందేది. కానీ నేడు ఆపరిస్థితి భిన్నంగా మారింది .పంపాలో నీరు లేకపోవడంతో ఆటస్థలం మైదానంగా మారింది. ముఖ్యంగా అన్నవరం గ్రామంలో ఉన్న పంపారిజర్వాయర్ తొండంగి మండ లంలోని రైతుల పొలాలకు మాత్రమే ఉపయోగపడుతోంది. తొండంగి మండ లంలోని గోపాలపట్నం, కొత్తపల్లి, శృంగవృక్షం, తొండంగి, ఒంటి మామిడి తదితర గ్రామాల్లోని వేలాది ఎకరాలకు నీరందించే కల్పవల్లిగా పంపా పేరు గాంచింది. పంపా రిజర్వాయర్‌లోని 83అడుగుల కనిష్ట స్థాయి నుంచి 106అడుగుల గరిష్ట స్థాయికి (23అడుగులు) మాత్రమే నీరు ఉంటోంది. పంపారిజర్వాయర్ నీటి సామర్థ్యం తక్కువగా ఉంటోందన్న రైతుల అభిప్రా యాల మేరకు రిజర్వాయర్‌లోని పూడికను తొలగించి పంపా నీటి సామర్థ్యాన్ని పెంచాలనే ప్రతిపాదనను చాలాకాలం క్రితం తీసుకొచ్చారు. కానీ అది పరిగణన లోకి తీసుకోకపోవడమే గాక నీటిపారుదలశాఖ అధికారులు కూడా నీరు గార్చారు. కేవలం 20 అడుగులు నీరు చేరితే చాలు రిజర్వాయర్ పూర్తిగా గరిష్ట స్థాయి చేరుకొని గేట్లు ఎత్తేసే పరిస్థితి ఎదురవుతోంది. ప్రభుత్వాలు మారిన ప్పుడైనా చిన్నపాటి ప్రాజెక్టుల నైనా మెరుగుపరిచి వాటిని పూర్తిస్థాయిలో అందు బాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులను అభివృద్ధి పరిచే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఆ శాఖ అధికారులు అందుకు కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేసారే తప్ప ఆచరణలోకి తీసుకురాలేదు. అలాగే గతంలో ఏపీ అసెంబ్లీలో ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్‌లో పంపాకు ప్రాధాన్యత ఇచ్చి ఆధునీకీకరిస్తారని రైతులంతా ఎంతో ఎదురుచూశారు. కానీ



రైతుల ఆశలు అడియాసలుగానే మిగిలిపోయాయి. అలాగే ఏపీ ఆర్థిక మంత్రి యనమల స్వస్థలం కూడా తొండంగి మండలంలోనిదేనని దీనిని దృష్టిలో ఉంచుకొని పంపా రిజర్వాయర్‌కు నిధులు కేటాయించేలా చొరవ తీసుకోవాలని ఇటు స్థానికులు అటు రైతులు కోరుతున్నారు.

వేసవిలో నీటి కోసం తప్పని తిప్పలు

వేసవి ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటికే తాగునీటికి ప్రజలు వీధుల్లోని కుళాయిల దగ్గర క్యూ కడుతున్నారు. పంపా రిజర్వాయర్ లోని నీటి సామర్ద్యం గరిష్ట స్థాయి నుంచి కనిష్ట స్థాయికి చేరుకోవడంతో పంపా పరిసర ప్రాంతా లలోని బోర్లు,బావులు అడుగంటి పోయే పరిస్దితి ఎదురయ్యేలా ఉంది. దీంతో ఇప్పటికే ప్రజలంతా తాగునీటి కోసం పంచాయతీ కుళాయిలపైనే ఆధార పడాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. పంచాయతీ కుళాయిల ద్వారా కూడా రోజుకి ఒక గంట కంటే ఎక్కువగా నీరు విడుదల చేయడం లేదు.

రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు గౌరిశంకర్‌కు ఘన సన్మానం




కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు గౌరి శంకర్ కు కౌన్సిలర్ కోట మధు ఆధ్వర్యంలో మంగ ళవారం ఘన సన్మానం చేసారు. ఈ సంధర్భంగా కౌనబ్సిలర్ కోట మధు మాట్లాడుతు బిసీ లకు జనాభా ప్రాతిపది కన రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లు కల్పించాలన్నారు. బిసిలకు సబ్సీడీ ఋణాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు మంజూరు చేయాలన్నారు. ఈ సంధర్భంగా గౌరిశంకర్ సానుకూలంగా స్పదించి బిసి సమస్యలపై సిఎమ్ కెసిఆర్‌తో చర్చిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ పారా సీతయ్య, నాయకులు పాలూరి సత్యనారాయణ, రాక్‌స్టార్ యూత్ సభ్యులు పెండెం వెంకటేశ్వర్లు, ప్రగతి పాఠశాల ఛైర్మన్ కోటేశ్వరావు, కరస్పాండెంట్ పద్మ , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మోహినీ అవతారంలో కోదండరాముడు



తిరుపతి, సూర్య ప్రతినిధి : తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవా రం ఉదయం మోహినీ అవతారంలో శ్రీ రామచంద్రుడు పల్లకీలో ఊరేగుతూ భక్తు లకు కనువిందు చేశారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు ఉత్సవం వైభవం గా జరిగింది. భజనలు, కోలాటాల నడుమ స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు అందించారు. మోహినీ అవతార వఎత్తాంతం భాగవ తంలో రమణీయంగా వర్ణింపబడింది. వాహన సేవ అనంతరం ఉదయం 11 నుండి 12 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. రాత్రి 8 నుండి 11 గంటల వరకు గరుడసేవ అత్యంత వేడుకగా జరిగింది.

22న వాల్మీకిపురంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



తిరుపతి, సూర్య ప్రతినిధి : టిటిడికి అనుబంధంగా ఉన్న వాల్మీకిపురంలోని శ్రీ పట్టాభిరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలకు మార్చి 22 గురువారం అంకురా ర్పణ జరుగనుంది. ఆలయంలో మార్చి 23 నుంచి 31వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. మార్చి 23న శుక్రవారం ఉద యం 8.15 నుండి 9.05 గంటల మధ్య మేష లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. 23న శుక్రవారం ఉదయం ధ్వజా రోహణం, సాయంత్రం గజ వాహనం, 24న శనివారం ముత్యపు పందిరి వాహనం, సాయంత్రం హను మంత వాహనం, 25న ఆదివారం, ఉదయం, కల్పవృక్ష వాహనం, సాయంత్రం సింహ వాహనం, 26న సోమవారం ఉదయం సర్వభూపాల వాహనం, సాయంత్రం పెద్దశేష వాహనం, 27న మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనం, 28న బుధవారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, సాయంత్ర కల్యాణోత్సవం, గరుడసేవ, 29న గురువారం ఉదయం రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం 30న శుక్రవారం ఉదయంతిరుచ్చి ఉత్సవం, సాయంత్రం అశ్వవాహనం, పార్వేటఉత్సవం, 31న శనివారం వసంతోత్సవం, చక్రస్నానం, సాయంత్రం హంస వాహనం, ధ్వజావరోహణం కార్యక్రమాలు జరుగుతాయి.


కార్మికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు : సిపిఐ

సిపిఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్




విజయవాడ, సూర్యబ్యూరో : అసంఘటిత రంగ కార్మికుల ఓట్లతో గద్దె నెక్కిన కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వారి సంక్షే మాన్ని విస్మరిస్తున్నాయని సి.పి.ఐ. నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. మంగళ వారం హాకర్స్ యూనియన్ ప్రథమ మహా సభ జరిగింది. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దోనేపూడి శంకర్ మాట్లాడు తూ కమ్యూనిస్టు పార్టీ ప్రజలతో మమేకమై నిత్యం ఉద్యమిస్తుందని, కార్మికుల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి గద్దెనెక్కిన బిజెపి, టిడిపి ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా అనైతిక విధానాలను చేపడుతున్నాయని మండిపడ్డారు. పాలకవర్గాల దగోరు విధానాలతో సమ స్యల సుడిగుండంలో చిక్కు కుంటున్న కార్మికుల సమస్యలపై పోరాటాలకు సమాయత్తం కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం నూతన నాయకత్వ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సంగుల పేరయ్య, కొట్టు రమణా రావు, చక్రవర్తి, పాశం ఆంజనే యులు, ఉస్తెల రాహేల్‌బాబు, ఎస్‌కె. నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హెూదా ఉద్యమకారులపై బనాయించిన కేసులను ఉపసంహరించాలి



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉద్యమించిన ఉద్యమ కారులపై పోలీసులు కేసులు పెట్టడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తున్నది. ఏపికి ప్రత్యేక తరగతి హోదా, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పలు రకాల ఆందోళనా కార్యక్రమాలు జరిగిన విషయం విదితమే. ఆయా ఉద్యమాలలో పాల్గొన్న వారిపై రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ నిరసన కార్యక్ర మాలు చేపట్టిన దృష్ట్యా ఇప్పటివరకు ప్రత్యేక హోదా ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బేషరతుగా ఉపసంహరించేందుకు జి.వో. విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది.

ఒలంపియాడ్ టెస్ట్‌లో డెల్టా విద్యార్థులు



హైదరాబాద్, సూర్య ప్రతినిధి : రాష్ట్ర స్థాయిలో సిఆర్ రావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ద యూనివర్సిటీ ఆఫ్ హైదరా బాద్ నిర్వహించిన టెన్త్ స్టాటిస్టిక్స్ ఒలంపియాడ్ టెస్ట్ లో ఐదుగురు డెల్టా విద్యా ర్థులు టాప్ తర్టీ మెరిట్ లిస్ట్ లో స్థానం దక్కించు కున్నారు. అదనంగా డెల్టా హౌస్కూల్‌కు చెందిన బి ప్రిష సిఆర్ రావ్ నగదు బహుమతిని అందుకున్నారు. రాతపరీక్షలో ద్వితీయ స్థానంలో, ఇండియాలో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే డెల్టా హైస్కూల్‌కు చెందిన కె. సాయి స్పందన జూనియర్ లెవల్‌లో 5వ ర్యాంకును సొంతం చేసుకుంది. సీనియర్ లెవల్‌లో బీటెక్ విద్యార్థులు నిలిచారు. డెల్టా జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్న డి. ఈషా మణిదీప్ 11వ ర్యాంకును, ద్వితీయ సంవత్సరానికి చెందిన టి. శివ శృతి, ప్రథమ సంవత్సరానికి చెందిన టి జతిన్ 21వ ర్యాంకులను పొందారు. జూన్ 29వ తేదీన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం జరగనుందని డెల్టా హైస్కూల్ ప్రిన్సిపల్ ఎం. శ్రీకాంత్ తెలిపారు.

22న రాస్తారోకోలు జయప్రదం చేయండి : సిపిఐ

విజయవాడ, సూర్య బ్యూరో : ఏపికి ప్రత్యేక తరగతి దా, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న ఎపి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో జరుగనున్న జాతీయ రహదారుల దిగ్బంధన కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గం పిలువునిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ ఈడ్పుగంటి నాగేశ్వరరావు పాల్గొని అంతర్జాతీయ, జాతీయ రాజకీయ పరిణామాలను గురించి వివరించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రత్యేక దా ఉద్యమం తదితర అంశాలపై కార్యకలాపాల నివేదిక సమర్పించి, భవిష్యత్ కర్తవ్యాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి ప్రత్యేక దా, విభజన హామీల అమలుకై సాగే పోరాటం, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. అనంతరం సమావేశం ఈ క్రింది తీర్మానాన్ని ఆమోదించింది. గత నాలుగేళ్ల నుంచి రాష్ట్రానికి బీజేపీ ఏం ఇచ్చిందో, ఎంత ఇచ్చిందో చెప్పాలని సిపిఐ డిమాండ్ల చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై బిజెపి వైఖరి ఎండగడుతూ చేపట్టిన ఉద్యమం నేడు జాతీయ సమస్యగా మారింది. ఇప్పటికే ప్రత్యేక దా ఉద్యమ సెగ ఢిల్లీని తాకింది. ఈ నేపథ్యంలో ఎపి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 22న చేపట్టిన రాస్తారోకో లను జయప్రదం చేయవలసిందిగా అన్ని వర్గాల ప్రజానీకానికి, పార్టీ శ్రేణులకు సిపిఐ పిలువునిస్తున్నది. అన్ని రాజకీయ పక్షాలు ఏకత్రాటిపైకి వచ్చి రాష్ట్రానికి ప్రత్యేక దా, విభజన హామీల అమలు కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ కోరుతున్నదన్నారు.




పవన్‌ది నిమిషానికో మాట

- బీజేపీతో తమకు వ్యక్తిగత విభేదాలు లేవు
- ఏపీలో 533 పరిశ్రమలు ఏర్పాటయ్యాయి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తున్నాం. నాలుగేళ్లు ఓపికగా ఎదురుచూశాం. రాష్ట్రానికి న్యాయం జరుగుతుందనే బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం. మనం ఎక్కడా తొందరపడలేదు. నాలుగేళ్ల సమయాన్ని బీజేపీ సద్వినియోగం చేసుకోలేదు. పదవులు ముఖ్యం కాదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం. ప్రజల హక్కుల సాధనే మన లక్ష్యం. 29 సార్లు ఢిల్లీకి వెళ్లి అడిగినా ప్రయోజనం లేదు. తొలి ఏడాదిలో ఇవ్వాల్సిన లోటు నిధులను ఐదేళ్లు నాన్చారు. ఇప్పుడు లోటు కింద ఇంకా రూ.138 కోట్లే ఇస్తామంటున్నారు.

రాష్ట్రానికి అనీతి చేయడమే కాదు. ఎదురుదాడికి సిద్ధపడింది. నాపై దాడి చేయడం అంటే రాష్ట్రాన్ని బలహీన పరచడమే. నాపై దాడికి చూపిస్తున్న శ్రద్ధలో కొంతైనా ఏపీ అభివృద్ధిపై చూపితే ఈ పరిస్థితి ఇచ్చేది కాదు. అవిశ్వాసం నోటీసు అనుమతించకుండా మూడు రోజులుగా వాయిదా వేస్తున్నారు. వైసీపీ, జనసేన బీజేపీ తరపున మాట్లాడు తున్నాయి. అన్ని వేళ్లూ మోడీ వైపు చూపిస్తుంటే ఈ రెండు పార్టీల వేళ్లు నావైపు చూపిస్తున్నాయి. పవన్ నిమిషానికి ఒకటి మాట్లాడుతున్నారు. ఉదయం ఒకటి, మధ్యాహ్నం మరొకటి, సాయంత్రం ఇంకొకటి మట్లాడుతున్నారు. లోకేశ్‌పై పవన్ విమర్శలు చేశారు. అందరూ అన్నారు కాబట్టే అన్నాను. ఆధారాలు లేవన్నాడు. ఇప్పుడు ఆధారాలు ఉన్నయంటున్నారు. అప్పుడు ప్యాకేజీని పాచి పోయిన లడ్డూ అన్నాడు. ఇప్పుడు హోదా అవసరంలేదు. నిధులే ముఖ్యం అని అంటున్నాడని చంద్రబాబు విమర్శించారు.



విజయసాయిరెడ్డి ఫోటోలు తీస్తే వీరికేంటి నొప్పి


వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి పీఎంవోలో ఉన్నప్పుడు ఫోటోలు తీస్తే మీడియా ప్రతినిధులపై పీఎంవో సిబ్బంది అరిచారని తెలిసిందని, దీనిబట్టి చూస్తే దొంగలకు వాళ్లే రక్షణగా ఉన్నారని తెలుస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో విజయసాయిరెడ్డి బ్యాచ్ నిత్యం లాబీయింగ్ చేస్తోందని విమర్శించారు. న్యాయం కోసం పోరాడుతున్నామని, ఏ ఆపరేషన్ మనల్ని ఏం చేయలేవని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కేసులున్నాయి కాబట్టి వైసీపీ వాళ్లు భయపడతారని, తమిళనాడులో జయలలిత ఉన్నంత కాలం ఆ ప్రాంతం వైపు బీజేపీ కన్నెత్తిచూడలేదని, ఆమె చనిపోగానే అన్ని ఆపరేషన్‌లు ప్రారంభిం చారని బీజేపీపై చంద్రబాబు విరుచుకుపడ్డారు. అన్నాడీఎంకేను అడ్డుపెట్టుకొని సభను జరగకుండా డ్రామాలు చేస్తోందన్నారు. కేంద్రం ఏం చేసినా వైసీపీకి బాగానే కన్పిస్తుందన్నారు. బీజేపీతో తమకు వ్యక్తిగత విభేదాలు లేవని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే తమ పోరాటమని చంద్రబాబు స్పష్టం చేశారు. సమర్థవంతంగా పోరాడకపోతే అసత్యాలే నిజాలు అనుకుంటారని, ఓ రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం చేస్తున్న దాడి ఇదని, ఎన్టీఆర్ సమయంలో కూడా కేంద్రం ఇలానే ఇబ్బంది పెట్టిందని చంద్రబాబు పేర్కొన్నారు.

కాంగ్రెస్ అవినీతితో వోక్స్‌వ్యాగన్ వెళ్లిపోయింది

ఏపీలో పట్టణీకరణ తక్కువని, సేవారంగం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రాష్ట్రం ముందుందని అన్నారు. పరిశ్రమలు, సేవారంగం వృద్ధి చెందితే తప్ప ఆదాయం పెరగదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో ఏపీకి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ముఖ్యమంత్రి మండిపడ్డారు. కాంగ్రెస్ అవినీతి కారణంగా వోక్స్‌వ్యాగన్ పుణె వెళ్లిపోయిందని, కాంగ్రెస్ పాలన అవినీతికి మారుపేరని చంద్రబాబు దుయ్యబట్టారు. వోక్స్‌వ్యాగన్ వచ్చి ఉంటే ఏపీ ఆటోమొబైల్ హబ్‌గా ఉండేదని అన్నారు. ఏపీలో 533 పరిశ్రమలు ఏర్పాటయ్యాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఏర్పాటైన పరిశ్రమల్లో 2.64 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయని, భవిష్యత్తులో 14 లక్షల మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు. జూన్ నాటికి ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. నంద్యాల ప్రాంతంలో సీడ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. తిరుపతి, శ్రీసిటీని హార్డ్‌వేర్ హబ్‌గా తయారు చేస్తున్నామని, అనంతపురం జిల్లాకు ప్రతిష్ఠాత్మక కియా మోటార్స్ వచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఆ అధికారం స్పీకర్‌కు లేదు

ఏపీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు



వెలగపూడి, సూర్య ప్రతినిధి : సభలో అవిశ్వాసంపై నోటీసు వస్తే తిరస్కరించే అధికారం స్పీకర్‌కు లేదని ఏపీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. అవిశ్వాసం నుంచి తప్పించు కోవడమంటే రాజకీయ ఆత్మహత్య వంటిదని ఆయన అన్నారు. సభసజావుగా లేదని తిరస్కరించడం స్పీకర్‌కు తగదన్న యనమల సభను సజావుగా నడపాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వెల్‌లో ఆందోళన చేసే అన్నాడీఎంకే బీజేపీ మిత్రపక్షమే కదా అన్న ఆయన అవిశ్వాసం నుంచి తప్పించుకునేందుకు బీజేపీ మిత్రపక్షాలతో ఆందోళన చేయిస్తోందన్నారు. అవిశ్వాసం నుంచి కేంద్రం పారిపోతోంది అనడానికి ఇదే నిదర్శనమని యనమల అన్నారు.

పవన్ ఇచ్చిన మార్కులు ఎవరికి్కావాలి?


ఏపీ రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, సూర్య ప్రతినిధి : జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రెండు రాష్ట్రాల సీఎంలకు పవన్ మార్కులేస్తున్నారని, అసలు ఆయన మార్కెలెవరికి కావాలి? అని పేర్కొన్నారు. వైసీపీ అధినేత జగన్, పవన్ మోడీకి కోవర్టులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ అవిశ్వాసానికి మద్దతు ఇస్తుంటే దానికి భిన్నంగా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. కేంద్రం రాసిచ్చిన స్క్రిప్టనే పవన్ చదివి వినిపించారని తెలిపారు. మొన్నటి మాటలకు, నేటి మాటలకు స్పష్టమైన తేడా ఉందన్నారు. ప్రధాని మోడీ ప్రత్యేక హోదా హామీ ఇవ్వలేదని పవన్ అనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఏపీ బీజేపీ మేనిఫెస్టోలో ప్రత్యేక హోదా అంశాన్ని పెట్టారని ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. పోలవరం కాంట్రాక్టర్లను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ నియమించారని చెప్పారు. మిత్రపక్షంగా పవన్ లేవనెత్తిన అంశాలను పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు కృషిచేశారని చెప్పారు. ప్రజల మనోభా వాలకు వ్యతిరేకంగా పవన్ మాట్లాడటం సరికాదన్నారు.

పవన్ ఆరోపణలు నిరూపించాలి

టీడీపీ నేత వర్ల రామయ్య



వెలగపూడి, సూర్య ప్రతినిధి : జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై టీడీపీ నేత వర్ల రామయ్య మండిపడ్డారు. పవన్ వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని చెప్పారు. ఆరోపణలు చేయడం కాదు, వాటిని నిరూపించాలన్నారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏంతేల్చిందో ఇప్పటి వరకు చెప్పనేలేదన్నారు. కానీ వారం రోజుల్లో మాత్రం మాట మార్చారన్నారు. మీ వెనుక ఎవరున్నారో చెప్పండి లేదా ఎవరి మెప్పు కోసం అలా మాట్లాడుతున్నారో అదన్నా చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ రోజు చిరంజీవి కాంగ్రెస్‌కు సహకరిస్తే ఇప్పుడు పవన్ రాష్ట్ర ప్రయోజనాల పోరాటాన్ని నీరుగార్చాలని చూస్తున్నారని వర్ల రామయ్య ధ్వజమెత్తారు. పవన్ ఎవరో ఇచ్చిన స్క్రిప్టను చదివేస్తే పనైపోతుందని అనుకుంటున్నారని, ఆయనకు ముందు మొసళ్ల పండుగ అని వర్ల దుయ్యబట్టారు. మొన్నటివరకు ప్రత్యేక హోదా మనహక్కు అన్న పవన్ ఇప్పుడు ప్యాకేజీ చాలంటున్నారని విమర్శించారు.

ఆ నిధులు వెనక్కి తీసుకుంటారా!




అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి తీసుకోవడంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. ఎన్నడూ లేని విధంగా నిధులు వెనక్కి తీసకోవడంపై టీడీపీ సభ్యులు బీజేపీ సభ్యులను నిలదీశారు. దీనిపై స్పందించిన బీజేపీ శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఇందులో కేంద్రం నాయకుల ప్రమేయం లేదని, టెక్నికల్ సమస్యవల్ల ఇదంతా జరిగిందని అన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం యూసీలు సమర్పించి ఉంటే తప్పకుండా నిధులు వస్తా యని అన్నారు. దీంతో మంత్రి కాల్వ శ్రీనివాసులు, ప్రభుత్వ విప్ కూన రవి కుమార్ ఎదురుదాడికి దిగారు. రాష్ట్ర ఖజానాకు వచ్చిన నిధులను పీఎంవో వెనక్కు తీసుకోవడం ఎప్పుడూ జరగలేదని కాల్వ శ్రీనివాసులు అన్నారు. యూసీ కారణం కాదని, ప్రధానమంత్రి కార్యాలయం అనుమతి లేదని చూపించి వెనక్కి తీసుకోవడం అన్యాయమని ఆయన అన్నారు. వెనుకబడిన జిల్లాలకు రూ. 350 కోట్లు తిరిగి ఇవ్వాల్సిందేనని కాల్వ డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కొన్ని హక్కులు ఉంటాయని, చట్టాల ప్రకారం రాష్ట్రాలకు ఇవ్వాల్సి నవి ఇవ్వాలని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ డిమాండ్ చేశారు. ఆ నిధులు రాష్ట్రానికి రావాల్సిన హక్కుఅని, వెనుకబడిన జిల్లాలకు నిధుల్ని చట్టం ప్రకారం కేటాయించాల్సిందేనని, దాన ధర్మాలు చేసేది కాదని, కొన్నేళ్లు ఇచ్చారని, ఇప్పుడు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి యనమల రామ కృష్ణుడు అన్నారు. యూసీలు సమర్పించకపోతే అసలు నిధులే కేటాయించరని ఆయన తెలిపారు.



సింగిల్ విండో సిస్టమ్‌తో అనుమతులు

అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతున్నతమైన ఇండస్ట్రీయల్, ఎలక్ట్రానిక్, ఐటీ, ఎంఎస్ఎం ఈ పాలసీ అమలు సింగిల్ విండో సిస్టమ్ విధానంతో మూడు వారాల్లో 22 అనుమతు లు ఇచ్చేలా ఆంధ్రప్రదేశ్ చర్యలు తీసుకోవడంతో ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి అనేక జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీలు ఏపీకి వస్తున్నాయని, అదే విధంగా పెట్టుబడులు పెట్టేందుకు అనువైన రాష్ట్రాల్లో ఏపీ మూడవ స్థానంలో ఉండటం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి అమరనాథ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన చిత్తూరు జిల్లాలోని మదనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ని తంబాలపల్లి, పీలేరు, కుప్పం, పలమనేరు, మదనపల్లి ప్రాంతాల్లో పెట్టు బడులు పెట్టేందుకు ఎన్ని కోట్లతో ఎన్ని కంపెనీలు ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి? ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి? మదనపల్లి ప్రాతంలో ఆటో నగర్, విడిభాగాల పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం ఏదైనా చర్యలు చేపడుతోందా? అదే విధంగా మదనపల్లి తో పాటు అనంతవురం జిల్లాలోని 112 మండలాల్లో టమోటా ఎక్కువగా పండిస్తు న్నారు. ఈ ప్రాంతంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందా? అని పల్లె రఘునాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.



4800 మందికి ఉపాధి అవకాశాలు : అమర్‌నాథ్‌రెడ్డి



దీనికి పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ మదనపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలో రూ.448 కోట్ల పెట్టుబడులతో 4800 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ పరిశ్రమల నుంచి ప్రభుత్వం ఏఓయూ కుదర్చుకున్నట్లు తెలిపారు. రూ.130 కోట్లతో 1283 మందికి ఎంఎస్ ఈఎం ద్వారా ఎంఓయూ కుదర్చుకున్నట్లు వెల్లడించారు. కుర్లాన్, వైష్ణావి ఫుడ్, ఎస్ఆర్‌కె ఫుడ్, బ్రిటా నియా, అరబిందో కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు. అలాగే మదనపల్లి ప్రాంతంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కదిరి నియోజకవర్గంలో ఎమ్ఎస్ఎంఎల్ పార్క్ ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎం ఎస్ ఎం ఎల్ పార్క్ లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.

తెలుగు సినీ పరిశ్రమకు ఏమైంది?


టీడీపీ ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్



అమరావతి, సూర్య ప్రతినిధి : టీడీపీ ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్ తెలుగు చిత్ర పరిశ్రమపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేస్తున్నా, పట్టించుకోవడం లేదంటూ సినీ హీరోలు, నటులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. జల్లికట్టు అంశంలో తమిళ ప్రజలకు అక్కడి చిత్ర పరిశ్రమ అండగా ఉందన్నారు. టాలీవుడ్‌కు ఏమైందని ప్రశ్నించారు. పోరాడే చేవ చచ్చిపోయిందా? అని నిలదీశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా, కేటీఆర్, కవిత పలువురు నాయకులు ఏపీ పోరాటానికి మద్దతు పలికితే అక్కడే ఉంటున్న తెలుగు చిత్ర పరిశ్రమలోని ఒక్కరూ కూడా దీనిపై మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. తమిళ నటీనటులను చూసైనా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇకనైనా ఉద్యమించకపోతే ఐదు కోట్ల ఆంధ్రులు సినీ పరిశ్రమను వెలివేస్తారని రాజేంద్ర ప్రసాద్ హెచ్చరించారు.


ఆ విషయాలు పవన్‌కు తెలియవా?

ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ




అమరావతి, సూర్య ప్రతినిధి : జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వ్యాఖ్య లు గందరగోళం సృష్టిస్తున్నాయని ఏపి పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ విమర్శించారు. టీడీపీ ఎంపీలు పార్లమెంట్‌లో పోరాడుతుంటే పవన్ విజయవాడలో కూర్చున్నారంటూ అధికారంలోకి వస్తే పదేళ్ళు హోదా ఇస్తామని బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన విషయం పవన్‌కు తెలియదా? అని ప్రశ్నించారు. పవన్ రోజుకో రకంగా మాట్లాడుతున్నారన్న నారాయణ, ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతిలో మోడీ చెప్పలేదా? ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని మోదీ అనలేదా? ఇవన్నీ పవన్ కల్యాణ్‌కు తెలియవా? అని ప్రశ్నలు గుప్పించారు. ఎవరో చెప్పారని, కలలో వచ్చిందని పవన్ మాట్లా డటం సరికాదన్నారు. పోలవరంపై పవన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, పవన్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల్లో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని, లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు గట్టెక్కిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణానికి లక్ష కోట్లు ఖర్చవుతుందన్న ఆయన, కేవలం పరిపాలనా నగరానికి మాత్రమే నిధులు కోరుతున్నామని, అంచనాల ప్రతిపాదనలు కేంద్రానికి పంపించామని తెలి పారు. మాస్టర్ ప్లాన్‌ను నోటిఫై చేసి ప్రజల సలహాలు తీసుకున్నామన్నారు.

కుటిల రాజకీయాలు తగవు : ఏఐసీసీ



విజయవాడ, సూర్య బ్యూరో : ఎపి రాష్ట్ర హక్కులను సాధించుకోవడంలో, ప్రయోజనాలను కాపాడుకోవడం కన్నా కుటిల రాజకీయాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవహరించడం దారుణమని, మోడీ సర్కారు పై అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు కోరవద్దని, తనకు తానుగా ఆ పార్టీయే మద్దతు ప్రకటించిందని చంద్రబాబు తన ఎంపీలకు దిశానిర్దేశం ఇవ్వడమే ఇందుకు నిదర్శనం ఏఐసీసీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజి మంగళవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకుంటున్నవారెవరూ ఈ విధంగా వ్యవహరించరన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై జాతీయ స్థాయిలో ఉద్య మం ఊపందుకుంటున్న తరుణంలో మోడీ సర్కారు మెడలు వంచడానికి కలిసివచ్చే అన్ని పార్టీలను కలువుకుని ఢిల్లీ స్థాయిలో ఆందోళన ఉధృతం చేయాల్సిన చంద్రబాబు నాయుడు అమరావతిలో కూర్చొని టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహించు కుంటూ నక్క జిత్తులు ప్రదర్శించడం శోచనీయమన్నారు. మొదట వైసీపీ అవిశ్వా సానికి మద్దతు ప్రకటించి గంటల వ్యవధిలోనే తామే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారన్నారు. ఇప్పటికీ చిత్తశుద్ధి లేకుండా వ్యవహ రిస్తు న్నారన్నారు. దేశానికి చేటుగా పరిణమించే నరేంద్ర మోడీ సర్కారు నిర్ణయా లను, నియంతృత్వ పోకడలను ఎప్పటికప్పుడు ఎండగడు తున్న కాంగ్రెస్ పార్టీ ఉత్తర భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా వుంజుకున్న దన్నారు. మోడీ మాయ నుంచి దేశ ప్రజలు బయటపడుతున్నారు.

జిల్లా అభివృద్ధిని మరిచిన కేంద్రం




- వెనుకబడిన జిల్లాగా ప్రకాశాన్ని ప్రకటించాలి
- ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలి
- ఒరిస్సా తరహాలో ఏపీలో జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలివ్వాలి
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి

అమరావతి, సూర్యప్రతినిధి : వెనుకబడిన ప్రకాశం జిల్లాకు నిధులు కేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలు స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఏపికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయడం దుర్మార్గమన్నారు. ఓరిస్సా తరహాలో ఏపికి ప్రత్యేక ప్యాకేజీ కల్పిస్తామని పార్లమెంట్ సాక్షిగా యూపీఏ ప్రభుత్వం ప్రకటించింది. కాని ఆ విధంగా అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. ఓరిస్సాలో కోలక్‌పేట్ బోలంగిరి, కలహండి ప్యాకేజీ క్రింద 8 జిల్లాలకు ఇప్పటి వరకు రూ 5,500 కోట్లు ఇవ్వడం జరిగింది, యూపి, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో గునాల్‌ఖండ్ ప్యాకేజీ క్రింద రూ 7,200 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కాని ఏపికి మాత్రం కేవలం వెయ్యి కోట్లు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. ఏపికి కూడా ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం అదే విధంగా రాష్ట్రంలోనే వెనుబాటు తనానికి గురైన ప్రకాశం జిల్లా అభివృద్ధిలో అమడ దూరంలో ఉందన్నారు. విద్య, వైద్య, వెనుబాటు తనానికి గురైయ్యిందన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వారు జిల్లాలో ఎక్కవని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలకు అధిక నిధులు కేటాయించి ప్రజా ఆర్థికోన్నతికి పాటుపడాలన్నారు. జిల్లాను వెనుబడిన జిల్లాగా ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే ప్రకాశం జిల్లాను వెనుబడిన జిల్లా జాబితాలో చేర్చాలని పేర్కొన్నారు. నిధులు కేటా యింపులో ఏపికి తీవ్ర అన్యాయం ఎదుర్కొందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ఏపితో పాటు, జిల్లాను అన్నీ విధాల ఆదుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికమార్ సభ దృష్టికి తీసుకెళ్లారు.

‘బీజేపీ 19 పొరపాట్లు చేసింది’

ఏపీ మార్కెటింగ్ శాఖ మంత్రి మంత్రి ఆదినారాయణరెడ్డి



వెలగపూడి, సూర్య ప్రతినిధి : బీజేపీ 19 పొరపాట్లు చేసిందని, ఆ పార్టీకి 19 యుగాల పాటు శాపం తగులుతుందని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాల నిధులను కేంద్రం వెనక్కి తీసుకోవడంపై మంగళవారం అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న మంత్రి ఆదినారాయణరెడ్డి బీజేపీనుద్దేశించి పైవిధంగా వ్యాఖ్యానించారు. అలాగే మరో మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొత్తం పీఎంవో చుట్టూ తిరుగుతోందని, వెనుకబడిన జిల్లాలకు రూ.24,300 కోట్లు విడుదల చేయాల్సిందేనని, అంతేగాక వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేర్చాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా చర్చలో పాల్గొన్న బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ వెనుకబడిన జిల్లాలకు రూ.350 కోట్లు తీసుకొస్తామని మేం చెప్పినట్టు తన మాటలు వక్రీకరిస్తు న్నారని ఆయన అన్నారు.


రాజకీయ అవసరాల కోసం ప్రాంతాలు, కులాలు, మతాల వారీగా

ప్రజలనుటీడీపీ విడదీస్తోంది : బిజెపి

విజయవాడ, సూర్య బ్యూరో : రాజకీయ అవసరాల కోసం తెలుగుదేశం పార్టీ ప్రాంతాలు, కులాలు, మతాల వారీగా ప్రజలను విడదీస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యాంకిషోర్ ఆరోపించారు. రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంకిషోర్ మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులకు జగన్, పవన్ ఫోబియా పట్టుకుందన్నారు. విభజన చట్టంలోని అంశాలను 85 శాతం పూర్తి చేసి మిగతావి కూడా ఏర్పాటుచేస్తామని కేంద్రం చెబుతున్నా రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక హోదా అంశాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. హోదా గురించి పోరాడాలని సినీనటులను బెదిరించడం సరికాదన్నారు. జాతీయ సగటుకన్నా 4శాతం వృద్ధి రేటు సాధించినట్లు ప్రకటించుకున్న ముఖ్యమంత్రి కేంద్ర సహకారం లేకుండా వృద్ధి ఎలా సాధ్యం అయిందో చెప్పాలన్నారు. బిజెపికి రాజకీయ లబ్దిపొందాలని లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమన్నారు. ఇతర రాష్ట్రాల కంటే అధికంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి గ్రాంట్లు అయిదేళ్లలో రూ.1,55,000 కోట్లు వచ్చాయని చెప్పారు. 2013-14లో 9 వేల కోట్లు, 2014-15లో 21,799 కోట్లు, 201516లో 21,927 కోట్లు, 201617లో 23,346 కోట్లు, 201718లో 37,548 కోట్లు అందగా, 201819లో రూ. 50,696 వస్తాయని అంచనా వేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిందన్నారు. హోదా కన్నా అదనంగా సాయం రాష్ట్రానికి వస్తుందని దీని ద్వారా అర్థం అవుతుందన్నారు. చంద్రబాబు రెండు నాల్కల ధోరణిని ప్రజలు గమనించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జి పి.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



పక్షులు, మూగజీవాల దాహార్తిని తీరుద్దాం



విజయవాడ, సూర్య బ్యూరో : మనిషికేదైనా కావాలంటే నోరు తెరచి అడుగుతాడు. మరి నోరు లేని మూగజీవాలు మాత్రం వాటికి దొరికింది తినడం లేకపోతే ఆకలితోనూ దాహార్తితోనూ అల్లాడటం చూస్తాం. ముఖ్యంగా వేసవిలో మూగ జీవాల దాహార్తిని తీర్చేందుకు నగరంలో కొంతమంది తమ నివాసాల ఎదుట నీటి తొట్టెలు ఏర్పాటు చేసి అందులో నీరు నింపి మూగజీవాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. రోడ్ల వెంబడి వెళుతున్న మూగ జీవాలు ఈ నీటి తొట్టెల్లో నీరు త్రాగుతూ వాటి దాహార్తిని తీర్చుకుంటున్నాయి. కొందరు మానవతావాదులు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ప్రతిఒక్కరూ అభినందిస్తున్నారు. ఇదే ప్రయత్నాన్ని నగరవాసులందరూ వేసవి కాలం పూర్తయ్యే వరకూ ఆచరణలో అమలుచేస్తే మూగజీవాలను రక్షించుకున్న వారమవుతాం. ఇది పెద్ద ఖర్చు కూడా కాదు. కేవలం ఒక చిన్న నీటి తొట్టెను ఇంటి ముందు ఖాళీ స్థలంలో నీడపట్టున ఉంచి అందులో నీరు ఎప్పుడూ అందుబాటులో ఉంచేలా చూస్తే చాలు. ఈ చిన్న ప్రయత్నంతో మూగజీవాలను, పక్షులను కాపాడుకుందాం. ఈరోజే మన ఇంటి ముందు ఒక నీటి తొట్టెను ఏర్పాటు చేసి పక్షులు, మూగజీవాలను ఆదుకుందాం.



మళ్లీ రష్యా అధ్యక్షపీఠంపై పుతిన్

జోసెస్ స్టాలిన్ తర్వాత అత్యధికకాలం ఆ పదవిలో పుతిన్ కొనసాగుతున్నారు. అయితే ఆ పదవిలో ఎక్కువకాలం ఉండాలని భావించిన ఆయన అందుకు అనుగుణంగానే ఎన్నికలకు సిద్ధమయ్యారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ తరహాలోనే తను కూడా వీలైనంత ఎక్కువకాలం ఈ పదవిలో కొనసాగేందుకు ప్లాన్ వేసిన ఆయన దేశ వ్యాప్తంగా ప్రజావసరాలను తీరుస్తూ, ముందుకు సాగటంతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలతో కలివిడిగా ఉండటం ఆయనకు కలసి వచ్చింది. ముందస్తు సర్వేలో పుతిన్ తనకు 69.7 శాతం ఓట్లు రాగా.. ప్రత్యర్ధి ప్రావెల్ గ్రిడినికు 7.1 శాతమే మద్దతు తెలిపినట్లు వివరాలు అందిన నాటి నుంచి ప్రచారం ముమ్మరం చేసి నాలుగో పర్యాయం అగ్రరాజ్యం రష్యా అధ్యక్షుడిగా పీఠాన్ని దక్కించుకున్నారు. 1999 నుంచి దేశాధ్యక్ష పదవీలో ఉన్న పుతిన్ మరోమారు గెలిచి, రష్యాలో తనకు 2024 వరకు తిరుగు ఉండదని నిరూపించుకున్నారు.

రష్యా అధ్యక్ష ఎన్నికల్లో వ్లాదిమిర్ పుతిన్ మరోమారు ఘన విజయం సాధించారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో రష్యా జనం.. పుతిన్‌కే పట్టం కట్టారు. 73.9 శాతం ఓట్లతో నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గత రెండు దశాబ్దాలు గా రష్యాను ఏలుతున్న పుతిన్‌కు అక్కడి ప్రజలు మరోసారి అవకాశం ఇచ్చారు. బరిలో ఏడుగురు అభ్యర్థులుండగా.. ప్రధాన ప్రత్యర్థి అయిన అలెక్సీ నావల్నీ.. న్యాయపరమైన చిక్కులతో పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో పుతిన్ గెలువు.. లాంఛనమే అయ్యింది.

రష్యాలో ఏకంగా 11 టైమ్ జోన్లు ఉండటంతో.. శనివారం అర్ధరాత్రి మొదలైన ఎన్నికలు.. ఆదివారం అర్ధరాత్రి వరకు సాగాయి. మొత్తం 10 కోట్ల 7 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెజారిటీ ఓట్లు.. పుతిన్ కే పడినట్లు అక్కడి ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. 2000 నుంచి 2008 వరకు రెండు సార్లు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన పుతిన్.. ఆ తర్వాత నాలుగేళ్లు ప్రధానిగా పనిచేశారు. 2012 లో మూడోసారి అధ్యక్షుడైన తర్వాత.. ప్రస్తుతం మరోసారి అదే పదవికి ఎన్నికయ్యారు. పుతిన్ పై రష్యా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనా.. అతన్ని మించిన నాయకుడు అక్కడెవరూ లేకపోవడంతో.. పుతిన్ వైపే మొగ్గుచూపాల్సి వచ్చింది.

. రష్య వ్యాప్తంగా 10కోట్ల 7 లక్షల మంది ఓటర్లు ఉండగా ఈ ఎన్నికల్లో పుతిన్‌కు 73.9 శాతం ఓట్లు వచ్చినట్లు అధికారిక వర్గాల సమాచారం. దాదావు రెండు దశాబ్ధాలుగా పుతిన్ రష్యాకు అధ్యక్షుడిగా, ప్రధానిగా కొనసాగుతున్నారు. తాజా ఎంపికతో నాలుగో పర్యాయం ఆయన అధ్యక్ష స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు అయ్యింది.

ప్రత్యర్ధి బహిష్కరణ

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు గట్టి పోటీ ఇవ్వగల ఏకైక నేతగా 41 సంవత్సరాల అలెక్సీ నావల్‌ని కి పేరుంది. అవినీతి వ్యతిరేక ఉద్యమం, పుతిన్ వ్యతిరేక ఆందోళనలతో నావల్నీ పేరొందారు. అయితే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలు రుజువవ్వడంతో ఎన్నికల్లో పోటీ చేయటానికి అనర్హుడని ఎన్నికల సంఘం ప్రకటించింది. కిరోవ్ రాష్ట్ర గవర్నర్‌కు సలహాదారుగా పనిచేస్తున్న సమయంలో ప్రభుత్వ టింబర్ కంపెనీ కిరోవ్లస్‌లో 16 మిలియన్ రూబుల్స్ (5 లక్షల డాలర్ల) అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆయనకు శిక్ష పడింది. ఈ కేసులో 5సంవత్సరాల బహిష్కరణ విధించారు. కానీ కేసు విచారణ సరిగా లేదంటూ 'యూరోపియన్ కోర్ట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్' న్యాయస్థానం శిక్షను రద్దు చేసింది. అయినప్పటికీ ఇసి ఈ కేసు పునర్విచారణ చేపట్టి నావల్‌ని తిరిగి అదే శిక్షను ప్రస్తుతం ఖరారు చేసింది. అయితే తనపై ఉన్న అవినీతి కేసుల పునర్విచారణవిషయంపై అధ్యక్షుడి అభ్యర్థిత్వానికి నావల్ దాఖలు చేసిన నేమినేషన్‌ను పరిశీలించిన ఎన్నికల సంఘంలో ఉండే 13 మంది సభ్యుల్లో 12 మంది తిరస్కరిం చాలని నిర్ణయించినట్లు ఎన్నికల సంఘం అధ్యక్షురాలు ఎల్లా పామ్ఫిలోవా తెలిపారు. దీంతో ఆయన ప్రస్తుత ఆధ్యక్ష ఎన్నికలతో సహా 5సంవత్సరాల పాటు మిగిలిన ఎన్నికలలో పాల్గొనకుండా బహిష్కరణకు గురయ్యారు. అయితే.. ఈ అవినీతి ఆరోపణలు రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నవని, తనని ఎన్నికల నుంచి తప్పించేందుకు పుతిన్ వేసిన ఎత్తుగడగా నావల్నీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో 2018 మార్చిలో జరిగే అధ్యక్ష ఎన్నికలను బహిష్క రించాలంటూ తన మద్దతు దారులకు నావల్నీ పిలువునిచ్చారు. ఎన్నికల్లో అనుకూల వర్గానికి చెందిన వారినే తనకు పోటీదా రులుగా ఎంచుకుని విజయం దక్కించుకున్నారని ఎద్దేవా చేసారాయన .

2024లో రిటైర్మెంట్

మరోవైపు వరుస విజయాలతో అధ్యక్ష పీఠాన్ని జీవితాంతం అనుభవించేందుకు పుతిన్ పక్కా ప్రణాళికలు రూపొందించారంటూ వస్తున్న మీడియా కథనాలను ఆయన స్వయంగా ఖండించారు. జీవితకాలం అధ్యక్షుడిగా కొనసాగాలన్న కోరిక లేదు, 2024 తరువాత తాను రాజకీయాలకు స్వస్తి పలకనున్నట్లు ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు.

అధ్యక్షుడిగా... ప్రధానిగా...

2000 నుండి 2008 వరకు రష్యా అధ్యక్షుడిగా ఉన్న పుతిన్ ఆ తర్వాత నాలుగేళ్ళ పాటు ప్రధానిగా కొనసాగారు. 2012లో మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రష్యాలో పుతిన్ ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న అలెక్సీ నావల్నీని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించారు. భారత కాలమానం ప్రకారంగా శనివారం నాడు రష్యా అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. అయితే ఈ ఎన్నికల్లో పుతిన్ ఘన విజయం సాధించినట్టు అధికారులు ప్రకటించారు. 2012తో పోలిస్తే పుతిన్‌కు వచ్చిన ఓట్ల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పుతిన్ సమీప ప్రత్యర్థి కమ్యూనిష్టు పార్టీ అభ్యర్థిగా ఉన్న పావెల్ గృడీనిన్ సుమారు 11 శాతం ఓట్లను సాధించాడు.



అధ్యక్షుడిగా స్టాలిన్ రికార్డు

1924లో లెనిన్ మరణానంతరం అధికారం కోసం పార్టీలో తనకు ప్రత్యర్ధిగా ఉన్న లియాన్ ట్రాట్స్కీని సోనియట్ యూనియన్ నుండి వెళ్ళగొట్టి అధికారంలోకి వచ్చిన స్టాలిన్ మరణించే వరకు అధ్యక్షుడిగా కొనసాగారు. వ్యవసాయాన్ని సమిష్టీకరించడం, వేగవంతమైన పారిశ్రామికీకరణలో తనమార్కు దక్కించుకున్న ఆయన 1940 నాటికిప్రపంచం మొత్తంలోని 40% ఆహారం సోవియట్ సమాఖ్య లోనే ఉత్పత్తి అయ్యేలా చేయగలిగారు. రష్యా రాజకీయ ప్రక్షాళన పేరుతోఅనేక మంది రాజకీయ ప్రత్యర్థులని అరెస్ట్ చెయ్యడం, జైలుశిక్షలు లేదా మరణ శిక్షలు విధించడం అప్పటిలో సంచలనమైంది. రెండో ప్రపంచయుద్ధానికి కారణమైన నాజీ జర్మనీ ఓటమికి స్టాలిన్ అధ్వర్యంలో రష్యా సాగించిన పోరాటం ప్రశంసాపూర్వకమైనదే అయినప్పటికీ ఎంతో నష్టాన్ని చవి చూసింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత స్టాలిన్ నాయకత్వంలో సోవియట్ యూనియన్ ఒక సూపర్ పవర్‌గా రూపొంది, ఆ స్థానం సుమారు నాలుగు దశాబ్దాలు (1991 వరకు) కొనసాగింది.







ముహూర్తం కుదిరింది!



త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటించే ఇంకా పేరు పెట్టని చిత్రం రెగ్యులర్ షూట్‌కి ముహూర్తం పెట్టేశారు. ఏప్రిల్ 12 నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూట్ మొదలు కానుంది.

పవన్ కళ్యాణ్‌తో రూపొందించిన 'అజ్ఞాతవాసి' అసాధారణ రీతిలో అపజయం పాలైన నేపధ్యంలో.. ఈ చిత్రంపై త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. ఎన్టీఆర్ గెటప్ దగ్గర నుంచి, హీరోయిన్లు, మ్యూజిక్ డైరెక్టర్ వంటి అన్ని విషయాల్లో ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

ఎన్టీఆర్ సరసన పూజా హెగ్డే నటిస్తున్న ఈ చిత్రంలో మరో హీరోయిన్ కూడా ఉంటుందని, ఇద్దరు ముగ్గుర్ని ఇప్పటికే షార్ట్ లిస్ట్ చేశారని, త్వరలోనే ఆ హీరోయిన్ ఎవరన్నది ప్రకటిస్తారనితెలుస్తోంది!!

ముచ్చటగా మూడోసారి!



అల్లు అర్జున్ నటించిన 'ఆర్య'తో దర్శకుడిగా అరంగేట్రం చేసిన సుకుమార్, ఆ తర్వాత అతనితో 'ఆర్య-2' చేయడం తెలిసిందే. 'ఆర్య' అంత కాకపోయినా.. 'ఆర్య-2' కూడా మంచి విజయాన్నే సాధించింది. అప్పట్లో రాష్ట్ర విభజన గొడవలు ఓ రేంజ్‌లో జరగడం ఈ చిత్రం విజయావకాశాల్ని కొంత మేర ప్రభావితం చేసింది. అవి తట్టుకొని కూడా ఈ చిత్రం విజయతీరం చేరింది.

ఇప్పుడు మళ్లీ అల్లు అర్జున్-సుకుమార్ కాంబినేషన్‌లో ముచ్చటగా మూడో చిత్రం తెరకెక్కే అవకాశముందని తెలుస్తోంది. 'నా పేరు సూర్య' అనంతరం అల్లు అర్జున్ ఇంకా తన తదుపరి సినిమాకి కమిట్ కాలేదు. అలాగే సుకుమార్ కూడా 'రంగస్థలం' తర్వాత ఇంకా ఏ సినిమా ఒప్పుకోలేదు.

'రంగస్థలం' సినిమా ట్రయిలర్‌కి, సాంగ్స్‌కి అనూహ్యమైన స్పందన వస్తుండడం, తన కెరీర్‌లోనే 'రంగస్థలం' ఓ కలికితురాయిగా నిలిచిపోతుందని రామ్ చరణ్ చెప్పడం, ఓ తండ్రిగా గర్వపడుతూనే, ఓ నటుడిగా ఈర్ష్యపడుతున్నానని చిరంజీవి ప్రకటించడం వంటి అంశాలు 'రంగస్థలం'పై మొన్నటివరకు ఉన్న నెగటివ్ ప్రచారానికి చెక్ చెప్పి.. ఆ సినిమాపై విపరీతమైన హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ నేపధ్యంలో సుకుమార్-అల్లు అర్జున్ కలయికలో ఓ భారీ చిత్రం తీసేందుకు గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది!!

నేరుగా నెట్‌లోకి





గత కొంతకాలంగా ఆండియన్ అనే రష్యన్‌తో సహ జీవనం చేస్తున్న శ్రియ ఈనెల 12న ముంబయిలో తనుంటున్న అపార్ట్‌మెంట్‌లో అత్యంత నిరాడంబరంగా పెళ్లి చేసుకోవడం తెలిసిందే. తనుండే గేటెడ్ కమ్యూనిటీలోనే ఉంటున్న షబానా అజ్మీ, మనోజ్ బాజ్‌పాయిలను తప్ప ఇంకెవ్వరినీ పెళ్లికి పిలవకున్న శ్రియ ఇప్పుడు తన పెళ్లి ఫోటోలు, వీడియోను నెట్‌లో అప్‌లోడ్ చేసింది. విడుదలైన కొన్ని గంటల్లోనే లక్షలాదిమంది వీటిని వీక్షించడం విశేషం.

ఇటీవలకాలంలో రహస్యంగా పెళ్లి చేసుకోవడం సెలబ్రిటీ స్టేటస్‌కి సింబల్‌గా మారింది. కాబట్టి.. పెళ్లి సింపుల్‌గా, సీక్రెట్‌గా చేసుకోవడాన్ని ఎవరూ తప్పుబట్టరు. కానీ, రిసెప్షన్ ఇచ్చే ఆలోచన కూడా శ్రియకు లేనట్లుందని శ్రియ సన్నిహితులు చెబుతున్నారు.

ఇకపోతే, పెళ్లయ్యాక నటనను స్వస్తి చెప్పడం కానీ, కనీసం కామా పెట్టడం కానీ శ్రియకు ఇష్టం లేదని తెలుస్తోంది. తెలుగులో ప్రస్తుతం 'వీరభోగ వసంతరాయలు'తోపాటు, వెంకటేష్‌తో 'ఆటా నాదే.. వేటా నాదే' చేస్తున్న శ్రియ.. మరిన్ని సినిమాలకు ఇటు తెలుగులోనూ, అటు తమిళ, హిందీ భాషల్లోనూ సంతకాలు చేసేందుకు సమాయత్తమవుతోందని సమాచారం!!

కేక పుట్టిస్తున్న కళ్యాణ్‌రామ్



పటాస్' తర్వాత కళ్యాణ్‌రామ్ నటించిన 'ఇజం, షేర్' చిత్రాలు రెండూ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. అయినా సరే, కళ్యాణ్‌రామ్ తాజా చిత్రం 'ఎం.ఎల్.ఎ'పై అనూహ్యమైన రీతిలో అంచనాలు ఏర్పడడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. అంతేకాదు.. ఈ చిత్రం అనంతరం కళ్యాణ్‌రామ్ నటిస్తున్న 'నా నువ్వే'కి కూడా ఇప్పటికే మంచి క్రేజ్ ఏర్పడింది.

కళ్యాణ్‌రామ్ కూడా మునుపటిలా కాకుండా, తన సినిమాల్లో నటించే హీరోయిన్లు, పని చేసే సాంకేతిక నిపుణుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెడుతుండడం మంచి ఫలితాలనిస్తోంది.

'ఎం.ఎల్.ఎ'లో కళ్యాణ్‌రామ్‌తో కాజల్ జత కట్టగా, 'నా నువ్వే'లో తమన్నా కళ్యాణ్‌రామ్ సరసన నటిస్తోంది. ఈ రెండు చిత్రాల అనంతరం 'ఉయ్యాల జంపాల' ఫేమ్ విరించి వర్మ దర్శకత్వంలో కళ్యాణ్‌రామ్‌తో జెమిని కిరణ్ నిర్మించే చిత్రంలోనూ ఓ ఇద్దరు క్రేజీ హీరోయిన్స్‌ని తీసుకోనున్నారని తెలుస్తోంది.

మరోవైపు నిర్మాతగానూ కళ్యాణ్‌రామ్ మంచి స్వింగ్ మీదున్నారు. తన తమ్ముడు ఎన్టీఆర్‌తో 'జై లవకుశ' చిత్రాన్ని నిర్మించి నిర్మాతగా భారీ హిట్ అందుకొన్న కళ్యాణ్‌రామ్.. త్వరలోనే మరో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

ఉపేంద్ర మాధవ్ దర్శకుడిగా పరిచయమవుతున్న 'ఎం.ఎల్.ఎ' ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రానుందన్న విషయం తెలిసిందే. బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్-పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్స్‌పై టి.జి.విశ్వప్రసాద్ సమర్పణలో కిరణ్‌రెడ్డి-భరత్ చౌదరి ఈ చిత్రాన్ని సంయుక్తగా నిర్మించారు. మణిశర్మ సంగీతం సమకూర్చారు!!



అరుదైన గౌరవం

ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ కమిషన్ ఫర్ డిప్లమాటిక్ రిలేషన్స్, హ్యూమన్ రైట్స్ పీస్.. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నటుడు, సమాజ సేవకుడు డాక్టర్ వి.కె.నరేష్‌ను కౌన్సిల్ జనరల్ (కల్చరల్ ఎఫైర్స్)గా నియమించింది. మార్చి 17న ఫిలిప్పినీస్ రాజధాని మనీలాలో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫిలిప్పినీస్ దేశాధ్యక్షుడు రోడిగ్రో ఆర్.దుటురోస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ ప్రమాణ స్వీకరణోత్సవానికి 1500 మంది ఆగ్నేయ ఆసియా దేశాల ప్రముఖులు, ప్రతినిధులు హాజరవ్వడం విశేషం.

బెంగుళూరులో బృందావనం



జస్ట్ ఎంటరర్‌టైన్‌మెంట్ క్రియేషన్స్ పతాకంపై తేజ డైమండ్స్ సికింద్రాబాద్ అధినేత శ్రీనివాస్ వంగల మరియు ప్రభాకర్ రెడ్డి కుమార్తె (యన్.అర్. ఐ) నిర్మాతలుగా రచయిత శ్రీధర్ సీపాన దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'బృందావనమది అందరిది'. ఈ చిత్రం మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా శ్రీధర్ సీపాన మాట్లాడుతూ.. దర్శకుడిగా నేను కొత్త అన్న ఫీలింగ్ కలగకుండా మా టీమ్ మొత్తం ఎంతో సపోర్ట్ చేస్తోంది. మొదటి షెడ్యూల్ వైజాగ్‌లో సక్సెస్‌ఫుల్‌గా పూర్తయ్యింది. రెండో షెడ్యూల్ బెంగుళూరులో, మూడవ షెడ్యూల్ హైద్రాబాద్‌లో జరగనుంది' అన్నారు!

సరసానికి సైరా అంటున్న నయనతార



దుర్యోధనుడికి, రావణాసురుడికి కూడా డ్యూయట్స్ ఉన్నప్పుడు 'సైరా నరసింహారెడ్డి'కి లేకపోతే ఎలా? అందుకే 'సైరా'లో చిరంజీవికి-నయనతారకి నడుమ అద్భుతమైన రొమాంటిక్ ట్రాక్ ఉందని సమాచారం. అయినా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి పోరాటయోధుడిపై మనసు పారేసుకోని మగువలెవరుంటారు?

అయితే ఎంతటి మగధీరుడైనా.. అందరిలాగే నరసిహారెడ్డికి కూడా ఉండేది ఒకే ఒక హృదయం కాబట్టి.. అది నయనతార లాంటి కావ్యనాయకికి ఇచ్చేసి ఉంటాడు. వాస్తవికతకు కొంత కల్పన జోడించి, సురేంద్రరెడ్డి దర్శకత్వంలో రామ్‌చరణ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'సైరా' కోసం చిరంజీవి-నయనతారల నడుమ జరిగే కొన్ని ఆసక్తికర సన్నివేశాల్ని ప్రస్తుతం చిత్రీకరిస్తున్నారు.

మొన్నటివరకు తమిళ చిత్రాల షూటింగ్స్‌తో బిజీగా ఉన్న నయనతార.. ప్రస్తుతం 'సైరా' షూటింగ్‌లో పాల్గొంటోంది. ఈ షెడ్యూల్‌లో నయనతార పార్ట్ మొత్తం షూట్ చేయనున్నారని తెలుస్తోంది.

ఈ చిత్రంలో బాలీవుడ్ సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ కూడా ముఖ్యపాత్ర పోషిస్తుండడం తెలిసిందే. ప్రస్తుతం 'థగ్స్ ఆఫ్ హిందుస్తాన్' చిత్రం షూటింగ్‌లో ఉన్న అమితాబ్ బచ్చన్ కూడా త్వరలోనే 'సైరా' షూటింగ్‌లో పాల్గొనబోతున్నారని సమాచారం!!

గులేబకావళి ఘన విజయం సాధించాలి!



ప్రముఖ నటుడు, దర్శకుడు, నృత్య దర్శకుడు ప్రభుదేవా హీరోగా, హన్సిక హీరోయిన్‌గా.. ప్రముఖ నటి రేవతి ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటించిన తమిళ చిత్రం 'గులేబకావళి'. కల్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం కోలీవుడ్‌లో సంక్రాంతికి విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. కాగా ఇప్పుడు ఈ చిత్రాన్ని అదే పేరుతో సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై మల్కాపురం శివకుమార్ తెలుగులోకి అనువదిస్తున్నారు. ఏప్రిల్ 6న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రానికి వివేక్ మెర్విన్ సంగీతం అందించారు. ఈ సినిమా పాటలను సోమవారం విడుదల చేశారు. బిగ్ సీడీని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విడుదల చేయగా.. ఆడియో సీడీలను ఎన్.శంకర్ విడుదల చేసి, తొలి సీడీని జీవితకి అందించారు.రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. 'ట్రైలర్, పాటలు చూస్తుంటే సినిమా ఎప్పుడెప్పుడు చూద్దామా అనే ఆసక్తి కలుగుతోంది' అన్నారు.మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ.. 'తమిళం రాకున్నా కూడా సినిమా చూసి కామన్ ఆడియెన్‌గా ఎంజాయ్ చేశాను. తెలుగు ప్రేక్షకులకు సినిమా నచ్చుతుందనిపించి.. తెలుగులో అనువాదం చేసి విడుదల చేస్తున్నాను' అన్నారు. తను దర్శకత్వం వహించిన తమిళ చిత్రం తెలుగులో అదే పేరుతో విడుదలవుతుండడం పట్ల దర్శకుడు కళ్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. ఎన్.శంకర్, జీవిత తదితరులు 'గులేబకావళి' ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు!!

మళ్లీ వార్తల్లోకి పూనమ్‌కౌర్



హీరోయిన్‌గా పూనమ్ కౌర్ ఎప్పుడూ పెద్దగా వార్తలకెక్కింది లేదు. ఆమెపై గాసిప్స్ కూడా అంతగా రాలేదు. అయితే ఆమధ్య మాత్రం ఒక రేంజ్‌లో ఆమె పేరు మీడియాలో ముఖ్యంగా సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడం తెలిసిందే.

కొద్ది రోజుల తర్వాత సద్దుమణిగిపోయిన ఆ వివాదం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో నెలకొని ఉన్న ప్రత్యేక పరిస్థితుల్లో మళ్లీ తెర మీదకొస్తోంది. పూనమ్‌కౌర్ కూడా ఇటీవల ఓ కార్యక్రమంలో పాలుపంచుకోవడం అందుకు ఊతమిస్తోంది.

మరి పూనమ్ కౌర్‌కి ఏర్పడుతున్న ఈ పాపులారిటీని క్యాష్ చేసుకోవడానికి మన తెలుగు దర్శకనిర్మాతలు ఎవరైనా ముందుకు వస్తారేమో వేచి చూడాలి!!

సారా జహాసే అచ్ఛా



తెలుగులో పూరి జగన్నాద్ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటించిన 'టెంపర్' చిత్రాన్ని హిందీలో రీమేక్ చేస్తుండడం తెలిసిందే. బాలీవుడ్ టాప్ డైరెక్టర్ రోహిత్ శెట్టి దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో క్రేజీ హీరో రణవీర్ సింగ్ నటించనున్నాడు. అయితే హీరోయిన్ విషయంలో మాత్రం మొన్నటివరకు స్పష్టత లేదు.

శ్రీదేవి కూతురు జాన్వి కపూర్‌ని తీసుకునే అవకాశముందంటూ మొన్నటివరకు వార్తలొచ్చాయి. అలాగే ఆలియాభట్ పేరు కూడా వినిపించింది. అయితే ఈ ఊహాగానాలకు తెర దించుతూ.. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించే అమ్మాయి పేరు ప్రకటించేశాడు దర్శకుడు రోహిత్‌శెట్టి.

తెలుగులో కాజల్ చేసిన క్యారక్టర్ సైఫ్ అలీ ఖాన్ మొదటి భార్య కుమార్తె సారా ఖాన్ చేయనుందని రోహిత్ తేల్చి చెప్పేశాడు. కరీనా కపూర్ ఖాన్‌కి స్వయానా సవతి కూతురైన సారా ఖాన్‌కిది పరిచయ చిత్రం కావడం విశేషం.

ఒకప్పుడు హీరోలు మాత్రమే వారసులుగా వస్తుండేవారు. ఇప్పుడు అమ్మాయిలు.. ఈ విషయంలోనూ వారసత్వం హక్కు కోసం గట్టిగా పోరాటం చేస్తున్నారు!!

సొంత పార్టీలోనే వ్యతిరేకత

అవిశ్వాసంపై మోదీ, అమిత్ షాలు భయపడటానికి కారణం ఇదే

కేంద్రప్రభుత్వంపై టీడీపీ, వైసీపీలు పెట్టిన అవిశ్వాసంపై ఇంత వరకు చర్చ జరగలేదు. ఆందోళనల మధ్యే ప్రతిరోజూ కొన్ని బిల్లులను ఆమోదింపజేసుకోవడం... ఆ తర్వాత సభ ఆర్డర్ లో లేదంటూ వాయిదా వేయడం నిత్యకృత్యమైపోయింది. ఎన్డీయేకు మెజార్టీ ఎంపీల బలం ఉంది. వాస్తవానికి సొంతంగా బీజేపీకే కావాల్సినంత మెజార్టీ ఉంది. ఈ నేపథ్యంలో, అవిశ్వాస తీర్మానం నెగ్గే పరిస్థితి అస్సలు లేదు. అయినప్పటికీ, అవిశ్వాసంపై చర్చను చేపట్టడానికి కేంద్రం ఎందుకు వెనకడుగు వేస్తోందనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతోంది. దీనికి కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతున్న సమాధానం ఇదే.ప్రధాని మోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాల వైఖరి పార్టీలోని పలువురు నేతలకు నచ్చడం లేదట. ఇటీవల త్రివురలో అగ్రనేత అద్వాణీ పట్ల మోదీ వ్యవహరించిన ధోరణితో, బీజేపీ సీనియర్లు షాక్ కు గురయ్యారు. ఈ నేపథ్యంలో, అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగితే కచ్చితంగా ఎంతమంది సభ్యులు సభకు హాజరవుతారో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొందట. 302 మంది ఎంపీల మద్దతు తమకు లభిస్తుందని బీజేపీ పెద్దలు ఓ అంచనాకు వచ్చారు. అయితే, సొంత ఎంపీలపైనే నమ్మకం లేకపోవడంతో... అవిశ్వాస తీర్మానంపై వెనకడుగు వేస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. పరిస్థితులు తలకిందులైతే... అవిశ్వాసం నెగ్గినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. అవిశ్వాసంపై చర్చ జరిగితే ప్రభుత్వ వైఫల్యాలు బయటకు వస్తాయని మోదీ, షా భావిస్తున్నారట. ఇది కర్ణాటక ఎన్నికల్లో ప్రతికూల ఫలితాన్ని చూపిస్తుందని వారు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో, అవిశ్వాసాన్ని చేపట్టకుండా... ఈ వారంలోనే సభను నిరవధిక వాయిదా వేసే అవకాశం ఉందని కూడా చెబుతున్నారు.

కమలనాథులు ఆడుతున్న మైండ్ గేమ్

- అవిశ్వాసానికి, స్పీకర్‌కూ మధ్య అడ్డుగా టీఆర్ఎస్, అన్నాడీఎంకే
- ఎంపీల నిరసనల వెనుక బీజేపీ వ్యూహముందంటున్న విపక్షాలు
- ఆర్థిక బిల్లుకు మాత్రం నిరసనలు అడ్డుకాలేదా?
- నేడు కూడా రభస జరిగే అవకాశం
- రిజర్వేషన్లపై టీఆర్ఎస్ ఆందోళన
- కావేరీ బోర్డు కోసం అన్నాడీఎంకే
- సభను వాయిదా వేస్తున్న స్పీకర్
- మారని కేంద్రం వైఖరి
- ప్రారంభమైన నిమిషానికే లోక్ సభ వాయిదా
- ఆపై నేటికి వాయిదా



న్యూఢిల్లీ: ఎన్డీయేపై అవిశ్వాస తీర్మానంపై చర్చ నేడైనా జరుగుతుందా? టీడీపీ, వైసీపీ ఇచ్చిన తీర్మానాలపై స్పీకర్ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారు? నేడు కూడా రభస జరిగి వాయిదా పడుతుందా? ఇటువంటి ప్రశ్నలతో పార్లమెంట్‌కు వచ్చిన ఎంపీలు, గత రెండు సెషన్లుగా చూసిన సమాధానాన్నే మంగళవారం నాడూ చూశారు. తామిచ్చిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగాలన్న కోరికతో, తొలి పది రోజుల పాటు వెల్ లో నిలబడి నినాదాలతో హోరెత్తించిన తెలుగుదేశం, వైఎస్ఆర్ సీపీ ఎంపీలు, గత రెండు సెషన్లలో మాత్రం బుద్ధిమంతులుగా మారి తమతమ స్థానాల్లో కూర్చున్నారు. ఇదే సమయంలో రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్రాలకే ఇవ్వాలంటూ తెలంగాణ రాష్ట్ర సమితి, కావేరీ నదీ జలాల బోర్డును ఏర్పాటు చేయాలంటూ అన్నాడీఎంకే ఎంపీలు వెల్ లో నిరసనలు తెలుపుతున్నారు. సభ ఆర్డర్ లో లేదని చెబుతూ అవిశ్వాసంపై చర్చ కొనసాగించే పరిస్థితి లేదని అంటూ స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను వాయిదా వేస్తున్నారు. తమ అవిశ్వాస తీర్మానానికి సహకరించాలని టీడీపీ, వైసీపీ సభ్యులు టీఆర్ఎస్, అన్నాడీఎంకే సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నా వారు వినిపించుకునే స్థితిలో లేరు. ఇక బీజేపీ సూచనలతోనే ఈ రెండు పార్టీలూ వెల్ లో నిరసనకు దిగి సభ వాయిదా పడేలా చూస్తున్నాయన్నది కొన్ని విపక్ష పార్టీల ఆరోపణ. తాము ఏపీకి హోదాకు వ్యతిరేకం కాదని, ఇదే సమయంలో తమ డిమాండ్ల సాధనకు ఇంతకన్నా మరో మార్గం లేదని టీఆర్ఎస్ ఎంపీలు వ్యాఖ్యానించారు.

అన్నాడీఎంకే సభ్యులు కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చిన పరిస్థితి. అవిశ్వాసంపై చర్చకు తాము సిద్ధమేనని రాజ్ నాథ్ సింగ్, అనంత్ కుమార్ వంటి కేంద్ర మంత్రులు సభలో వెల్లడించినప్పటికీ, నినాదాల మధ్య చర్చ కొనసాగేందుకు అంగీకరించేది లేదని స్పీకర్ చెప్పకనే చెప్పేశారు. ఆర్థిక బిల్లును మాత్రం నిరసనల మధ్యే ఆమోదింపజేసుకున్న సభ, అవిశ్వాసం విషయంలో భయపడిపోతోందని వైసీపీ విమర్శించింది. ఈ నేపథ్యంలో నేడు ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇక ఒకటిరెండు పార్టీల నిరసనల వెనుక బీజేపీ నేతల హస్తం ఉందని విపక్షాలు విమర్శిస్తున్నాయి.







కేంద్ర ప్రభుత్వంపై టీడీపీ, వైసీపీలు ఇచ్చిన అవిశ్వాసంపై లోక్ సభలో చర్చను చేపట్టే పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఉదయం 11 గంటలకు లోక్ సభ ప్రారంభమైన వెంటనే గందరగోళం నెలకొంది. టీఆర్ఎస్, అన్నాడీఎంకే ఎంపీలు వెల్ లోకి వెళ్లి ఆందోళనకు దిగారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. సభను కొనసాగనివ్వాలని స్పీకర్ సుమిత్రా మహాజన్ కోరినప్పటికీ వారు శాంతించలేదు. దీంతో, ప్రారంభమైన నిమిషానికే మధ్యాహ్నం 12 గంటల వరకు సభను స్పీకర్ వాయిదా వేశారు.

నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా
యువకుని ఆత్మహత్యపై స్పందనేదీ?
శివసేన మౌనం పై కాంగ్రెస్ నిలదీత



ముంబాయి : నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగానే తనువు చాలిస్తున్నానంటూ ఫేస్ బుక్ లో పోస్టు పెట్టి ఈ నెల 16న కరడ్ జిల్లాకు చెందిన శివసేన కార్యకర్త రాహుల్ ఫలాకే ఆత్మహత్యకు పాల్పడడంపై మహారాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ నేత రాధాకృష్ణ విఖే పాటిల్ శివసేనను నిలదీశారు. ఎన్డీయే సర్కారు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల అమాయకులు బలవుతున్నా శివసేన ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్డీఏ మిత్రపక్షం టీడీపీ కేంద్రంపై అవిశ్వాసం పెట్టినా శివసేన కేంద్రానికి ఎందుకు మద్దతిస్తోంది? అని ఆయన ఉద్ధవ్ ఠాక్రేను నిలదీశారు. నోట్ల రద్దు, జీఎస్టీలే కారణమని శివసేన కార్యకర్త ఆత్మహత్యకు పాల్పడినా శివసేన మౌనంగా ఉండడం వెనుక కారణాలు వెల్లడించాలని ఆయ న డిమాండ్ చేశారు.

షాపింగ్ మాల్‌లో సెక్స్ రాకెట్
సీక్రెట్ ఆపరేషన్‌తో బట్టబయలు చేసిన అధికారి!
ఆరుగురు మహిళలు సహా 9 మంది అరెస్ట్



గురుగ్రామ్ : ఓ భారీ షాపింగ్ మాల్ లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న సెక్స్ రాకెట్ ను పోలీసు అధికారి సీక్రెట్ ఆపరేషన్ ద్వారా బట్టబయలు చేసిన ఘటన గురుగ్రామ్ పరిధిలో జరిగింది. మరిన్ని వివరాల్లోకి వెళితే, గురుగ్రామ్ లోని ఓమెక్స్ మాల్ లో ఓయిస్టర్ పేరిట నిర్వహిస్తున్న బ్యూటీ స్పాలో జరుగుతున్న వ్యభిచార దందా జరుగుతూ ఉండగా, ఉప్పందుకున్న ఓ అధికారి కస్టమర్ లా వెళ్లాడు. స్పా మేనేజర్ తో బేరం కుదుర్చుకుని, అక్కడ వ్యభిచారం నిజమేనని తేల్చుకుని, గదిలోపలికి వెళ్లిన తరువాత అక్కడికి సమీపంలోనే ఉన్న తన టీమ్ ను అలర్ట్ చేశారు. ఈ రైడ్ లో మొత్తం 9 మందిని అరెస్ట్ చేశామని, అందులో ఆరుగులు మహిళలు ఉన్నారని, స్పా యజమానులు మాత్రం పట్టుబడలేదని పోలీసులు తెలిపారు. కేసును విచారిస్తున్నట్టు పేర్కొన్నారు.

సమాధిలో పురాతనమద్యం

- క్విన్ రాజవంశ సమాధుల నుంచి వెలికితీత
- ఇత్తడి కెటెల్‌లో 300 మిల్లీ లీటర్ల మద్యం స్వాధీనం
- 2 వేల ఏళ్లనాటి మద్యంగా పేర్కొన్న అధికారులు



బీజింగ్ : చైనాలోని పురాతత్వ శాస్త్రవేత్తలు అత్యంత అరుదైన మద్యాన్ని గుర్తించారు. రెండువేల ఏళ్ల క్రితం పాలించిన క్విన్ రాజవంశానికి చెందిన ఓ సమాధి నుంచి ఇత్తడి కెటెల్ (నీళ్లు పోసుకునే చెంబులాంటి పాత్ర) ను వెలికి తీసిన శాస్త్రవేత్తలు అందులో మద్యం ఉండడాన్ని చూసి ఆశ్చర్యపోయారు. మొత్తం 260 పాత్రలను సమాధి లోంచి వెలికి తీయగా అందులో ఇదొకటి. వీటిలో చాలా వరకు వూజాదికాల్లో ఉపయోగించే వస్తువులు ఉన్నాయి. సహజ సిద్ధమైన ఫైబర్‌తో సీల్ చేసిన ఈ కెటెల్‌లో 300 మిల్లీ లీటర్ల మద్యం ఉన్నట్టు పరిశోధనకారుడు ఝు వీహాంగ్ తెలిపారు. పారదర్శకమైన పాల తెలువులో ఉన్న ఈ మద్యాన్ని వులియబెట్టడం పద్ధతి ద్వారా తయారుచేసి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఈ లిక్కర్‌పై మరిన్ని పరిశోధనలు అవసరమని పేర్కొన్నారు. క్విన్ రాజ్యం రాజధాని అయిన జియాన్‌యాంగ్‌లో అప్పటి వైన్ తాగే పద్ధతులు, తయారీ విధానాలను అర్థం చేసుకునేందుకు మరింత పరిశోధన అవసరమని వివరించారు. తాజాగా బయటపడిన వస్తువుల్లో ఇత్తడితో చేసిన 60 సెంటీమీటర్ల పొడవైన పదునైన కత్తి కూడా ఉన్నట్టు శాస్త్రవేత్తలు తెలిపారు.

డ్రైవర్ లెస్ కారు తొలి యాక్సిడెంట్

- అమెరికాలో ఘటన, ఓ మహిళ మృతి!
- సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను సస్పెండ్ చేసిన ఉబెర్



అరిజోనా : సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు ఇప్పుడిప్పుడే ప్రపంచవ్యాప్తంగా విస్తరించే దిశగా అడుగులు వేస్తుండగా, ఈ కార్లతో ఇబ్బందులూ ఉంటాయని తొలిసారి నిరూపితమైంది. అమెరికాలోని అరిజోనా పరిధిలోని టెంపీ ప్రాంతంలో ఉబెర్ సెల్ఫ్ డ్రైవింగ్ కారు యాక్సిడెంట్ చేయగా, ఓ మహిళ చనిపోయింది. ప్రపంచంలో సెల్ఫ్ డ్రైవింగ్ కార్ యాక్సిడెంట్ లో ప్రాణాలు పోవడం ఇదే తొలిసారి. ఈ ఘటనతో అమెరికా, కెనడాల్లో తమ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను సస్పెండ్ చేస్తున్నట్టు ఉబెర్ పేర్కొంది. యాక్సిడెంట్ జరిగిన సమయంలో కారు స్వీయ డ్రైవింగ్ నిబంధనల్లో ఉందని, వెహికిల్ ఆపరేటర్ కూడా స్టీరింగ్ ముందు కూర్చునే ఉన్నాడని టెంపీ పోలీసులు వెల్లడించారు. ఓ క్రాస్ వాక్ వద్ద మహిళ నడుస్తూ వెళుతుండగా, ఈ కారు ఢీకొందని, తీవ్ర గాయాలపాలైన ఆమెను చికిత్స నిమిత్తం తరలించగా, ఆసుపత్రిలో కన్నుమూశారని తెలిపారు. ఈ ఘటనతో డ్రైవర్ లెస్ కార్లపై చేస్తున్న పరీక్షలను నిలిపివేస్తున్నట్టు ఉబెర్ పేర్కొంది. మృతురాలి కుటుంబానికి సంతాపం తెలువుతున్నామని, విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామని ఉబెర్ టెక్నాలజీస్ ప్రతినిధి ఒకరు ట్విట్టర్ ఖాతాలో వెల్లడించారు.

ఏ మతాన్ని అనుసరించాలో వాడిష్టం
పెద్దయ్యాక నా కొడుకే నిర్ణయించుకుంటాడు:
కేరళ ఫుట్ బాల్ ప్లేయర్ వినీత్ వినూత్న ప్రకటన



కొట్టయాం : బాబు జనన ధృవీకరణ పత్రంలో మతం కాలమ్ వద్ద నిల్ గా పేర్కొన్న వినీత్. ఏ మతం అవలంబించాలన్న విషయమై పెద్దైన తరువాత తన కొడుకే నిర్ణయం తీసుకుంటాడని ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) లో కేరళ బ్లాస్టర్స్ తరఫున ఫుట్ బాల్ ఆడుతున్న వినీత్ (29) తెలిపాడు. కేరళలోని కన్నూరుకు చెందిన వినీత్ కు ఆ రాష్ట్రంలో విశేషమైన అభిమానులున్నారు. ఆయన భార్య ఇటీవల పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో జనన జనన ధ్రువీకరణ పత్రంలో బిడ్డది ఏ మతమో వెల్లడించే కాలమ్ వద్ద నిల్ (ఏదీలేదు) అని రాయడం ఆసక్తి రేపుతోంది. దీనిపై ఆయనను ప్రశ్నించగా, ప్రపంచం అంతటికీ ఒకటే మతం ఉంది. అయితే, పాటించే విధానంలోనే వివిధ రకాలు కనిపిస్తాయి అని చెప్పిన బెర్నాడ్‌షా సూక్తిని స్ఫూర్తిగా తీసుకున్నానని తెలిపాడు. మతం గురించి తన కొడుకుదే అంతిమ నిర్ణయమని స్పష్టం చేశాడు. వాడు పెద్దయ్యాక ఏ మతం నచ్చితే దానిని అనుసరిస్తాడని తెలిపాడు.

తిరిగి డ్యూటీలో చేరిన
'ఇండియన్ బ్రేవ్ హార్ట్' చేతన్ చీతా!

- గత సంవత్సరం ఉగ్రవాదులతో పోరాడిన చేతన్
- 9 బులెట్లు తగిలి మృత్యువు అంచులకు
- కోలుకుని తిరిగి విధుల్లో కి
- స్వాగతించిన సహచరులు
- అభినందించిన సిఆర్పీఎఫ్



న్యూఢిల్లీ : ఇండియన్ బ్రేవ్ హార్ట్‌గా పేరు తెచ్చుకుని రెండో అత్యున్నత సైనిక పురస్కారం కీర్తి చక్రను అందుకున్న సీఆర్పీఎఫ్ జవాను చేతన్ కుమార్ చీతా తిరిగి డ్యూటీలో చేరారు. న్యూ ఢిల్లీలోని సీఆర్పీఎఫ్ హెడ్ క్వార్టర్స్ లో కమాండెంట్ గా ఆయన చేరేందుకు వచ్చిన వేళ, సహచరులంతా స్వాగతం పలికారు.

గత సంవత్సరం ఫిబ్రవరిలో ఉత్తర కాశ్మీర్ పరిధిలోని బందిపోరా ప్రాంతంలో ఉగ్రవాదులు దాడి జరిపినప్పుడు వారికి ఎదురొడ్డి పోరాడిన చేతన్, బులెట్ గాయాలతో తీవ్రంగా గాయపడి, మృత్యువు అంచుల వరకూ వెళ్లి వచ్చాడు. ఉగ్రవాదులతో పోరులో చేతన్ కూడా మరణించారనే అందరూ భావించగా, అద్భుత రీతిలో కొన ప్రాణంతో ఆసుపత్రిలో చేరి, మృత్యువుతో పోరాడి తిరిగి డ్యూటీ చేసేంత స్థాయికి కోలుకున్నాడు.

45వ బెటాలియన్ లో కమాండెంట్‌గా ఉన్న చేతన్ శరీరంలో ఉగ్రవాదులు కాల్చిన 9 బుల్లెట్లను వైద్యులు బయటకు తీస్తున్న వేళ కూడా అతను తిరిగి కోలుకుంటాడని చెప్పలేని పరిస్థితి వుండేది. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ట్రామా సెంటర్ లో చికిత్స పొందిన చేతన్, తిరిగి కోలుకోవడం ఎంతో సంతోషకరమని సీఆర్పీ ఎఫ్ అధికారులు వెల్లడించారు.


ఇక భీకర యుద్ధమే
శత్రువులకు చైనా వార్నింగ్

బీజింగ్ : తన భూభాగంలోని ఒక్క ఇంచు స్థలాన్ని కూడా వదులుకోవడానికి చైనా సిద్ధంగా లేదని ఆ దేశ అధ్యక్షుడు జీ జింగ్‌పింగ్ పేర్కొన్నారు. తమ శత్రువులతో భీకర యుద్ధాలు చేసేందుకూ తాము సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. మన భూభాగంలోని ఒక అంగుళాన్ని కూడా చైనా వదులుకోబోదు. శత్రువులతో భీకరమైన యుద్ధాలు చేసేందుకు మనం సంకల్పించాం అని చైనా పార్లమెంటు అయిన నేషనల్ పీపుల్ కాంగ్రెస్ వార్షిక సమావేశాల ముగింపు సందర్భంగా జీ పేర్కొన్నారు. చైనా నుంచి తైవాన్, హాంగ్‌కాంగ్ వీడిపోతాయేమోనన్న భయం ఇటీవల డ్రాగన్‌లో పెరిగిపోతోంది. తైవాన్ స్వయం పాలిత ద్వీపకాగా, ఈ ప్రాంతాన్ని చైనాలో ఐక్యం చేస్తామని కమ్యూనిస్టు నాయకత్వం చెప్తూ వస్తోంది. ఇక హాంగ్‌కాంగ్‌లో చైనా పెత్తనంపై ఆగ్రహా జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. హాంగ్‌కాంగ్ ఒకప్పటి బ్రిటిష్ పాలన ప్రాంతం. ప్రస్తుతం చైనా ప్రత్యేక పాలిత ప్రాంతంగా ఉన్న హాంగ్‌కాంగ్ ప్రజలు చైనా నాయకత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హాంగ్‌కాంగ్ ఆధిపత్యం నుంచి విముక్తి కావాలని హాంగ్‌కాంగ్ ప్రజలు గట్టిగాకోరుకుంటున్నారు. ఇక శత్రువులతో భీకర యుద్ధాలకు సిద్ధమంటూ పేర్కొనడం ద్వారా పరోక్షంగా భారత్‌కు కూడా జీ సంకేతాలు పంపించారని నిపుణులు భావిస్తున్నారు.

బీజేపీ భ్రమలను తొలగించిన టీడీపీ
శివసేన అధికారిక సామ్నా పత్రిక వ్యాఖ్యలు

ముంబాయి : బీజేపీ భ్రమలను టీడీపీ తొలగించిందని శివసేన వ్యాఖ్యానించింది. మరో పాతికేళ్లపాటు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఎవరూ కదిలించలేరన్న బీజేపీ భ్రమలను పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం ప్రవేశాపెట్టడం ద్వారా టీడీపీ బద్దలు కొట్టిందని ఎన్డీఏ మరో భాగస్వామ్య పక్షమైన శివసేన సొంత పత్రిక సామ్నా సంపాదకీయంలో పేర్కొంది. కేంద్ర ప్రభుత్వంపై మిత్రపక్షాల్లో అపనమ్మకం ఏర్పడిందని సామ్నా తెలిపింది. కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఎన్నికల సమయంలో అది భగ్గుమంటుందని సామ్నా అభిప్రాయపడింది.

రాహుల్ స్పీచ్ విని రాజీనామా చేశారు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రసంగం స్ఫూర్తితో ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత రాజీనామా చేశారు. ఇటీవల పార్టీ ప్లీనరీ సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ.. వయోధికులు పార్టీ నుంచి తప్పుకుని యువతకు అవకాశాలు ఇవ్వాలని సూచించారు. దీంతో గోవాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాంతారామ్ నాయక్ ఈ రోజు తన రాజీనామాను రాహుల్ గాంధీకి సమర్పించారు. ఆయనకు ఏప్రిల్ 12వ తేదీకి 72ఏళ్లు నిండనున్నాయి. ప్లీనరీ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ యువ తరం ముందుకు వచ్చి నాయకత్వ పగ్గాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆయన ప్రసంగం స్ఫూర్తితో తాను గోవా కాంగ్రెస్ విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నా అని నాయక్ తెలిపారు. నాయక్ గత ఏడాది జులైలో గోవా కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాహుల్ గాంధీ ప్లీనరీ సమావేశంలో వయసు మీదపడిన వారు పదవుల నుంచి తప్పుకోవాలని సూచనప్రాయంగా వెల్లడించారు. అలాగే పార్టీ కార్యకర్తలు, నాయకత్వానికి మధ్య గోడను తొలగించడం తన ముందున్న తొలి లక్ష్యమని తెలిపారు.

వారిని చంపడం ఆతడు చూడలేదు!

ఐసిస్ ఉగ్రవాదులకు బందీలుగా చిక్కిన 39 మంది భారతీయులు ప్రాణాలతో లేరనే పార్లమెంట్‌లో భారత విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటించింది. అయితే వారిని చంపటం తాను కళ్లారా చూశానంటూ హర్జిత్ మసిహ్ అనే పంజాబ్‌కు చెందిన వ్యక్తి మీడియా ఛానెళ్లకు తెగ ఇంటర్వ్యూలు ఇచ్చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మసిహ్ వ్యవహారంపై విదేశాంగ శాఖ స్పందించింది.

హర్జిత్ మసిహ్ చెబుతున్న కథనాలు అబద్ధమని విదేశాంగ శాఖ మంత్రి సుష్మస్వరాజ్ తెలిపారు. మోసుల్‌లో ఐసిస్ ఉగ్రవాదులకు చిక్కిన బందీల్లో అతను లేనే లేడు. కానీ, ఉగ్రవాదుల నుంచి రక్షించుకునేందుకు అలీగా తన పేరును మార్చుకుని.. కొంతమంది బంగ్లాదేశీయులతో కలిసి తప్పించుకునే యత్నం చేశాడు. ఆ ప్రయత్నంలో ఎర్బిల్ వద్ద ఇరాక్ ఆర్మీకి అతను పట్టుబడ్డాడు. వారు అతన్ని భారత రాయబార కార్యాలయానికి తరలించగా.. మూడు నెలల నిర్బంధం తర్వాత తిరిగి ఇండియాకు వచ్చాడు. మీడియాతో బంధీలను చంపటం తాను చూశానని హర్జిత్ చెప్పటం వాస్తవం లేదు. ఒక పౌరుడిగా అతను చెబుతున్న మాటలను.. భాద్యతగల ప్రభుత్వంగా విచారణ చేపట్టాకే మేం ధృవీకరించాల్సి ఉంటుంది. అతన్ని అధికారులు వేధించారన్న ఆరోపణలు కూడా నిజం కాదు అంటూ సుష్మా పేర్కొన్నారు.



హర్జిత్ చెప్పిన కథనం... పంజాబ్‌కు చెందిన హర్జిత్ వలస కూలీగా మోసుల్‌కు వెళ్లాడు. నిర్మాణ పనుల కోసం వెళ్లిన అతన్ని, మరో 39 మంది భారతీయ కూలీలను జూన్ 11, 2014లో ఐసిస్ ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. తన కళ్ల ముందే వారందరినీ ఉగ్రవాదులు ఊచకోత కోశారు. అయితే గాయాలతో ఉన్న తాను చచ్చినట్లు నటించి ప్రాణాలతో బయటపడ్డానని.. ఎర్బిల్ ప్రాంతంలో ఇరాకీ ఆర్మీ చెక్ పాయింట్ వద్ద తనను గమనించిన అధికారులు భారతీయ రాయబార కార్యాలయానికి తీసుకెళ్లారని.. అక్కడి నుంచి తాను ఇండియాకు చేరానని అతను ప్రముఖ మీడియా ఛానెళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చాడు. ఈ నేపథ్యంలోనే విదేశాంగ శాఖ స్పందించింది.

లోక్‌సభలో ప్రకటన చెయ్యనివ్వరా?

కాగా, ఇరాక్‌లో 39 మంది భారతీయుల మరణం పట్ల విదేశాంగ మంత్రి సుష్మస్వరాజ్ రాజ్యసభలో ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అయితే లోక్‌సభలో ఆమె ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె తీవ్రంగా స్పందించారు. రాజ్యసభలో ప్రకటన చేస్తే విన్నారు. లోక్‌సభలో మాత్రం అడ్డుకుంటున్నారు. ఈ ఆందోళనలకు కాంగ్రెస్ నేతృత్వం వహిస్తోంది అంటూ ఆమె ఆక్షేపించారు. ఇక మృతదేహాల గుర్తింపు కష్టతరంగా ఉన్నప్పటికీ.. త్వరలో వాటిని ఇండియాకు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

యప్ టీవీలో ఐపీఎల్ 2018

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన క్రికెట్ ఈవెంట్ ఐపీఎల్. ఈ ఏడాది ఏప్రిల్ 7 నుంచి మే 27 వరకూ జరిగే వీవో -ఐపీఎల్ 2018 కోసం అభిమానులు ఎంతగానో వేచి చూస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో స్టార్ ఇండియా ఈ మ్యాచ్‌లను ప్రసారం చేయనుండగా, యూరప్, దక్షిణ అమెరికా, ఆగ్నేయాసియా దేశాలు, ఆస్ట్రేలియాల లోని క్రికెట్ అభిమానులు ఈ మ్యాచ్‌లను యప్ టీవీలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించవచ్చని దాని నిర్వాహకులు తెలిపారు. వివిధ డివైజ్‌ల ద్వారా యప్ టీవీ, వెబ్‌సైట్ ద్వారా మ్యాచ్‌లు చూడొచ్చు. వీవో ఐపీఎల్- 2018 ప్రసారం చేసే ప్రత్యేక హక్కుల్ని పొందినందుకు చాలా సంతోషిస్తున్నామని యప్ టీవీ స్థాపకులు ఉదయ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యప్ టీవీ దక్షిణాసియాకు చెందిన కంటెంట్ గల ప్రపంచం లోనే అతి పెద్ద ఇంటర్నెట్ ఆధారిత టీవీ. ఇందులో భారతీయ, నేపాలీ, శ్రీలంకలోని వివిధ భాషలకు చెందిన 14 ఛానెల్స్ ప్రసారమవుతాయి. టీవీ షోలు, సినిమాలు, ఇతర కార్యక్రమాలను యప్ టీవీ ద్వారా చూడొచ్చు.

VIVO IPL
YUPPTV
OFFICIAL DIGITAL STREAMING PARTNER

డ్రెస్సింగ్ రూమ్ విధ్వంసం షకీబ్ వల్లే...



కొలంబో : నిదహస్ ట్రోఫీలో భాగంగా బంగ్లాదేశ్-శ్రీలంక మ్యాచ్ అనంతరం చోటు చేసుకున్న విధ్వంస ఘటనపై నివేదిక వెలువడింది. బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ ఈ ఘటనకు కారణమని తేలింది. డ్రెస్సింగ్ రూమ్ అద్దాలు పగిలిపోయిన ఘటనపై దర్యాప్తు చేపట్టిన మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్.. మైదాన సిబ్బందిని విచారణ చేపట్టారు. అందులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన ఆయన ఎటువంటి దాడి జరగలేదని నిర్ధారించారు. అందులో షకీబ్ తలుపును బలవంతంగా నెట్టడంతో గదికి ఉన్న అద్దాలు పగిలిపోయినట్లు స్పష్టంగా ఉంది. ఈ మేరకు క్రిస్ బ్రాడ్ నివేదికను సిద్ధం చేసినట్లు శ్రీలంక న్యూస్ పేపర్ ది ఐలాండ్ కథనం వెలువరించింది. అయితే బంగ్లా విజయోత్సాహం వేడుకలు నిర్వహించుకున్న క్రమంలోనే ఈ ఘటన జరిగిందని.. దీని వెనుక శ్రీలంక అభిమానులు ఉన్నారన్న రీతిలో వెలువడ్డ అభూత కల్పన కథనాలను క్రిస్ బ్రాడ్ ఖండించినట్లు ఆ కథనం ఉటంకించింది. ఘటనలో షకీబ్‌పై చర్యలు తీసుకునే అంశంపై మాత్రం ఆయన స్పందించలేదు. ఇక శ్రీలంక మ్యాచ్‌లో గందరగోళంపై ఐసీసీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ షకీబ్‌తో పాటు నురుల్ మ్యాచ్ ఫీజులో కోత విధించిన సంగతి తెలిసిందే.

ప్రాక్టీస్ ప్రారంభించిన నైట్‌రైడర్స్



కోల్‌కతా : మరో కొద్ది రోజుల్లో ఐపీఎల్ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు ఫ్రాంఛైజీలు అందుబాటులో ఉన్న ఆటగాళ్లతో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నాయి. తాజాగా కోల్‌కతా నైట్‌రైడర్స్ కూడా ప్రాక్టీస్ సెషన్స్‌ను మొదలెట్టేసింది. జాధవ్‌పూర్ యూనివర్సిటీలోని మైదానంలో ఆటగాళ్లు కసరత్తులు చేస్తున్నారు. సోమవారం నిర్వహించిన వార్మప్ సెషన్స్‌లో వైస్ కెప్టెన్ రాబిన్ ఉతప్ప సహా 11 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు. వీరిలో అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు సభ్యులు శుభ్‌మన్ గిల్, నాగర్‌కోటి, వినయ్ కుమార్, ఇషాంక్ జగ్గీ తదితరులు ఉన్నారు. గౌతమ్ గంభీర్ సొంత జట్టు ఢిల్లీకి వెళ్లిపోవడంతో ఆ స్థానంలో దినేశ్ కార్తీక్ నాయకత్వ బాధ్యతలు అందుకున్న సంగతి తెలిసిందే. త్వరలో కార్తీక్ కూడా ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొంటాడని ఫ్రాంఛైజీ నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది ఐపీఎల్ టోర్నీ ఏప్రిల్ 7న ప్రా రంభంకానుంది. టోర్నీలో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్ తన తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఏప్రిల్ 8న కోల్‌కతా వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.

చరిత్రను తిరగరాస్తా

కామన్వెల్త్ ప్రదర్శనపై శరత్ కమల్ ఆశాభావం



న్యూఢిల్లీ : కామన్వెల్త్ క్రీడల్లో చరిత్రను పునరావతం చేస్తానని అంటున్నాడు భారత అగ్రశ్రేణి టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు ఆచంట శరత్ కమల్. 12ఏళ్ల క్రితం ఆస్ట్రేలియా వేదికగా మెల్‌బోర్న్‌లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో పురుషుల సింగిల్స్, టీమ్ విభాగాల్లో శరత్ విజేతగా నిలిచి రెండు స్వర్ణాలను సాధించాడు. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో జరగబోయే కామన్వెల్త్ క్రీడల్లోనూ రెండు పసిడి పతకాలను సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతానని పేర్కొన్నాడు. ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నంలో జన్మించి తమిళనాడులో స్థిరపడిన శరత్ కమల్ ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 71వ స్థానంలో ఉన్నాడు. ఇటీవల జరిగిన ఖతర్ ఓపెన్ టోర్నీలో ప్రపంచ ఏడో ర్యాంకర్ కోకి నివాకు షాకిచ్చి తన కెరీర్‌లోనే గొప్ప విజయాన్ని అందుకున్నాడు. ఈ గెలువు ఇచ్చిన ఉత్సాహంతో సత్తా చాటుతానని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశాడు. కామన్వెల్త్‌లో ఈసారి పాల్గొంటున్న భారత జట్టు అత్యుత్తమమైనది. ప్రపంచంలో టాప్100లో ఉన్న ఆరుగురు క్రీడాకారులు భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. టోర్నీలో పోటీపడుతోన్న నాలుగు కేటగిరీల్లోనూ (సింగిల్స్, డబుల్స్, టీమ్, మిక్స్‌డ్ డబుల్స్) మనకు పతకాలు సాధించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అని 35 ఏళ్ల వెటరన్ ప్లేయర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. నాలుగేళ్ల క్రితం జరిగిన గ్లాస్గో గేమ్స్‌లో భారత్ కేవలం ఒక రజతంతో సరిపెట్టుకుంది. ఈ క్రీడల చరిత్రలో భారత్‌కు ఇదే అత్యల్ప ప్రదర్శనని శరత్ అన్నాడు. కామన్వెల్త్‌లోనే మనం ఎక్కువ పతకాలు సాధించే వీలుంది. కానీ ఇంగ్లండ్, నైజీరియా ఆటగాళ్లు చెలరేగడంతో గ్లాస్గోలో భారత్‌కు నిరాశపరిచే ఫలితాలు వచ్చాయి. కేవలం ఒకే పతకంతో సరిపెట్టుకున్నాం. ఇది భారత్‌కు పతకాల పరంగా అత్యల్ప ప్రదర్శన. దీంతో గోల్డ్‌కోస్ట్‌లో పాల్గొనే బందంపై ఎక్కువ ఒత్తిడి ఉంటుంది. మేం దానికి సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతం సింగపూర్ నుంచి కూడా పోటీ ఎదురవుతోంది. కోచ్ మాస్సిమో కోస్టాంటిని పర్యవేక్షణలో భారత బందం యూరోప్‌లో సన్నద్ధమవుతోంది. సెప్టెంబర్ నుంచి మా సన్నాహాలు జరుగుతున్నాయి. కచ్చితంగా ఈసారి మంచి ఫలితాలు సాధిస్తాం అని కమల్ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశాడు.



భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ అవార్డులను అందుకుంటున్న భారత బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ విభాగం శ్రీకాంత్, టెన్నిస్ పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే సోమ్‌దేవ్ దేవ్‌వర్మన్

అభిమానికి టిక్కెట్లిచ్చిన రోహిత్

కొలంబో : ముక్కోణపు టీ20 సిరీస్‌లో భాగంగా ఆదివారం భారత్- బంగ్లాదేశ్ మధ్య ఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఓ శ్రీలంక అభిమానికి భారత ఆటగాడు రోహిత్ శర్మ వీఐపీ టిక్కెట్లు అందించాడు. ఇంతకీ ఆ అభిమాని ఎవరు, రోహిత్ ఎందుకు టిక్కెట్లు ఇచ్చాడో ఇప్పుడు తెలుసుకుందాం. భారత జట్టు ప్రాక్టీస్‌లో పాల్గొన్న సమయంలో బంతులు వేసేందుకు ఆల్‌రౌండర్ కవీన్ ఫెర్నాండే అనే ఆటగాడిని శ్రీలంక క్రికెట్ బోర్డు నియమించింది. అయితే, ఒకసారి ప్రాక్టీస్ సెషన్‌లో కవీన్ వేసిన బంతులను రిషబ్ పంత్ ఎదుర్కొంటున్నాడు. ఒక బంతి అనుకోకుండా కవీన్‌ను బలంగా తాకడంతో ముక్కు, దవడ నుంచి రక్తం వచ్చింది. వెంటనే నవలోక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు వారాల అనంతరం కాస్త కోలుకున్న 23 ఏళ్ల కవీన్ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. మధ్యమధ్యలో కవీన్ పరిస్థితి గురించి వాకబు చేస్తున్న రోహిత్‌కు కవీన్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యి ఇంటికి వెళ్లినట్లు తెలిసింది. వెంటనే టీమ్ మేనేజ్‌మెంట్‌తో మాట్లాడిన రోహిత్ రెండు వీఐపీ టిక్కెట్లు తీసుకుని కవీన్‌కు పంపించాడు. ఆదివారం జరిగే ఫైనల్‌ను చూసేందుకు రావాలని కోరాడు. దీంతో కవీన్ ఆనందానికి అవధుల్లేవు. ఆదివారం తండ్రితో కలిసి వచ్చి కవీన్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించాడు. గతంలోనూ రోహిత్ అభిమానుల కోసం ఇలాంటి సాయాలు చాలానే చేశాడు. ఎంతో ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే.



శ్రీలంక జెండాతో రోహిత్ శర్మ



భారత క్రికెటర్ రోహిత్‌శర్మ మరోసారి అభిమానుల మనసులను గెలుచుకున్నాడు. ఐతే, ఇప్పుడు గెలుచుకుంది భారత్ అభిమానుల మనసుతో పాటు లంకేయులది కూడా. ఈ ఏడాది లంక 70ఏళ్ల స్వాంతత్ర్య వేడుకలను జరుపుకొంటోంది. ఈ నేపథ్యంలోనే భారత్-బంగ్లాదేశ్-శ్రీలంక మధ్య ఆ దేశ బోర్డు ముక్కోణపు టీ20 టోర్నీ నిర్వహించింది. టోర్నీలో భాగంగా ఆదివారం బంగ్లాదేశ్‌తో జరిగిన ఫైనల్లో భారత్ విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు మైదానంలో కలియ తిరిగారు. సాధారణంగా ఈ సమయంలో విజయం సాధించిన ఏ జట్టు ఆటగాళ్లైనా తమ దేశ జాతీయ పతాకాన్ని చేతపట్టుకుని తిరుగుతుంటారు. కానీ, ఆదివారం రోహిత్ శర్మ శ్రీలంక జాతీయ పతాకాన్ని పట్టుకుని మైదానంలో తిరిగాడు. ఈ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. అంతేకాదు ఇటు భారత్, అటు లంక అభిమానుల మనసులను రోహిత్ గెలుచుకున్నాడు. బ్యూటీ ఆఫ్ క్రికెట్, లంక జెండాతో రోహిత్ శర్మ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. చివరి బంతి వరకూ ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆఖరి బంతికి దినేశ్ కార్తీక్ సిక్స్ కొట్టడంతో భారత్ సంబరాల్లో మునిగిపోయింది.

కొత్త లుక్‌లో కోహ్లి!



న్యూఢిల్లీ : స్పోర్ట్స్ స్టార్స్ ఎప్పటికప్పుడు తమ హెయిర్ స్టైల్, డ్రెస్సింగ్ స్టైల్‌ను మారుస్తూ కొత్త ట్రెండ్ సృష్టిస్తుంటారు. ఇలా ఓ సరికొత్త ఫ్యాషన్‌ని సెట్ చేయడంలో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ఎప్పుడూ ముందుంటాడు. ఇప్పటికే భిన్న హేయిర్ స్టైల్, టాటూలతో రాక్‌స్టార్‌ను తలిపించే కోహ్లి మరోసారి తన హెయిర్ స్టైల్‌ను మార్చేశాడు. ఈ విషయాన్ని కోహ్లి స్వయంగా అభిమానులతో పంచుకున్నాడు. స్టైల్ మాస్టర్ ఆలిమ్ మాలిక్ చేసిన గొప్ప కటింగ్ అనే క్యాప్షన్‌తో ఫొటోను ట్వీట్ చేశాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది. గతంలోనే కోహ్లి కటింగ్‌ను అనుసరించిన అభిమానులకు తాజా కటింగ్ మరింత ఆకట్టుకుంటోంది. ఈ నెలలోనే కోహ్లి తన భుజంపై కొత్త టాటూ వేయించుకున్నాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటన అనంతరం దొరికిన విశ్రాంతిని ఆస్వాదిస్తున్న కోహ్లి మరి కొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే ఐపీఎల్ సన్నదమవుతున్నాడు. ఈ సీజన్‌లో కోహ్లి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్‌గా బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే. ఏప్రిల్ 7న చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో ఈ సీజన్ ప్రారంభం కానుంది.

కోహ్లీకి ఇన్‌స్టాగ్రాం అవార్డు

భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీకి ఇన్‌స్టాగ్రాం అవార్డు దక్కింది. ప్రముఖ సామాజిక మాధ్యమం ఇన్‌స్టాగ్రాం తాజాగా కొన్ని అవార్డులు ప్రకటించింది. అందులో మోస్ట్ ఎంగేజ్డ్ అకౌంట్ అవార్డును కోహ్లీ సొంతం చేసుకున్నాడు. 2017 ఏడాదికి గాను ఇన్‌స్టాగ్రాం ఈ అవార్డులను ప్రకటించింది. కోహ్లీ సామాజిక మాధ్యమాల్లో ఎంత చురుకుగా ఉంటాడో అందరికీ తెలిసిందే. ఎప్పటికప్పుడు విశేషాలను ట్విటర్, ఇన్‌స్టాగ్రాం ద్వారా పోస్ట్ చేస్తూవుంటాడు. గత ఏడాది డిసెంబరులో బాలీవుడ్ నటి అనుష్క శర్మను వివాహం చేసుకున్న విషయం కూడా కోహ్లీ సామాజిక మాధ్యమాల ద్వారానే వెల్లడించిన సంగతి తెలిసిందే. కోహ్లీ ఇన్‌స్టాగ్రాం ఖాతాకు సుమారు 2 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. తాను పెట్టిన ప్రతి పోస్టుకు లక్షల్లో లైకులు వస్తుంటాయి.

వారిపై కఠిన చర్యలు తీసుకోండి : సచిన్

న్యూఢిల్లీ : నాణ్యత లేని హెల్మెట్‌లను తయారీ చేస్తున్న కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని టీమిండియా క్రికెట్ దిగ్గజం, రాజ్యసభ సభ్యుడు సచిన్ కేంద్ర రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరికి లేఖ రాశారు. భద్రత కోసం వాడే వస్తువులు చాలా నాణ్యతగా ఉండాలని, క్రికెటర్లు మైదానంలో వాడే వస్తువులంతా నాణ్యమైనవిగా ఉండాలని సచిన్ లేఖలో ప్రస్తావించారు. ఇక దేశంలోని 70 శాతం ద్విచక్ర వా హనదారులు నకిలీ హెల్మెట్‌లు వాడుతున్నా రని, చాలా కంపెనీలు ఎలాంటి నాణ్యమైన ప్రమాణాలు పాటించకుండా నకిలీ ఐఎస్ఐ ముద్రను ముద్రించి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇవి వాహనదా రుల భద్రతకు ప్రమాదమని, ప్రమాదాల తీవ్రతను మరింత పెంచేలా చేస్తాయన్నా రు. నకిలీ హెల్మెట్‌లు తలకు అయ్యే గాయల నుంచి రక్షించలేవన్నారు. దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా టూవీలర్స్ రైడర్సే మరణిస్తున్నారని లేఖలో ప్రస్తావించారు. ప్రజా రక్షణ కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని తాను భావిస్తున్నానని, ప్రజల ప్రా ణాలతో చెలగాటమాడే కంపెనీల పట్ల మరింత కఠినంగా వ్యవహరించాలన్నారు. తక్కువ ధరలోనే నాణ్యమైన హెల్మెట్‌లు అందించేలా ప్రభుత్వం కృషి చేయాల న్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఉపయోగించేలా ప్రభుత్వం తరఫున అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ విషయంలో సాయం చేస్తానని స్పష్టం చేశారు.

ఔను... షమి 2 రోజులు దుబాయ్‌లో గడిపాడు


స్పష్టం చేసిన బీసీసీఐ

ముంబయి : ఔను.. టీమిండియా పేసర్ మహమ్మద్ షమి ఫిబ్రవరిలో రెండు రోజులు దుబాయ్‌లో గడిపాడు అని బీసీసీఐ తెలిపింది. దక్షిణాఫ్రికా పర్యటన అనంతరం షమి దుబాయ్ వెళ్లాడని, మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడి అక్కడ పాకిస్థాన్‌కు చెందిన అలిష్బా అనే మహిళ నుంచి డబ్బులు తీసుకున్నాడని షమి భార్య హసీన్ జహాన్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన కోల్‌కతా పోలీసులు షమి పర్యటన గురించి వివరాలు ఇవ్వాల్సిందిగా బీసీసీఐకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో తాజాగా కోల్‌కతా పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు బీసీసీఐ జవాబులిచ్చింది. బీసీసీఐ నుంచి మాకు లేఖ అందింది. ఫిబ్రవరి 17, 18తేదీల్లో మహమ్మద్ షమి దుబాయ్‌లో ఉన్నట్లు లేఖలో బీసీసీఐ అధికారులు పేర్కొన్నారు. ఇక దీనిపై తదుపరి విచారణ కొనసాగిస్తాం అని జాయింట్ సీపీ ప్రవీణ్ త్రిపాఠి తెలిపారు. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ అనంతరం షమి భారత్‌కు తిరుగు పయనమయ్యాడు. వన్డే, టీ20 సిరీస్‌లకు ఎంపిక చేసిన భారత జట్టులో షమికి చోటు దక్కని సంగతి తెలిసిందే. దీంతో దక్షిణాఫ్రికా నుంచి బయలుదేరిన షమి నేరుగా భారత్ రాకుండా దుబాయ్‌లో రెండు రోజులు ఉన్న ట్లు హసీన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. బీసీసీఐకు సంబంధించిన వారు ఎవరూ ఇప్పటి వరకు షమికు టుంబసభ్యులను కలవలేదు. నిద్ర మాత్రలు ఇచ్చి తనను చంపేందుకు షమి కుటుంబసభ్యులు ప్రయత్నించారని హసీన్ తెలిపింది. ఆ సమయంలో హసీన్‌కు చికిత్స అందించిన వైద్యుడ్ని కలిసి మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు అని ఓ బీసీసీఐ అధికారి తెలిపారు.

షమీని అరెస్ట్ చేసేలా సహకరించండి: హసీన్

టీమిండియా పేసర్ మహ్మద్ షమీని అరెస్ట్ చేసేలా సహకరించాలని అతని భార్య హసీన్ జహాన్ మీడియాకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె కోల్‌కతా మెజిస్ట్రేట్‌లో వాదనలు వినిపించే ముందు మీడియాతో మాట్లాడారు. నా కీర్తి, మర్యాదలను ఈ కేసులో ఫణంగా పెట్టి మరి పోరాడుతున్నాను. షమీ, అతని సోదరుడు నా పట్ల అసభ్యంగా ప్రవర్తించినప్పటికి కుటుంబం కోసం ఇన్నాళ్లు ఓపిక పట్టాను. షమీపై పోరాటం మొదలు పెట్టినప్పటి నుంచి మీడియా నన్ను పాయింట్ అవుట్ చేస్తోంది. ఈ హింసను ఓ మహిళగా నేనెందుకు తట్టుకోవాలి? చేతులెత్తి నమస్కరిస్తున్నా.. దయచేసి ఈ కేసులో నాకు మద్దతివ్వండి. ఎందుకంటే ఇది చిన్న కేసు కాదు. ఓ మహిళా గౌరవ, మర్యాదలపై జరుగుతున్న పోరాటం. షమీ నా గౌరవ, మర్యాదలను నాశనం చేశాడు. షమీ నేరాల గురించి నేనొక్కదాన్నే గళం విప్పుతున్నాను. కానీ అతని చేతిలో మోసపోయిన అమ్మాయిలందరూ బయటకి రావడం లేదు. ఓ సెలబ్రిటి ఇలా చేయడం సబబేనా? నిజాలు త్వరలోనే బయటకు వస్తాయి. తన పట్ల వ్యతిరేక వార్తలు ప్రచారం చేయవద్దు. షమీని అరెస్టు చేసేలా నాకు మద్దతివ్వండి. నేనిప్పటికే చాలా భరించాను. దయచేసి నాబాధను అర్థం చేసుకొండి. నేను షమీని పెళ్లి చేసుకోకపోయినా నా జీవితం అద్భుతంగా ఉండేది. కానీ నాకు కావాల్సింది అది కాదు. నేను షమీతో ప్రేమలో ఉన్నప్పుడు కనీసం అతను జాతీయ జట్టుకు కూడా ఎంపిక కాలేదు. ఈ విషయాలన్నిటిని పరిగణలోకి తీసుకొని నన్ను పాయింట్ అవుట్ చేయడం ఆపండి అని హసీన్ జహాన్ మీడియాను కోరారు. ఇక షమీ గత నెలలో రెండు రోజుల పాటు దుబాయ్‌లో గడిపిన విషయాన్ని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ) ధృవీకరించింది. ఈ మేరకు కోల్‌కతా పోలీసులకు షమీ దక్షిణాఫ్రికా పర్యటన గురించి బీసీసీఐ వివరణ ఇస్తూ, అతను దుబాయ్‌లో గడిపిన విషయాన్ని స్పష్టం చేసింది. ఇక పాక్ యువతి అలీషబా సైతం స్పందించిన విషయం తెలిసిందే. షమీకి తాను కేవలం ఓ అభిమానిని మాత్రమేనన్నారు.





ధోనితో పోలిక తగదు : దినేశ్ కార్తీక్

న్యూఢిల్లీ : సీనియర్ క్రికెటర్ ధోనితో తనకు పోలిక తగదని టీమిండియా క్రికెటర్ దినేశ్ కార్తీక్ అభిప్రాయపడ్డాడు. నిదహస్ ట్రోఫీలో ఈ స్టార్ వికెట్ కీపర్ చివరి బంతిని సిక్సు బాది భారత్‌కు విజయాన్నందించిన విషయం తెలిసిందే. దీంతో కార్తీక్ సూపర్ హీరో అయ్యాడు. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ.. స్టార్ వికెట్ కీపర్, మ్యాచ్ ఫినిషర్ మహేంద్ర సింగ్ ధోనితో తనను పోల్చవద్దన్నాడు. ధోని ప్రయాణం, తన ప్రయాణం వేర్వేరని, అతను యూనివర్సిటీ టాపర్ అయితే తాను ఆ యూనివర్సిటీలో ఓ విద్యార్థిని మాత్రమేనన్నాడు. తనకు ఆ అవకాశమే గొప్పదని చెప్పుకొచ్చాడు. అందరి నోట నాపేరు రావడం చాలా సంతోషంగా ఉందన్నాడు. తన తలరాత బాగుండటంతోనే ఆ సిక్సు కొట్టగలిగానని, 2 మిల్లీమీటర్ల వ్యత్యాసంలోని సిక్సు పడిందని గుర్తు చేశాడు. గత రెండేళ్లుగా అభిషేక్ తన కెరీర్‌కు ఎంతో సాయం చేశాడని ఈ తమిళ క్రికెటర్ చెప్పుకొచ్చాడు. శంకర్ బ్యాటింగ్‌పై స్పందిస్తూ.. అత ను మంచి నైపుణ్యం ఉన్న ఆల్‌రౌండర్ అని, బౌలర్‌గా అద్భుతంగా రాణించాడని, కానీ బ్యాటింగ్‌లోచాలా ఒత్తిడికి లోనయ్యాడని అభిప్రాయపడ్డాడు. శంకర్‌కు మంచి భవిష్యత్తుందని, తనలో ప్రత్యేక నైపుణ్యాలు ఉన్నాయని, అవే తాను చాలా రోజులు ఆడేలా చేస్తాయన్నారు. ఇక ఐపీఎల్ టోర్నీలో కెప్టెన్‌గా వ్యవహరించేందుకు ఉవ్విళ్లూరుతున్నానని, ఈ అద్భుత టోర్నమెంట్ తనకెంతో ముఖ్యమని కార్తీక్ తెలిపాడు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·